# కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక నేడే

## బరిలో ఖర్గే, శశిథరూర్

## దేశ వ్యాప్తంగా 65 పోలింగ్ కేంద్రాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** శతాధిక వర్ష కాంగ్రెస్ పార్టీకి సుమారు 20 ఏళ్ల తర్వాత సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. అందులోనూ గాంధీ కుటుంబేతర నాయకులు ఇపుడు పోటీలో ఉన్నారు. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు రాజ్యసభలో విపక్షనేత గాంధీ కుటుంబ విధేయుడుగా ముద్ర పడిన మల్లిఖార్జున్‌ఖర్గే ఒకవైపు మరోవైపు కేరళకు చెందిన ఉన్నత విద్యావంతుడు శక్తివంతమైన నాయర్ కుటుంబానికి చెందిన శశిథరూర్ పోటీపడుతున్నారు. సుమారు తొమ్మిదివేల మందికిపైగాప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిదులు రహస్య బ్యాలెట్‌లో పార్టీచీఫ్‌ను ఎన్నుకోడానికి ఎలక్టోరల్ కళాశాలను ఏర్పాటుచేసారు. 24 ఏళ్ల తర్వాత పార్టీకి గాంధీయేతర నేత అధ్యక్షుడుగా వస్తుండటంతో దేశవ్యాప్తంగా ఈఎన్నికపై ఉత్కం ఠ నెలకొంది. 137 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఆరోసారి సంస్థాగత ఎన్నికలు జరుగు తున్నాయి. దేశవ్యాప్తంగా 65 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఎఐసిసి ప్రధాన కార్యాల యంలోనూ కేంద్రం ఏర్పాటు చేసారు. సోనియా, ప్రియాంక గాంధీ వాద్రాలు ఎఐసిసి కార్యాలయంలో ఓటు వేయనుండగా రాహుల్‌గాంధీ కర్ణాటకలోని సంగనకల్లులోని భారత్‌జోడో యాత్ర క్యాంప్‌సైట్‌లో పిసిసి ప్రతినిధులైన సుమారు 40 మంది యాత్రీకులతో కలిసి ఓటువేస్తారు. కాంగ్రెస్ అధ్యక్షఎన్నిక ప్రచార సమయంలో థరూర్ అసమాన వ్యూహం అమలుచేసారు. అభ్యర్థులు, పార్టీ ఇద్దరు గాంధీలు కూడా తటస్థంగా ఉన్నారని అధికారిక అభ్యర్థి అంటూ ఎవ్వరూ లేరని చెపుతూ వచ్చారు.

# దూసుకొస్తున్న 'సిత్రాంగ్'

## తీవ్ర వాయుగుండం తుఫానుగా రూపాంతరం

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫాన్‌గా మారిందని దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 18న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్ప డనుందని, ఇది క్రమేపీ బలపడి 20 నాటికి అప్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ దిశగా పయనించి తుఫానుగా, పెనుతుఫానుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. దీనికి 'సిత్రాంగ్' అనే పేరును థాయ్‌లాండ్ సూచించింది. థాయ్ భాషలో సిత్రాంగ్' అంటో వదలనిధి' అని అర్థం. సిత్రాంగ్ సూపర్ సైక్లోన్‌గా మారితే దీని ప్రభావం ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణా రాష్ట్రాలపై కూడా అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు ఇప్పటికే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశాయి.

17-10Pg4 :Layout 1 10/17/22 1:04 AM Page 1



వార్త

మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

## మూడోసారి జిన్‌పింగ్

తన నిరంకుశ ధోరణులతో స్వేచ్ఛను అణచివేసి అధికారపక్షానికి వ్యతిరేకతను సమూలంగా తొక్కిపెట్టే చర్యలతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన చైనా అధినేత జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. నేడు జరిగే కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశాల్లోనే పార్టీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికయ్యేందుకు జిన్‌పింగ్ తన వ్యూహాలను అమలు చేస్తున్నారు. వాస్తవానికి జిన్‌పింగ్ పాలనపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్నప్పటికీ పైకి ఎక్కడా కనిపించడంలేదు. ఎందుకంటే అవినీతి సాకుతో వీరందరిని జైళ్లకు పంపిస్తున్న జిన్‌పింగ్ శైలి పట్ల జంకుతున్నారు. ఇపుడు జరిగే 20వ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో ఆయన పేరును మళ్లీ ప్రకటించేలా వ్యూహాలు కదుపుతున్న జిన్‌పింగ్ చైనా రాజ్యాంగాన్ని కూడా తనకు అనుకూలంగా సవరించుకోగలిగారు. 1990నుంచి ఒకనేత రెండు పర్యాయాల కంటే ఎక్కువ అధ్యక్ష పదవిని చేపట్టకూడదు. అయితే 2018లో ఈ పరిమితిని తొలగించే సవరణకు చైనా చట్టసభల్లో ఓటువేసేలా చేసుకున్న జిన్‌పింగ్ అవసరమయితే శాశ్వత అధ్యక్షుడుగా కూడా కొనసాగేందుకు వీలుగా రాజ్యాంగాలను సవరణ చేసుకున్నారు. 2012లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరంకుశత్వం మరింత పెరిగిందని అక్కడి ప్రజలు భావిస్తారు. అసమ్మతిని అణచివేయడం, విమర్శలు తొక్కిపెట్టడం, పలుకుబడి కలిగిన కోటీశ్వరులను వారి వ్యాపార సామ్రాజ్యాలను అణచివేయడం వంటి చర్యలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రస్తుతం జిన్‌పింగ్ చైనాలో మావో తర్వాత అత్యంత నిరంకుశనేతగా పరిగణిస్తారు. ఆయన హయాంలోనే ఉయ్‌ఘర్ ముస్లింలపై వేధింపులు కూడా ఎక్కువయ్యాయి. పునర్విద్యాశిబిరాల పేరిట ఉయ్‌ఘర్ ముస్లింలను లక్షలాది మందిని ఈ శిబిరాల్లో చేర్చి నిర్బంధ ఆకృత్యాలకు పాల్పడుతున్నట్లు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం కూడా వెల్లడించింది. అయినా కూడా చైనా సామ్రాజ్యవాదనేతగా జిన్‌పింగ్ తన పంథాను వీడలేదు. హాంకాంగ్‌ను దారికి తెచ్చుకున్నారు. తైవాన్ చైనాలో భూభాగమేనని అవసరమైతే సైనిక చర్యతో తమలో కలిపేసుకుంటామని కూడా ప్రపంచ దేశాలను హెచ్చరించింది. చైనాలో ప్రాథమిక చట్టాలుగా మావో జెడాంగ్ ఆర్థికసంస్కరణలు ప్రవేశపెట్టిన నేత డెంగ్ జియావో పింగ్ సూత్రాలు మాత్రమే అమలులో ఉన్నాయి. జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చాక ఎక్కడలేని సవరణలు జరిగాయి. ఇక విప్లవకారుడి కుమారుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన జిన్‌పింగ్ తనకు ఎదురయిన కష్టాలే అనుభవ పాఠాలుగా తీర్చిదిద్దుకున్నారు. అదేక్రమంలో 2012లో అధ్యక్షుడుగా పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అన్నిస్థాయిల్లో ఉన్న అవినీతిని అంతంమొందిస్తానని ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఇప్పటివరకూ సుమారు 48 లక్షలమంది అధికారులు, సిబ్బందిని బదలీ చేసారని అంచనా. అలాగే తన రాజకీయ ప్రత్యర్థులకు జీవితఖైదు లేదా మరణశిక్ష, దేశ బహిష్కరణలు వంటివి విధించి తనకు ఎదురు లేకుండా చేసుకోగలిగారు. 1974నుంచి హుబెయి ప్రావిన్స్ కేంద్రంగా ఆయన ప్రారంభించిన క్రియాశీల రాజకీయాలు కమ్యూనిస్టు పార్టీనేతగాను, చైనా దేశాధ్యక్షుడిగాను చేసాయి. సమిష్టినాయకత్వానికి వ్యతిరేకంగా జిన్‌పింగ్ వేసిన ఎత్తులు ఫలించకపోయినా ఇప్పటికీ శతవిధాలుగానే యత్నిస్తున్నారు. ఒకేనాయకత్వం దేశానికి అవసరమన్న భావనను బలంగా వ్యాపింపచేసారు. మీడియాను, స్వేచ్ఛను అదుపుచేసి మొత్తం తన అధీనంలోకి తెచ్చుకున్నారు. చైనా ఆర్థికవ్యవస్థ తిరోగమనానికి బ్రేకులు వేసేందుకు వీలుగా ప్రభుత్వరంగ పరిశ్రమలను తగ్గించారు. కాలుష్య నివారణ, చైనాతో ప్రపంచ వాణిజ్య సంబంధాలను పెంచేందుకు బెల్ట్‌రోడ్ ఇనిషియేటివ్ ప్రవేశపెట్టి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించారు. అలాగే దక్షిణ చైనా సముద్రజలాల్లో పట్టుకోసం ఆసియా, ఆఫ్రికా దేశాల్లో కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించి ఆదేశాలకు సైతం చైనా ప్రాబల్యాన్ని విస్తరించారు. అయితే జిన్‌పింగ్ ప్రవేశపెట్టిన జీరో కొవిడ్ పాలసీతో ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ కూడా బలహీనపడటం అందులోనూ చైనా వంటి దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొనడం వంటివి జిన్‌పింగ్‌కు కొంత ప్రతికూలంగా మారాయి. మరోపక్క జాతీయ భద్రతా చట్టం ప్రవేశపెట్టి వేర్పాటు వాదం, విదేశీ శక్తులతో చేతులు కలపడంవంటి వాటిని దేశద్రోహచర్యలుగా పరిగణిస్తూ జీవిత ఖైదు విధించే శక్తివంతమైన చట్టాలను తీసుకువచ్చి తనప్రత్యర్థులపైనే ప్రయోగించారు. ఈ చట్టంతోనే ప్రజాస్వామ్యవాదులు, హక్కుల నేతలు, రాజకీయ ప్రత్యర్థులను అరెస్టుచేసారు. ఆపిల్‌డైలీ, స్టాండ్ న్యూస్ వంటి మీడియా సంస్థలపైనా వేటువేసారు. ప్రస్తుతం జిన్‌పింగ్‌కు రాజకీయ వారసత్వం లేకపోవడంతో ఇపుడు ఆయన శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు తన వ్యూహాలను మార్చు కుంటున్నట్లు తెలుస్తోంది. మరోపక్క చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుని దారికి తెచ్చుకోవడం. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి కొద్దికొద్దిగా ముందుకు జరుగుతూ ఆక్రమణలకు పాల్పడి తమ భూభాగంగా ప్రకటించు కుంటూ సామ్రాజ్య విస్తరణను చేపట్టిన జిన్‌పింగ్ అంటే చైనీయులకు ఇష్టంగానే ఉంది. ఇవే జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడు అయ్యేందుకు మూలం అవుతున్నాయి. జిన్‌పింగ్ నాయకత్వంపై చైనాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నా ప్రస్తుత తరుణంలో అధ్యక్షుడుగా ఆయనే కొనసాగాలన్న దృక్పథం మాత్రం ఎక్కువమందిలో వ్యక్తం అవుతోంది. అదే జిన్‌పింగ్‌కు మూడోసారి అధ్యక్షుడు అయ్యేందుకు బలమైన మద్దతిస్తున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

కోపాన్ని జయించలేనివాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.



ఇ.గిబ్బన్

## ప్రజావాక్కు



### కాలయాపన కుయుక్తులు!

రాష్ట్ర రాజధాని అమరావతే అని రాష్ట్ర హైకోర్టు విస్పష్టమైన తీర్పు ఇచ్చిన ఏడు నెలల తర్వాత తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించడం కాలయాపన కుయుక్తి తప్పితే మరొకటి కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడురాజధానుల బిల్లును శాసనసభలో ఉపసంహరించుకున్న వైనాన్ని కోర్టుకు తెలియపరచడం జరిగింది. రాజ్యసభలో వైకాపానేత విజయసాయిరెడ్డి రాజధాని నిర్ణయం అధికారం రాష్ట్రాలకు బదలాయించాలని ఓ ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారు. అంటే ఇప్పటికైతే రాష్ట్రాలకు ఆ అధికారం లేదన్నది విజయసాయిరెడ్డి తమ బిల్లు ద్వారా ధృవపరిచారు. వాస్తవం తెలిసి సుప్రీంకోర్టుకు వెళ్లడం రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరో కాలయాపన వికృత క్రీడ అని చెప్పాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

**పేదలకు** లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలు అనేకం వైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకుఆరుకిలోల చొప్పున దొడ్డు బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్న బియ్యం ఇస్తున్నారు. రకరకాల కారణాలతో ఈ బియ్యాన్ని ప్రజలు వంట చేసుకోవడంలేదు. వీటిని నల్లబజారులో కిలోకు పదినుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికి నచ్చిన ఖరీదైన బియ్యం కొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనంఏమిటి? నల్లబజారులో కొనుగోలుచేసిన విక్రయం దారులు వాటిని ఇతర రాష్ట్రాలకు దొంగరవాణా చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టాలి. వంటచేసుకొని తినడానికి ఉద్దేశించిన ఉచితబియ్యం పథకం పక్కదారి పట్టడం దురదృష్టకరం. దీనిని అరికట్టాలంటే సరఫరాను రద్దు చేయాలి.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### భ్రష్టుపడుతున్న వివాహ సంస్కృతి

**సమాజం** శరవేగంగా మారుతోంది. ఒకప్పుడు భారతీయ వివాహ సంస్కృతి మిగతా దేశాలకి మార్గదర్శకంగా ఉండేది. నేడువివాహ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అక్రమ సంబంధాలు, ప్రియునితో లేక ప్రియురాలితో కలిసి భర్తను లేక భార్యను హత్య చేయడం ఓ పరిపాటి అయిపోయింది. ఇష్టం లేకపోయినా కట్నంకోసం, కానుకలకోసం, ఆర్థిక భద్రత కోసం తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తున్నారు. ఇష్టం లేని పెళ్లిళ్లు ఎంత కాలం నిలబడవు. కనుక వివాహం అంటే జీవిత భాగస్వామి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### విద్యావ్యవస్థ బలోపేతం

**ఎపిలో** విద్యారంగాన్ని పటిష్టపరచడానికి ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకేసింది. ప్రతిమండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించడానికి ఉత్తర్వులు విడుదల చేసింది. ఎంఈఓల విధులు, బాధ్యతలను కూడా ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసింది. ఒకరు మండలంలోని విద్యావ్యవహారాలు పర్యవేక్షణ చేయనున్నారు. పాఠశాలలను సందర్శించడం, మధ్యాహ్నభోజనం తనిఖీ చేయడం తదితర విధులు నిర్వహిస్తారు. మరొకరు పరిపాలన బాధ్యతలు చూసుకుంటారు. ప్రస్తుతం ప్రతి మండలంలో 60 నుంచి 100కుపైగా పాఠశాలలను మండల విద్యాధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది. ఇందులో ప్రభుత్వఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలున్నాయి. ఇది ఎంఈఓలకు తలకి మించిన భారంలా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్వీయ నియంత్రణ అవసరం

**నేడు** ఎంతోమంది అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. రయ్యి రయ్యిమంటూ దూసుకుపోతే ఆ మజానే వేరనుకుంటూ మృత్యువు పాలవుతున్నారు. ఇత రుల చావులకు కారణమవుతున్నారు. ఈ అతివేగం వల్ల అవ యవాలు కోల్పోయిఅవిటివాళ్లుగా మారుతున్నారు. అన్నింటి కంటే ప్రాణం ముఖ్యమని తెలుసుకొని స్వీయ నియంత్రణ అల వర్చుకుని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

### అధికారం కోసమే అవినీతిప్రచారం

ప్రజారంజకంగా పాలన చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటుంటే చాలు ఆ పార్టీ నాయకులపై బిజెపి నాయకులు విషం కక్కడం మొదలుపెడతారు. అవినీతిపరులని దూషిస్తూ ప్రజల దృష్టిలో వారిని విలన్లుగా చూసే ప్రయత్నం చేస్తారు. 2014లో కాంగ్రెస్ నుంచి మొదలైన వారి ఈ అవినీతి ప్రచారం క్రమక్రమంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలవైపుకి మళ్లింది. ఆప్, శివసేన, ఎన్.సి.పి. తాజాగా టి.ఆర్.ఎస్ ఈ పార్టీల్లో బిజెపికి దుర్మార్గపు ప్రచారానికి బలైన నాయకులు ఎందరో ఉన్నారు. ఒకవేళ తమ ప్రచారం విఫలమైతే ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొట్టే ప్రయత్నాలను బిజెపి తప్పకుండా చేస్తుంది. ఎమ్మెల్యేలలో బేరసారాలు సాగిస్తుంది. వారిని కోట్ల రూపాలతో కొనుక్కుంటుంది. ఇలాంటి నిష్కృష్టపు పనులకు స్వస్తి పలకాలి. తప్పుడు ప్రచారాలను చేయవద్దు.

## మహిళా భద్రత కాగితాల్లోనేనా?

**అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాల లు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవ ర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది. చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవు తుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది.**

ఈదర శ్రీనివాసరెడ్డి

ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ పాలకులు పరిపాలించే రోజులలో ఏ చిన్న తప్పు జరిగినా సమాజంలోని ప్రజలందరూ స్పందించి ఏకతాటిపై నిలిచిఎదురొడ్డి పోరాడేవాళ్లు. అటువంటి పోరాటస్ఫూర్తి వల్లే మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడం సాధ్యమైంది. కానీ స్వాతంత్ర్యం సముపార్జన తరువాత రానురాను భారతీయ సమాజంలో అవినీతి, అక్రమాలు, అన్యాయాలను ఎదిరించే స్ఫూర్తి కొరవడుతూ వచ్చిందనే చెప్పాలి. ఇంకా చెప్పాలంటే మన భారతీయ సమాజం నెమ్మదిగా అవినీతి అక్రమాలు, అన్యాయాల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ వాటిని అంగీకరించడానికి అలవాటుపడ్డాడేమో అనిపిస్తుంది. ఇప్పటికే మన ప్రజలు సమాజంలో జరిగేఅవినీతిని అంగీకరించడం నేర్చుకున్నారు. లంచం అడిగేవాళ్లకన్నాలంచం ఇచ్చేవాళ్లే నేడు సమాజంలో ఎక్కువయ్యారు. ఒకప్పుడు అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకుడినికాని, అధికారిని కాని వెలివేసినట్లు చూసేవాళ్లు. కానీ నేడు అటువంటివారే సమాజంలో ఆదర్శ పురుషులుగా వెలుగొందుతున్నారు అంటే ప్రజల ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులు వస్తున్నాయో అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడు క్రమేణా మహిళలపట్ల జరిగే దారుణమైన లైంగికదాడులను కూడా సమాజం అంగీకరిస్తూ రావటం చూస్తూ ఉంటే అసలు మన నాగరిక ప్రపంచంలో ఉన్నామా అనిపిస్తోంది. ప్రతిరోజు మనదేశంలో ఎక్కడో ఒక దగ్గర మహిళలపై లైంగిక దాడులు జరిగిన వార్తలు పత్రికల్లో మనకు కనబడటమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఒకప్పుడు దేశంలోని మహిళా సమాజాలు, కమిషన్లు కూడా దేశంలో ఏ మూలనైనా మహిళలపై ఏ చిన్న లైంగికదాడి జరిగినా విపరీతంగా స్పందించేవి. కానీ రానురాను వాటిస్పందన కూడా నేడు అంతంత మాత్రంగానే ఉంటుంది. నిజానికి వాళ్లని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ప్రతిరోజు దేశంలో ఏదోఒక మూల మహిళలపై లైంగిక దాడి జరుగుతూఉంటే వారు మాత్రంఎన్నాళ్లని గొంతు చించుకుంటారు. అరచి అరచి వాళ్ల గొంతులు నొప్పి పుడుతున్నాయే తప్ప మృగాలతో నిండిన ఈ పురుషాధిక్యత సమాజంలో మాత్రం ఏ మార్పు రావడంలేదు. మహిళలు ఎంతపెద్ద చదువులు చదువుకున్నా ఎంతపెద్ద ఉద్యోగం చేస్తున్నా, తలవంచుకుని తాళి కట్టించుకోమని చెబుతున్న పురుషాధిక్యతతో నిండిన భారతీయ సమాజానికి వారిపై జరుగుతున్న లైంగిక దాడులు పెద్ద నేరాలుగా అనిపించకపోవచ్చు. పైపెచ్చు ఇటువంటి దాడులు జరిగినప్పుడు పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని తప్పంతా మహిళలదేనని వాదించే మగవాళ్ల కన్నా ఆడవాళ్లే మనదేశంలో ఎక్కువ. దీనికి కొంత కారణం మన సంస్కృతి సాంప్రదాయాలలో మహిళలకు ఇచ్చిన స్థానం కావచ్చు. మరికొంత కారణం నేడు మీడియాలో సామాజిక మాధ్యమాల్లో మహిళలను ఒక వ్యాపార వస్తువుగా పరిగణించి అసభ్యంగా, అభ్యంతరకరంగా చిత్రీకరించడంకావచ్చు. నేడు చలనచిత్రాల దగ్గర నుండి సామాజిక మాధ్యమాల వరకు అత్యంత పాశవికంగా మహిళలపై జరుగుతున్ననేరాల పట్లనోరు విప్పేవారు లేకపోగా అటువంటి నేరాలు మహిళలు చేసుకున్న పాపాలుగా లేదాదేవుని శాపాలుగా, ఇంకా చెప్పాలంటే వారి ప్రవర్తనకు సమాజం విధించిన శిక్షగా భావించడం నేటి పురుషాధిక్యత సమాజ భావదరిద్రానికి నిదర్శనం. ఎప్పుడైతే ఆడది అర్థరాత్రి కూడా ఎటువంటి భయంలేకుండా తిరగగలుగుతుందో అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లని, ఒక మహానుభావుడు ఉటంకిస్తే, అసలు అర్థరాత్రి ఆడది తిరగాల్సిన అవసరం ఏమిటని విమర్శించే మహాపురుషులు ఉన్న సమాజం మనది. ఇటువంటి సంస్కృతితో నిండిన మన సమాజంలో తనపై జరుగుతున్న వేధింపులు వెక్కిరింపులపట్ల ధిక్కారస్వరం వినిపించడం కూడా నేరంగానే పరిగణించబడుతుంది. తన ప్రమేయం లేకపోయినా కూడా తనపై జరుగుతున్న దాడులను ఎదిరించలేకపోగా, ఆ దాడివల్ల ఏర్పడ్డ కళంకాన్ని జీవితాంతంమోస్తూ భరించాల్సిన దుస్థితినేడు నెలకొన్నది. ఒకప్పుడు అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న వేధింపులుగాని లైంగికదాడులు గాని కేవలం అపరిచితుల చేత, ఏ అర్థరాత్రి అపరాత్రో, ఏ మారుమూల నిర్జన



ప్రాంతంలోనో జరిగేవి. కానీ నేడు పట్టపగలు, సభ్యసమాజం నడుమ పక్కింటిలో, నట్టింటిలో, నడిరోడ్డుపై, బంధువుల చేత, స్నేహితుల చేత, పక్కింటివాళ్లవల్ల లైంగిక దాడులకు గురికావటం అత్యంత దురదృష్టకరం. జాతీయ నేర పరిశోధనల నివేదిక 2019 ప్రకారం 94 శాతం అత్యాచార సంఘటనలలో నిందితులందరూ బాధితులకు తెలిసినవాళ్లే. ఈ నిందితులందరూ ఇటువంటి నేరాలకు పాల్పడడానికి వారు పెరిగిన వాతావరణం మహిళల పట్ల వాళ్ల ఆలోచన విధానమే ముఖ్యకారణం. ఒక నిర్భయ కావచ్చు లేదా బిల్కిస్ బానో కావచ్చు. లేదా దిశా కావచ్చు. వీరందరి మీద జరిగిన అత్యాచారాలను చూసి మహిళా లోకం దిగ్భ్రాంతిచెందింది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈ దేశంలో మహిళలకు భద్రత లేదు. వారి ఆక్రందనలకు ప్రతిస్పందించే ప్రభుత్వం లేదు. వారి ఫిర్యాదులను పట్టించుకునే అధికారులు లేరు అని మనదేశంలోని ప్రతి మహిళ గట్టిగా నమ్ముతోంది. ప్రతిరోజు దేశంలో ఏదో ఒకమూల ముక్కుపచ్చలారని బాలికలమీద జరుగుతున్న అత్యాచారాల గురించి పత్రికల్లో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయి. ఐదేళ్ల బాలిక నుండి 80ఏళ్ల ముసలమ్మ వరకు మృగాలబారిన పడి బలైపోతున్నారు. ఏదన్నా ఒక అత్యాచార ఘటనలేక లైంగిక దాడో జరిగినప్పుడు, దాన్ని రాజకీయ కోణంలోనుంచో లేక మత కోణంలో నుంచో మాత్రమే చూసి వివాదాలు రేపుతున్నారు తప్ప మూలాలపై మాత్రం దృష్టిసారించడం లేదు. ఉదాహరణకు ఇటీవల ప్రేమోన్మాదుల పగప్రతీకారాలకు బలవుతున్న యువతులను ఎక్కువగా చూస్తున్నాం. సంఘటన జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వటంతో తమ బాధ్యత తీరిపోతుందని అనుకుంటున్నారు కానీ, యువతీ యువకుల్లో ఇటువంటి సంఘటనల పట్ల అవగాహనకార్యక్రమాలు నిర్వహించడానికి ఇటు ప్రభుత్వాలు కానీ, అటు ప్రజాసంఘాలుగాని ముందుకు రాకపోవడం దురదృష్టకరం. 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో మీద జరిగిన దాడి విషయం తీసుకుంటే ఆమెపై దాడి జరగడానికి ముఖ్య కారణం 2019లో వచ్చిన పౌరసత్వచట్టానికి వ్యతిరేకంగా పోరాడటమే. ఆమెపై లైంగిక దాడిజరిగినప్పుడు ఆమె ఐదునెలలగర్భవతి. ఆమె మూడు సంవత్సరాల ముక్కుపచ్చలారని కుమారుని సైతం హత్య చేయడమేకాకుండా ఆమె కుటుంబానికి చెందిన 14మందిని హతమార్చారు అల్లరిమూక. ఈ సంఘటనతో ప్రమేయంఉన్న 11 మందిని కోర్టు నేరస్తులుగా గుర్తించి వారికి యావజీవ జైలు శిక్ష విధించడం జరిగింది. అయితే ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితాలో ఈ 11 మంది కూడా ఉండటం మహిళా లోకంలో అలజడిని రాజేసింది. అంటే ఒక మహిళ తనపై అత్యాచారం చేసిన వాళ్లను రోజూ తన కళ్ల ముందే కదలాడుతూ ఉండటం చూస్తూ అనుక్షణం తనకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేసుకుని కుమిలిపోవాల్సిందేనా? స్త్రీకిఅత్యంత గౌరవ స్థానానిచ్చి దేవతగా పూజించే మనదేశపు నాగరికత ఇదేనా అని మహిళాలోకం ప్రశ్నిస్తోంది. ఇటువంటి సంఘటనను కేవలం మతపరంగా ఆలోచించడం భావ్యంకాదు. ఇవి హిందూ ముస్లింల మతాల మధ్య జరిగే ఆధిపత్య ధోరణి కాదు. ఆడమగ మధ్య జరిగే అస్తిత్వపు పోరాటం అని గుర్తుంచుకోవాలి. లైంగికదాడి గురైన మహిళ జీవితాంతం ఆ కలంకాని మోస్తూ మానసికంగా కుమిలిపోతూ సమాజం ముందు ఒక నేరస్తురాలి లాగా బతకాల్సి రావడం దురదృష్టం అయితే, ఇటువంటి సంఘటన జరిగినప్పుడు తనమీద మృగాలు లాగాపడి తమ శిలాన్నిశరీరాన్ని దోచుకున్న నేరస్తులు తమకళ్లముందే తిరుగుతూఉంటే వారి మానసికఆరోగ్యం ఏమవుతుందో ఒక్కసారి ఎవరన్నా ఆలోచించారా? ఈ సంఘటన పునరావృతం కాకుండాఉండాలి అంటే మార్పు మన ఇళ్లలో నుండే రావాలి. తల్లిదండ్రులు పిల్లల్ని పెంచేటప్పుడు ఆడపిల్లలు కూడా మగపిల్లలతో సమానంగా పెంచినప్పుడే ఇది సాధ్యమవుతుంది. అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాలలు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది. చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవుతుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది. ●

## పెరుగుతున్న ఆకలి కేకలను అధిగమించలేమా?

కె. ఎల్లారెడ్డి

సోమాలియా ఈశాన్య ఆఫ్రికాలో హిందూ మహా సముద్రతీరంలో ఉన్న దేశం. 1960 జులై 1న సోమాలియా ఏర్పడింది. సోమాలియా వ్యవసాయిక దేశం. ప్రధాన ఎగుమతులు పశువులు, అరటిపండ్లు, తోళ్లు ప్రధానమైనవి. దిగుమతులలో వినియోగవస్తువులు, యంత్రసామాగ్రి మొదలైనవి. రాజధాని మొగాడిషూ. ఈ దేశంలో ముందు నుంచి ఆకలిచావులు ఉండటం ఆశ్చర్యం వ్యవసాయానికితగిన వాతావరణం ఉండటం లేదు. సరైన కాలంలో పంట దిగుబడి వచ్చే సమయానికి కరవు రావడం ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా సోమాలియాలోనే ఎక్కువ. భారత్ నుంచి గోధుమలు సోమాలియాకు చేరడం కొంత ఊరట. ఇటీవల కరవు, ఆకలి చావులు ఎక్కువగా ఉన్న దేశాలలో సోమాలియా ఒకటి. పిల్లలు, పెద్దలు బక్కపలచగా, డొక్కలు కనపడుతున్నట్లుగా, అస్థిపంజరం వలే వారి ఆకారాలు ఉంటున్నాయి. నోటితో ఊదితే పడిపోయేటటు వంటి స్థితి. పిల్లల్లో ఎక్కువ మరణాలు ఉంటున్నాయి. సరైన పరిశుభ్రత లేక ముఖ్యంగా పౌష్టికాహార లేమితో సోమాలియా ఉంది. సాయం కోసందేశాలు ముందుకు రాకపోవడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి సంస్థ అయిన అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ సోమాలియాకు కరవుబారిన పడిన దేశాలకు సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ ఆహార సంస్థ ఇటలీలోని రోమ్‌లో ఉంది. విశ్వంలోని దేశాలు కరవు బారిన పడి ఆకలిచావులు ఉధృతమవుతున్న దేశాలలో ఈ సంస్థ సహాయకారిగా ఉంటోంది. ఇటీవల కరవును ఎదుర్కొంటున్న దేశాలలో సోమాలియాలోనే ఎక్కువ. ఆకలిచావులు కూడా ఈ దేశంలోనే ఎక్కువ. ఆకలి అనేది దేశాలకు ఒసామాజిక సమస్య. ఇప్పుడు నవీన యుగంలో ఆకలిచావులు సంభవించడం ఏ దేశానికి శ్రేయస్కరం కాదు. అవి దేశాలను తిరోగమనంవైపు నడిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలి అంటే విశ్వంలోని వివిధ దేశాల మధ్య సహకారం ఉండాలి. ఏ ఒక్క దేశం ఆకలి బారిన



పడకూడదు. ఆకలి, కరవు, సోమాలియాలోనే కాకుండా హైతి, గ్వాటెమాల, మడగాస్కర్, జింబాబ్వే, నైజర్, కెన్యా, బిబౌటి ఈ దేశాలలో కూడా కాస్తో, కూస్తో ఉంది. వాతావరణ కాలుష్యం ఎక్కువ వర్షాలు అంతంతమాత్రమే. ఇక కరవు సర్వసాధారణమైంది. ప్రజలువాటితో మమేకమై జీవనం సాగిస్తున్నారు. ఆపన్న హస్తం అందించే వారివైపు, దేశాలవైపు చూస్తున్నాయి. ఈ దేశాలలో విపరీతమైన వేడిఉండటం కూడా ఒకలోపం. నేటికీ ఇథియోపియాలోని అడిస్ అబాబాలో ప్రపంచంలోని అన్ని దేశాల కంటే విపరీతమైన ఎండ, వేడిమి, అక్కడ కరవు తాండవం చేస్తోంది. అయినా నూనెగింజలు, చర్మాలు, కాఫీ మొదలైన వాటితో ఆ దేశానికిఆదాయం సమకూరుతోంది. వాటితో నష్టాలు పూడ్చుకొని నిలబడుతోంది. విశ్వంలో ఎక్కడా ఆకలి, కరవు అనే మాట వినిపించకూడదని అన్నిదేశాలు తేటతెల్లం చేస్తున్న ఆశించిన ఫలితాలు రావడం లేదు. విశ్వంలోని దేశాలు అనేక కూటములు ఏర్పాటు చేసుకుంటూ ఉంటాయి. ఆ కూటములలో ఎంతసేపు సహకారం, శాంతి, సుస్థిరత అనే మాటలే వినపడుతున్నాయే కాని కరవు, ఆకలితో అలమటిస్తున్న దేశాల ప్రజలకు సహాయం అందించాలన్న యోచన ఏదేశానికి లేకపోవడంకించిత్ ఆశ్చర్యం అనిపిస్తుంది. ఏతావాతా భారతదేశం ఒక్కటే ఆయా దేశాలవైపు చూసి చలించి ఎంతో కొంత సహాయం చేస్తుంది. కాని మిగతా దేశాలు ఏ సహాయం చేస్తున్నాయో తెలియడం లేదు. మనకు పొరుగున ఉన్న శ్రీలంక ఆర్థిక సంక్షోభానికి లోనైనప్పుడు భారత్ ఇంకా సహాయం అందిస్తోంది. పాక్‌లో కూడా కరవు వరదలు వచ్చిన దరిమిలా భారత్ సహాయసహకారాలు అక్కడి పౌరులకు కావలసిన సౌకర్యాలు అందిస్తోంది. ఇది హర్షించదగ్గ పరిణామం. ప్రపంచంలో ఎక్కడా కూడా కరవు, ఆకలి వినపడకుండా అభివృద్ధి చెందిన దేశాలు ఒక కూటమిగా ఏర్పడి వెనుకబడిన, అత్యంత వెనుకబడిన దేశాలకు సాయంచేయడానికి మేము ముందు ఉంటాం అని ప్రకటించాలి. అటువంటి అభివృద్ధి చెందిన దేశాల కూటమి ఏర్పడవలసిన అవశ్యకత ఉంది. అభివృద్ధి చెందినదేశాల లక్ష్యం, వెనుకబడిన దేశాలలో ఎక్కడా ఆకలి, కరవు అనేది వినపడకుండా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. ●

## పరమపద సోపానానికే 'పాద' ప్రస్థానం!

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

రాజకీయాల్లో రాణించాలంటే ప్రజాసేవలో మమేకమైనా అయ్యుండాలి. లేకుంటే పాదయాత్రల పేరుతో జనంలోనైనా ఉండాలన్న ధర్మసూక్ష్మం రాజకీయ నేతలంతా ఇప్పటికే వంటబట్టించుకున్నారు. రాజకీయాల్లో పీకే అంటే జాతీయస్థాయిలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అని తెలుగు రాష్ట్రాల్లోనైతే పవన్ కళ్యాణ్ గుర్తొస్తారు. ఉన్నట్టుండి వ్యూహకర్త హోదా నుండి రాజకీయవేత్త హోదా కోసం తాపత్రయపడుతున్నారో ఏమోకానీ ప్రశాంత్ కిషోర్ కూడా పాదయాత్రకు బయలుదేరారు. కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన కింగ్ కావాలనుకుని అర్జెంట్‌గా పాదయాత్రకు బయలుదేరారంటే ఆయన మనసులోని మాట ఇప్పటికే జనానికి అర్థమైపోయింది. పాదయాత్రల ప్రస్థానం పరమపద సోపానానికేనని అందరికీ తెలిసిందే. అలాంటి ఆకాంక్షలున్న వారికి పాదయాత్రలు తప్పవు. ప్రశాంత్ కిషోర్ తమతో ఉన్నాడంటే విజయం తమతో ఉన్నట్లు ఇంకా దేశంలోని చాలా ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి. ఆయన ఆయా పార్టీల వెంట ఉన్నారో లేదో చెప్పలేం కానీ చాలాపార్టీలు పీకే తమ వెంట ఉన్నాడని ఇప్పటికీ చెప్పుకొంటూనే ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో రాజకీయంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా అది ప్రశాంత్ కిషోర్ ప్లాన్ ప్రకారమే జరిగిందని భావనలో ఆయా పార్టీల కార్యకర్తలు, మీడియా కూడా ఊహించుకునే పరిస్థితి ఉంది. అలాంటి ప్రాచుర్యాన్ని పొందడానికే పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ ప్రభ ఏమీ తగ్గిపోలేదని చెప్పుకోవచ్చు. రాజకీయ వేత్తలకైతే పాదయాత్రలు తమ రాజకీయపథ నిర్దేశిస్తాయని నమ్మే రోజుల్లో మనం ఉన్నాం. మొన్నా మధ్య వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 1475 కిలోమీటర్ల మేరకు చేసిన పాదయాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఆ తర్వాత జగన్మోహన్‌రెడ్డి కూడా 3648 కిలోమీటర్ల మేర ప్రజాసంకల్ప, ఓదార్పు యాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి సీట్లో కూర్చోగలిగారు. వారిద్దరికీ పాదయాత్రలో జనం బ్రహ్మరథం పట్టిపదవుల్లో కూర్చోపెట్టారన్నది జన విదితమే. పాదయాత్రల పరమార్థం పరమపద సోపానమన్నది ఎవరూ కాదనలేని సత్యం. తాజాగా రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల తెలంగాణలో పాదయాత్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవే ఆమె అంతిమ లక్ష్యం. తాజాగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టినా చేకూరని ప్రయోజనం పాదయాత్రల వల్లనే చేజిక్కించుకోవచ్చుననే ఆలోచనతో యువరాజు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో ముందుకు కదిలారు.



ప్రశాంత్ కిషోర్

మంచి స్పందనే లభిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ వ్యూహకర్త కింగ్ మేకర్ స్థానాన్ని ఒదిలి కింగ్ అవ్వాలనుకుంటూ పాదయాత్రల దారిపట్టారు. బీహార్లో తాను మర్యాద పోగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలని నిర్ణయం జరిగిపోయింది. కొంతకాలం క్రితం కాంగ్రెస్‌లో చేరి కీలకంగా మారి చక్రం తిప్పాలనుకున్నా అక్కడ యువరాజ బృందం పీకే పప్పులు ఉడకనివ్వలేదు. దాంతో బీహార్‌లోనైనా పర్వాలేదని సరిపెట్టుకున్నట్లున్నారు. బీహార్‌లోని పశ్చిమ చంపారన్ నుంచి 3500 కిలోమీటర్ల మేర సాగే 'జన్ సురాజ్' ప్రచారంలో భాగంగా పాదయాత్ర ప్రారంభించారు. మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని యాత్ర ప్రారంభించినా అనుకున్నంత స్పందన రాలేదు. అదలా ఉంచితే నేరుగా రాజకీయాలలో ప్రవేశించడానికి ఇది ముందస్తు కసరత్తుగానే భావించాలి. దాదాపు సంవత్సరంపైగా సాగే ఈ పాదయాత్ర అనంతరం ఎలాగూ ఎన్నికల క్షేత్రంలో ప్రవేశించే రోజువస్తుంది. ఇదేమీ తలవని తలంపుతో చేపట్టిన యాత్రకాదు. 2018లో జేడీయులో చేరిన ప్రశాంత్‌కిషోర్ తొలినాళ్లలో ఆపార్టీ ఉపాధ్యక్షునిగా అగ్రతాంబూలం అందుకున్నారు. కానీ ఆ పార్టీ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌తో ఎక్కడో బెడిసి కొట్టడంతో ఆ పార్టీ ఉద్వాసన పలికింది. తొలుత బిజెపి, మలి విడత ఆంధ్రాలో, పశ్చిమబెంగాల్‌లో, తమిళనాడు రాష్ట్రాల్లో తాను వ్యూహకర్తగా ప్రచార తతంగం నడిపిన పార్టీలను అధికార పీఠం ఎక్కించడంలో ప్రశాంత్ కిషోర్ పాత్ర తక్కువేమీ కాదు. ఆపై ప్రశాంత్ కిషోర్ బృందంలోని ద్వితీయ శ్రేణి వ్యూహకర్తలు రాజకీయపార్టీ సేవల్లో విస్తృత తర్ఫీదు పొంది ఎవరి దారి వారు చూసుకున్నారు. కొన్ని రాష్ట్రాలలో పీకే శిష్యులే సొంతంగా వ్యూహకర్తలుగా ఎదిగారు. అయినా పీకే సేవలను ఇంకా కొనసాగిస్తున్నాయి. ఇన్నాళ్లూ కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు స్వయంగా తానే రాజు కావాలని అనుకుంటున్నట్లు ఆయన చేపట్టిన పాదయాత్రల సంకల్పం చెబుతోంది. అందుకే బీహార్ ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతిపాదనను ఆయన తోసిపుచ్చడం చూస్తే బీహార్ జనానికి దగ్గర కావాలనే ప్రయత్నం తేటతెల్లమైంది. అందుకే జనం ఏమీ చెబుతారో విందామని జనంలోకి కదిలారు. అనుకున్నంత స్పందన రాకపోయినా సరే జనంలోకి వెళ్లే కొద్దీ వాళ్లే ఆదరిస్తారు. పైగా వారి వద్ద కొత్తరకం జిమ్మిక్కులు ఎలా చేయాలో ఆ విద్యలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్‌కు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మధ్య కొంతమంది యాత్రలకు పద నిర్దేశకత్వం ఆయనదే కనుక దానిని రక్తికట్టించే మహావిద్యలు ఆయనకు కొత్తేమీకాదు. జనామోదం పొందుతారనే ఆశిద్దాం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దూసుకొస్తున్న 'సిత్రాంగ్'

## తీవ్ర వాయుగుండం తుపానుగా రూపాంతరం

ప్రభాతవార్త, విశాఖపట్నం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫాన్‌గా మారిందని దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 18న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుందని, ఇది క్రమేపీ బలపడి 20 నాటికి అల్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ దిశగా పయనించి తుఫానుగా, పెనుతుఫానుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది.

దీనికి 'సిత్రాంగ్' అనే పేరును థాయ్‌లాండ్ సూచించింది. థాయ్ భాషలో 'సిత్రాంగ్' అంటే 'వదలనిధి' అని అర్థం.

సిత్రాంగ్ సూపర్ సైక్లోన్‌గా మారితే దీని ప్రభావం ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణా రాష్ట్రాలపై కూడా అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు ఇప్పటికే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశాయి.

## 3 రాజధానులు మా విధానం..

# 3 పెళ్లిళ్ళు పవన్ విధానం

**-అది జనసేన కాదు.. బాబు సేన -పవన్ విశాఖలో ఉన్నంతవరకు మహిళలు బయటకు రావోద్దు -బాబు ఇచ్చిన ప్యాకేటీతో ఉత్తరాంధ్రపై గంజాయి ముద్ర -బాబు బాణియే జనసేన ప్రజావాణి - రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**



అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మూడు రాజధానులకు మద్దతుగా జేఏసీ చేపట్టిన విశాఖ గర్జన ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేదుకే వవన్ విశాఖ వస్తున్నాని నాలుగు రోజుల కిందటే చెప్పానని, చెప్పిన విధంగానే పవన్‌కళ్యాణ్ విశాఖలో దిగగానే ఆ పార్టీకి చెందిన సైకోలు తమ పార్టీ నేతలపై దాడులకు దిగారు. చంద్రబాబు బాణీ వినిపించడానికే జనవాణి పేరుతో వవన్ విశాఖ వచ్చాడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గడాఫీతో పోల్చడానికి అమర్నాథ్ తీవ్రంగా తప్పు పట్టారు ఖండించారు. బాబు కోసం ఏర్పడిన పార్టీ జనసేన ప్యాకేటీ స్టార్ అనే పదానికి అర్థం ఏమిటో విశాఖ ప్రజలకు వవన్‌కళ్యాణ్ బాగా అర్థం అయ్యేలా చెప్పాడు. శనివారం ఉత్తరాంధ్ర జేఏసీ సభ ఉంది అనగానే ఆ సభను పక్కదోవ పట్టించడానికే ఉదయం సభ అంటే సాయంత్రం నేను డైవర్ట్ చేస్తాను అని చంద్రబాబు తరపున పవన్‌కళ్యాణ్ రెడీ అయ్యాడు తన విశాఖ పర్యటనను మూడు నెలల క్రితమే నిర్ణయించుకున్నానని ఈ రోజు అతను చెప్పటం సిగ్గుచేటు మిగతా7లో

## ఆర్బీకే భరోసా కేంద్రాల సేవలు అద్భుతం

**రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆర్బీకే భరోసా కేంద్రాల సేవలు అద్భుతమని వాటిని సందర్శించిన కేరళ అధికారులు ప్రశంసించారని విజయసాయిరెడ్డి అన్నారు. ఏపీ తరహాలోనే ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను కేరళలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆర్బీకేల ద్వారా విత్తు నుంచి విక్రయం వరకూ రైతులకు సేవలందిస్తున్న తీరు అద్భుతమని, రైతుల కోసం ఇంత మెరుగైన వ్యవస్థను తీసుకొచ్చి సీఎం జగన్మోహన్‌రెడ్డికి హాట్సాఫ్ అని కేరళ అధికారులు కొనియాడారని అన్నారు.

### గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో

## ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు.. పరిస్థితి విషమం

వార్త 7లో

# విశాఖలో టెన్షన్... టెన్షన్

**- 70 మంది జనసేన నాయకుల అరెస్ట్ - జన సేనాని పవన్‌కు నోటీసులు**



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖలో టెన్షన్ వాతావరణం చోటు చేసుచేసుకొంది. విశాఖ విమానాశ్రయం వద్ద మంత్రులు వైసీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎయిర్ పోర్ట్‌లో మంత్రులు రోజా, జోగి రమేష్‌లతో పాటు వైవీ సుబ్బారెడ్డిల వాహనాలపై జరిగిన దాడి కేసులో బాధితుల ఫిర్యాదు మేరకు జనసేన నాయకులను బాధ్యులను చేస్తూ విమానాశ్రయంలోని సీసీటీవి పుటేజ్‌ల ఆధారంగా సెక్షన్ 307తో పాటుగా సెక్షను 147,148,149,341,324,325,427,188 ఐపీసీ రెడ్ విత్ 34 ఐపీసీ అండ్ సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

### పోలీసులు అరెస్ట్ చేసిన జనసేన నాయకులు వీళ్ళే...

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన విశాఖ పర్యటన ఉద్రిక్తతలకు దారి తీసిన సంగతి తెలిసిందే.. ఎయిరో ఏర్ట్ సమీపంలో మంత్రి రోజాపై కొందరు వ్యక్తులు మిగతా7లో







# తెదేపా నేత అయ్యన్న వ్యాఖ్యలు సమంజసం కాదు

**రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి**



అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

సీఎం జగన్ పరిపాలన దక్షిత కలిగిన నాయకుడు అటువంటి సీఎంపై అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు సరికాదు అని డిప్యూటీ సీఎం గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆదివారం సర్క్యూట్ హౌస్ విశాఖలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు నీ సంభాషణ చూసి అసహ్యించుకుంటున్నారు. ఇకనైనా మార్చుకుంటే మంచిది అని అన్నారు. అయ్యన్నపాత్రుడుకి మదం ఎక్కి మందు త్రాగి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు అని వివరించారు. నిన్న ఆడించేది నీతో మాట్లాడించే చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు అయ్యన్న పాత్రుడు పూర్తిగా సహకరించారు. చంద్రబాబు ఏది తినమంటే అది తినే వ్యక్తి అయ్యన్నపాత్రుడు పిచ్చి ఆసుపత్రిలో చేర్చితే తప్ప అయ్యన్నకు మారదు అని జ్యోష్యం చెప్పారు. అయ్యన్న పాత్రుడు కి చంద్రబాబుకి గత పరిపాలన అనుభవాలు ఏం నేర్పాయో అంతుపట్టడం లేదని తెలిపారు. అయ్యన్నపాత్రుడు ని త్వరలోనే ప్రజలు తరిమి తరిమి కొట్టే పరిస్థితి రానుంది, తెదేపా వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు పూర్తిగా కోల్పోయిందని అయ్యన్న ఓ సైకోలా మారడం వల్ల వారి ఇంట్లోవారి పైనే తన ప్రవర్తన విచారకరంగా ఉందని అన్నారు.

# పోర్టు స్టేడియం వద్ద వైసీపీ నిరసన

**ఉద్రిక్తంగా మారిన వాతావరణం-పోలీసుల రంగ ప్రవేశం**

**కెకె రాజు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పూచికత్తుపై వదిలేసిన పోలీసులు**



విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

విమాశాశ్రయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జనసేన దాడులకు నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆదివారం ఉదయం పోర్టు స్టేడియం వద్ద ఆందోళనకు దిగారు. జనవాణి కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ వస్తున్నారని జనసేన కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్‌కు సమస్యలపై వినతి పత్రాలు అందజేసేందుకు బాధితులు అక్కడికి చేరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీసులు



ముందస్తుగానే అక్కడికి చేరుకున్నారు. ఈ తరుణంలో జన సైనికులకు, వెఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ఘర్షణ జరిగే అవకాశమున్న రీత్యా అక్కడికి చేరుకున్న ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కెకె రాజు, కార్పొరేటర్ పద్మారెడ్డి, మహిళా నాయకులు రోజారాణి, శిరీషతో పాటు పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసు మిగతా7లో



# టీడీపీ, జనసేన పార్టీలు మనకు అవసరమా ?

**- జనసేన రాజకీయ పార్టీ కాదు**

**- ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకునే పార్టీలన్నీ మాకు శత్రువులే**

**- వికేంద్రీకరణ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తాం**

**: మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్**

ప్రభాతవార్త, విశాఖపట్నం

ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకునే పార్టీలు టీడీపీ, జనసేన పార్టీలు మనకు అవసరం లేదని, ఈ రెండు పార్టీలు తమకు శత్రువులేనని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా శనివారం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు విశాఖ గర్జన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అన్ని వర్గాల వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వికేంద్రీకరణ వైసీపీ విధానమన్నారు. గర్జన సభను విజయవంతం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలు తమ మిగతా7లో

# రూ. 30 లక్షలు విలువైన పశుమాంసం పట్టివేత

పాయకరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

కంటైనర్‌లో తరలిస్తున్న రూ. 30 లక్షలు విలువచేసే 13 టన్నుల పశుమాసంను పాయకరావుపేట సిఐ పాలిని అప్పలరాజు పట్టుకున్నారు. శనివారం అర్ధరాత్రి జాతీయ రహదారి వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కోల్‌కత్తా నుంచి చెన్నై వరకూ కంటైనర్‌లో తరలిస్తున్న 13 టన్నుల పశుమాసంను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్టు సిఐ పాలిని అప్పలరాజు ఆదివారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ అప్పలరాజు మాట్లాడుతూ గుడివాడకు చెందిన కంటైనర్ డ్రైవర్ చలపాక శివలక్ష్మీనారాయణను అదుపులోనికి తీసుకున్నామని అయితే క్లీనర్ శ్రీను తప్పించుకున్నట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జోగారావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# పేద ప్రజల గుండె చప్పుడు తెలిసిన ప్రభుత్వం మాది

**డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**



మాడుగుల, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం నాగయ్యపేట సచివాలయ పరిధిలో నాగయ్యపేట కొత్త నాగయ్యపేట గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ మిగతా7లో



# విశాఖ పోలీసుల తీరు దారుణం

**మూడు రోజుల పర్యటనకు అన్ని అనుమతులున్నాయి.. అయినా, అడ్డంకులు సృష్టించారు**

**తమవారిని అన్యాయంగా అరెస్టులు చేశారు: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్**

విశాఖపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త

విశాఖ పోలీసులు తమ వాళ్ళను అన్యాయంగా అరెస్టు చేశారని, పోలీసుల తీరు విసుగు పుట్టించిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జనసేన నాయకులు నాగబాబు, నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఇక్కడ విలేకర్లతో మాట్లాడారు. తాను అన్ని అనుమతులు తీసుకొని విశాఖ వస్తే సరైన భద్రత కల్పించాల్సింది పోయి జనవాణి కార్యక్రమాన్ని ఆపేయాలని చెబుతున్నారని పోలీసు శాఖపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కిలోమీటర్ల కొలదీ తనను కలిసేందుకు అభివాదం చేస్తే ప్రతివాదం చేసేందుకు మిగతా7లో



## విశాఖ గర్జనకు వచ్చిన గాజువాక నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

**ఎయిర్‌పోర్టులో దాడిని వ్యతిరేకిస్తున్నాం: తిప్పల దేవన్‌రెడ్డి**



వార్త 11లో

## డ్రాప్అవుట్ నివారణకు వినూత్న ప్రచారం

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పాఠశాలలకు రెగ్యులర్గా హాజరుకాని విద్యార్థుల కొరకు స్థానిక హైస్కూలు ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగా హెచ్ఎం రాణిలలిత ఆదేశాల మేరకు ఉపాధ్యాయుడు ఎన్వివిఎస్ ఆచార్యులు ఆదివారం ఎన్నర్సాపురం గ్రామంనుండి హైస్కూలులో చదువుకుంటున్న పలువురు విద్యార్థుల ఇండ్లకు వెళ్ళి వారితో సమావేశం అయ్యారు. కొంతమందితల్లిదండ్రులు రోజువారీ పనుల కొరకు వ్యవసాయపనులకు వెళ్ళడంతో నేరుగా వారు ఉన్న ప్రదేశానికి వెళ్ళి వారితో పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పంపించాలని కోరారు. బడికిపంపిస్తే మీపిల్లల ఉజ్వలభవిష్యత్ ఉంటుందని పదవతరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణఅయ్యే భరోసా కల్పిస్థామని అన్నారు. పాఠశాలలో ఉండాల్సిన విద్యార్థులను పనులకు పంపడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్థారని తల్లిదండ్రులకు తెలియచేసారు. పాఠశాలలోఅమలవుతున్న పథకాలను తెలియచేసారు. అనంతరం తల్లిదండ్రులు తమపిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపిస్థామని హామీ ఇచ్చారని తెలియచేసారు. విద్యార్థుల తల్లిదండ్రులనుండి విశేష స్పందన లభించిందని ఆచార్యులు అన్నారు.

## ఇండేన్ ప్రొప్రైటర్ గారాప్రసాద్ను సత్కరించిన ఐఓసి చైర్మన్ శ్రీకాంత్ మహాదేవ్ వైద్య



పాయకరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

శ్రీసాయి ఇండేన్సర్వీస్ ప్రొప్రయిటర్ గారాప్రసాద్ను ఐఓసి చైర్మన్ శ్రీకాంత్ మహాదేవ్ వైద్య ఘనంగా సత్కరించారు. 2020–21 సంవత్సరంలో పాయకరావుపేటకు చెందిన శ్రీసాయి ఇండేన్సర్వీస్ ప్రొప్రయిటర్ గారాప్రసాద్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ మెంబర్, చైర్మన్ ప్యానల్గా వ్యవహరించినందుకు ఉదయపూర్ రాజస్థాన్లలో జరిగిన జాతీయస్థాయి ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సమావేశంనందు ఐఓసి చైర్మన్ శ్రీకాంత్ మహాదేవ్ వైద్య ఈసందర్భంగా గారాప్రసాద్ను ఘనంగా సత్కరించారు. అలాగే ఆయన చేతులమీదుగా గారాకు జ్ఞాపిక అందచేసారు. గారాప్రసాద్ను అంతా అభినందించారు.

## పట్టభద్రులు ఓటరు నమోదులో పాల్గొనాలి

### పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు

పాడేరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:



గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి మండలంలో ఉన్న గ్రాడ్యుయేట్లు తమ ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధనాయుడు విజ్ఞప్తి చేసారు.ఆదివారం స్థానిక విలేకరులతో తహశీల్దార్ త్రినాధనాయుడు మాట్లాడుతూ పాడేరు ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ సంబందించిన ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈనెల 1వతేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకూ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నామని తహశీల్దార్ త్రినాధనాయుడు తెలిపారు.డిగ్రీ ఆపై దానికి సమానమైన డిప్లొమా,ఓపెన్ డిగ్రీ,ఎంబిబిఎస్,అగ్రికల్చర్,ఆయుర్వేధిక్,డిగ్రీ పట్టభద్రులు ఓటరుగా నమోదుకు అర్హులని ఆయన స్పష్టం చేసారు.2019 అక్టోబర్ 30 తేదీ నాటికి డిగ్రీ పూర్తయి ఉండాలని ఆయన తెలిపారు.ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆధార్,డిగ్రీ సర్టిఫికేట్,గెజిటెడ్ సంతకంతో కూడిన జెరాక్సులతో పాటు ఓటరు ఐడి కార్డు,పాస్పోర్టు సైజ్ ఫోటోవిధిగా తీసుకొని ఓటరు నమోదు వెళ్లాలని తహశీల్దార్ తెలిపారు. నమోదు కావలసిన వారు ఫారం–18 నింపిమండల తహశీల్దార్ ఆర్డీఓ కార్యాలంలో మిగిలిన పత్రాలు జత చేసి గ్రాడ్యుయేట్లు అందజేయాని సకాలంలోఓటరు నమోదు చేసుకుంటే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తహశీల్దార్ వంజంగిత్రినాధనాయుడు పిలుపునిచ్చారు.

## పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మాతృమూర్తి

### శాంతకుమారికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఘననివాళి



పాడేరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:

పాలకొండ ఎమ్మెల్యే పాశ్యాయిరాయి కళావతి మాతృమూర్తి శాంతకుమారి ఇటీవల స్వర్గస్థులయ్యారు. ఈ సందర్భంగా పాలకొండ ఎమ్మెల్యే కళావతి ఇంటికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎంపిగొడ్డేటి మాధవి,జిల్లా పరిషత్ చైర్పర్సన్ శోభ స్వాతిరాణి ఆదివారం,ఎమ్మెల్యే కళావతి నివాసానికి వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్వర్గీయ శాంతకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో పాటు ఎంపి మాధవి,చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జెసిసి చైర్పర్సన్ శోభాస్వాతిరాణి ఘటిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే ఎమ్మెల్యే కళావతి కుటుంబాన్ని పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేసారు.

## మాజీ ఎంపి పాలవలస రాజశేఖరంను కలిసిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:



శ్రీకాకుళం జిల్లా రాజకీయ కురువృద్ధులు పాలవలస రాజశేఖరంను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో పాటు అరకు గొడ్డేటి మాధవి,విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర,జెసిసి చైర్పర్సన్ శోభా స్వాతిరాణి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు.దీంతో అల్లూరి జిల్లా ప్రజాప్రతినిధులకు పాలవలస రాజశేఖరం వారితో రాజకీయ పరిస్థితులపై చర్చించారు.పాలవలస రాజశేఖరం సర్పంచ్ స్థాయి నుంచి పార్లమెంట్ సభ్యుడి స్థాయికి ఎదిగిన నేత రాజశేఖరం.శ్రీకాకుళం,విజయనగరం ఉమ్మడి జిల్లా పరిషత్ ఒక సారి,శ్రీకాకుళం జిల్లాకు మరోక సారి జిల్లా పరిషత్ చైర్మన్గాను అలాగే రాజ్యసభ సభ్యుడిగా 1994 నుంచి 1999 వరకూ ఎమ్మెల్యే సేవలు అందించారు.రాజకీయంగా సుధీర్ఘ అనుభవం ఉన్న పాలవలస రాజశేఖరంను కలవడం ఎంతో సంతోషంగా ఉందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ విక్రమను మర్యాదపూర్వకంగా కలిసి వారితో పలు అంశాలపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,ఎంపి మాధవి,చైర్పర్సన్ సుభద్ర,స్వాతిరాణి చర్చించారు.

## మిరియాలు రైతుల విజ్ఞాన యాత్రను ప్రారంభం



పాడేరు,అక్టోబర్ 16,ప్రభాతవార్త:

ఏజెన్సీలో మిరియాలు సాగు చేస్తున్న గిరిజన రైతులకు నిర్వహించిన విజ్ఞాన యాత్రను అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనువాసు ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో మిరియాలు సుగంధ ద్రవ్యాల పంటలపై రైతు విజ్ఞాన యాత్రను ఆదివారం స్థానిక తలారిసింగి నుంచి జెసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పాడేరు మండలం మోదాపల్లి అరకువ్యాలీ మండలం చినలబుడు గ్రామాల నుండి 32 మంది గిరిజన రైతులు కర్ణాటక రాష్ట్రంలో మైసూర్ సిరిసేవినేషన్,మరిసిరిప్రాంతాలలో కాఫీ,సుగంధ ద్రవ్యాల సాగును సందర్శిస్తారన్నారు. ఈ నెల 24వ తేదీ వరకూ కర్ణాటకలో పర్యటించి రైతులు తిరిగి వస్తారని జెసి శివశ్రీనువాసు తెలిపారు.విజ్ఞాన యాత్రను కాఫీ,మిరియాలు సాగుచేస్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు ఫీల్డు అధికారి కళ్యాణి 32 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'అల్లూరి' స్మారకమందిరాల సుందరీకరణకు 'మోక్షం'

### కేంద్రమంత్రి కిషన్రెడ్డి హామీతో 'క్షత్రియ సంఘం' చొరవ

కొయ్యూరు, అక్టోబర్16, ప్రభాతవార్త



ఎన్నోఏళ్లనుంచి ఎదురు చూస్తూ వచ్చిన మండలంలోని మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు స్మారక కమందిరాల సుందరీకరణకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. కేంద్రమంత్రి కిషన్రెడ్డి ప్రత్యేకహామీతో ఆంధ్రా, తెలంగాణా క్షత్రియసంఘ అధ్యక్షులు నానిరాజు చొరవతో చర్యలకు అడుగుపడనుంది. క్షత్రియ సంఘ నేతృత్వంలో మండలంలోని రాజేంద్రపాలెం, మంపల్లోని అల్లూరిస్మారకమందిరాలను కాంట్రాక్టర్ రాజ్కుమార్, క్షత్రిమ సంఘప్రతినిధి బి.శివరామరాజు ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి రాజేంద్రపాలెం, మంప స్మారకమందిరాలను పరిశీలించారు. సుందరీకరణకు చేపట్టాల్సిన చర్యలేంటి? ఎలా, ఏఏ పనులు చేపడితే అందరికీ ఆమోదయోగ్యంగానూ, సుందరంగానూ ఉంటుంది? అనే అంశాలపై కూలంకషంగా చర్చించారు. రాజేంద్రపాలెం, మంప స్మారకమందిరాల చుట్టుకొలతను తీసుకుని చేపట్టాల్సిన పనులను, వ్యయాన్ని అంచనా వేశారు. ఎట్టకేలకు ఈ రెండుస్మారక మందిరాల సుందరికరణకు చర్యలు సాగుతుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పీటాసింహాచలం, త్రినాధ్పడాల్, స్థానికపెద్దలు ఎస్.సూరిబాబు, వై.వరహాలబాబు, కాకరగంగరాజు, కాకర చిన్నారావు, నేమాని సత్యనారాయణ, పిట్టలరాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి అత్త

### 103 సంవత్సరాల మత్స్యరాస నాగులమ్మ మృతి

పాడేరు, అక్టోబర్ 16,ప్రభాతవార్త



మాజీ మంత్రి మత స్యరాస మణికుమారి అత్త టిడిపి సీనియర్ నాయకులు స్వర్గీయ మత్స్యరాస వెంకటరాజు,తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాలురాజు తల్లి మత్స్యరాస నాగులమ్మ(103) ఆదివారం మద్యాహ్నం 12.30 గంటల సమయంలో మృతి చెందారు.103 సంవత్సరాలు వయస్సు ఉన్న మత్స్యరాస నాగులమ్మ ఆ వయస్సులో కూడా తన పనులు తానే చేసుకుంటూ ఉంటూ వస్తున్నారు.రాజకీయ నేపథ్యం కలిగిన మత్స్యరాస నాగులమ్మ మృతి చెందటంతో జి.మాడుగులలో విషాదచాయలు అలుముకున్నాయి.మత్స్యరాస నాగులమ్మకు ఈనెల 17వ తేదీ (సోమవారం) అంత్యక్రియలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు కుటుంబసభ్యులు చేసారు.నాగులమ్మ మృతి చెందిన వార్తతో మత్స్యరాస కుటుంబానికి చెందిన వారు,ప్రజా ప్రతినిధులు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఆమెను కడసారి చూసేందుకు వస్తున్నారు.మత్స్యరాస నాగులమ్మ మృతికి పలురువు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తున్నారు.

## నేడు మూలపేటలో 'గడప గడపకూ మనప్రభుత్వం'

### మండలానికి విచ్చేయనున్న ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

కొయ్యూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఈనెల 17 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మండలంలోని డౌనూరుసచివాలయం పరిధిలోని మూలపేటపంచాయితీ కొండసంత, రామాపురం గ్రామాల్లో 'గడప గడపకూ మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆ పార్టీవర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికా రులు, ఎంపిపి,జెడ్పీటిసి,ఎంపిటిసిలు, సర్పం చులు, ఇతరప్రజాప్రతినిధులూ, వార్డుమెంబర్లు, వైసిపినేతలు, కార్యకర్తలు విధిగా పాల్గొనాలని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జల్లిబాబులు కోరారు.

## ఇంతకీ 'వంతమర్రి' ఉపాధ్యాయుడెవరో

### పాఠశాల మూతపడటంపై గ్రామస్థుల అయోమయం

కొయ్యూరు, అక్టోబర్16, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, వంతమర్రి జిటిడబ్ల్యు స్కూలు ఉపాధ్యాయుడులేక, రాక రోజులు తరబడి తెరుచుకోక పాఠశాల విద్యార్థులు విద్యాభ్యాసానికి నోచుకోలేకపోతున్నారంటూ గ్రామస్తులు వాపోతున్నారు. అసలు పాఠశాలకు ఉపాధ్యాయుడెవరో? కూడా తెలియని పరిస్తితి ఏర్పడిందంటూ గ్రామస్థులు అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సర్పంచ్ సాగినముత్యాలమ్మ తనయుడు సాగినసంజీవ్ నేతృత్వంలో గ్రామస్థులు మండలకేంద్రానికివచ్చి స్కూలుకాంప్లెక్సు హెచ్ఎం ఎస్బిమూర్తికి ఫిర్యాదు చేశారు. తమ పాఠశాలను తెరిపించాలంటూ కోరారు. పాఠశాల ఉపాధ్యాయురాలు లాంగ్లీవ్లో ఉండటంతో దూరపాలెం పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.చిన్నిని డిప్యూటేషన్గా నియమించామని హెచ్ఎం మూర్తి వంతమర్రిగ్రామస్థులకు తెలిపినట్టు వార్డుమెంబర్ సంజీవ్ తెలిపారు. ఇదిలాఉండగా ఉపాధ్యాయుడు మొట్టడంచిన్ని మాట్లాడుతూ తాను ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ ఆదేశానుసారం దూరపాలెం ఉపాధ్యాయుడుగా పాఠశాలకు క్రమంతప్పకుండా హాజరవుతున్నానని, తాను వంతమర్రిపాఠశాల ఉపాధ్యాయుడ్ని కాదని వివరించారు. దీనితో అసలు వంతమర్రి ఉపాధ్యాయుడెవరో? తెలియని పరిస్థితి ఏర్పడింది. ఉన్నతాధికారులు స్పందించి వంతమర్రిపాఠశాలకు ప్రత్యేకంగా సిఆర్టిని నియమిస్తేనే వంతమర్రి పాఠశాల సమస్య పరిష్కారమవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## విజయవాడ ప్రజాపోరు సమీక్షా సమావేశంలో గాజువాక నేతలు కెవిఎన్ఆర్

గాజువాక, అక్టోబర్16, ప్రభాతవార్త



విజయవాడలో బీజెపి ప్రజాపోరు సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా ఢిల్లీ నుండి బీజెపి ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రకాశ్, బీజెపి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల సహ ఇంచార్జిసునీల్ దేవదర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, విశాక జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక నియోజకవర్గ కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిఎన్ఆర్ మాట్లాడుతూ ప్రజాపోరు ద్వారా బీజెపి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసి ప్రజలకు చేరువ అయిందని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రామునాయుడువాసుపల్లి, శ్రీహరి, రాంకుమార్, భారీగి రాష్ట్రవ్యాప్తంగా బీజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవాణికి వెళ్లిన ప్రజలకు నిరాశ

గాజువాక, అక్టోబర్16, ప్రభాతవార్త




మీసేవా సమస్యల పై జనసేన అధినేత పవన్కళ్యాణ్కి జనవాణి ద్వారా సమస్యలు అందజేయడానికి వెళ్లిన నిర్వాహకులుకు నిరాశ మిగిలింది. సభా ప్రాంగణం వద్దకు అనివార్య కారణాల వలన పవన్ రాకపోవడంతో అక్కడ ఉన్న ఐటీ డిపార్టుమెంట్ సమస్యలను ఎంటర్ చేసుకొని వినతులను తీసుకున్నారు. ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కక్ష రాజకీయం వల్ల ఎంతో మంది జీవితాలు అతలాకుతలమైపోతున్నాయని 15సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నటువంటి మీ సేవా నిర్వాహకులు కటువు కొట్టడం అది సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 11వేల మీసేవా కేంద్రాలు ఉండగా 3లక్షల కుటుంభాలు జీవనం సాగిస్తున్నటువంటి నిర్వాహకులు ఈ రోజు రోడ్డున పడిన పరిస్థితి తీసుకొచ్చిందని ప్రభుత్వం ఇప్పటివరుకు ఎలాంటి ఉపాధి లేకపోయినా స్వయం ఉపాధితో బ్రతుకుతున్నటువంటి నిర్వాహకులుకి పెద్ద షాక్ ఇచ్చిందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మీ సేవా నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులు జోగిరమేష్, రోజా, వైవి సుబ్బారెడ్డి

### కార్లపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం -దాడులకు పాల్పడిన జనసేన నాయకులు, కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలి -అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్16,ప్రభాతవార్త



మూడు రాజదానులకు మద్దతుగా విశాఖ పరి పాలనా రాజదానికి మద్ద తుగా శనివారం నిర్వహించిన విశాఖ గర్జనకు మద్దతు తెలియజేయడానికి విశాఖ వచ్చి తిరిగి వెళుతున్న మంత్రులు జోగిరమేష్, ఆర్కె రోజా, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ఉమ్మడి జిల్లాల వైసిపి ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి కార్లపై విమానాశ్రయం వద్ద జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు దాడులకు పాల్పడిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అల్లూరిసీతారామ రాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలు,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ఆదివారం ప్రభాతవార్తతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడారు.రాష్ట్ర మంత్రులు కార్లపై దాడికి పాల్పడిన జనసేన నాయకులను,కార్యకర్తలను కఠనంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఈ సంఘటనపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.విశాఖ గర్జనకు ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి వేలాది మందిగా తరలివచ్చి మూడు రాజదానులకు మద్దతుగా విశాఖ పరిపాలనారాజదానికి మద్దతు ఇవ్వడంతో ప్రతిపక్షాలు జీర్ణించుకో లేకపోతున్నాయని దీంతో జనసేనపార్టీ నాయకులు,కార్యకర్తలు గర్జన విజయవంతం అయిందనే అక్కసుతో మంత్రుల కార్లపై దాడులకు పాల్పడ్డారని ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. అన్ని జిల్లాలతో పాటు రాష్ట్రం అంతా సమానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శాసన రాజదానిగా అమరావతి,న్యాయ రాజదానిగా కర్నూల్,పరిపాలనా రాజదానిగా విశాఖపట్నాన్ని ఏర్పాటు చేయాలని మంచి ఉద్దేశ్యంతో సిఎం నిర్ణయం తీసుకున్నారని ఆమె అన్నారు.విశాఖ పరిపాలనా రాజదాని ఏర్పడితే ఉత్తరాంధ్రా జిల్లాలతో పాటు గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.విశాఖ పరిపాలనా రాజదానిపై ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకుల తమ వైఖరి ప్రకటించాలని అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు.విశాఖ పరిపాలనా రాజదాని అయితే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందనే దుర్మార్గమైన ఆలోచనలతో రాజకీయ కుట్రలు దాడులకు పాల్పడుతున్నారని ఈ సంఘటనలను ఉత్తరాంధ్ర ప్రజలు గమనిస్తున్నారని మంత్రుల కార్లపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డిమాండ్ చేసారు.పార్టీలకు అతీతంగా మూడురాజదానులకు మద్దతు తెలపడానికి ఉత్తరాంధ్ర నుంచి వేలాదిగా తరలి వచ్చారని సిఎం వైఎస్ జగన్ నిర్ణయాన్ని స్వాగతించిన అందరికీ ఈ సందర్భంగా ఎమ్మెలే భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు వేంపాడులో ఎమ్మెల్యే పర్యటన

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు గ్రామంలో సోమవారం పాయకరావుపేట శాసనసభ్యుఎ ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు పర్యటించనున్నారని వైకాపా నాయకులు ఆదివారం తెలిపారు. ఈ గడప గడప మూడవ రోజు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

## కూలిన పెంకుటిల్లు... తప్పిన ప్రమాదం.. ఆదుకుంటాం : మణిరాజు

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని వేంపాడు గ్రామంలో రెండు పెంకుటిళ్ల నేలమట్టమైయ్యాయి. గోడకూలిన సమయంలో ఇంటిలో ఎవ్వరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. ఈ విషయం వాలంటీరు అనిత ద్వారా సమాచారం అందుకున్న పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సర్పంచ్ ఏడిద నూకరత్నం, కార్యదర్శి ఎం.శ్రీనులు పరిశీలించారు.జరిగిన సంఘటనను అడిగి తెలుసుకుని బాధితులైన అల్లు అప్పారావు, చిన్నయ్యలకు ధైర్యం చెప్పారు. ఇండ్లు మంజూరుకు కృషి చేస్తామని మణిరాజు హామీ ఇచ్చారు. తక్షణమే ఈ విషయాన్ని తహశీల్దార్కు తెలియజేయమని విఆర్వో రమేష్కు తెలిపారు. ఏడిద సూర్యనారాయణ, పంచాయితీ వార్డు సభ్యులు ఉన్నారు.

## వాళ్లు అక్కా చెల్లెళ్లు... కాగితం కనిపిస్తే చిత్రాలు లేదా డ్రాయింగ్

### అబ్బురపరుస్తున్న చిత్రాలు



నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

వాళ్లిద్దరూ అక్కా చెల్లెళ్లు... చదువు వయస్సులో తేడా ఉంటాది. కాని వారిరువురు ఎక్కడైనా కాగితం కనిపిస్తే చాలు ఆ కాగితాన్ని వృద్ధా చేయకుండా చిత్ర విచిత్రాలుగా బొమ్మలు, పువ్వులు తయారు చేశారు. ఒక వేళ తెల్లకాగితం కనిపిస్తే ఆ కాగితంపై ఒక అందమైన రూపాన్ని చెక్కుతారు. ఆ అక్కా చెల్లెళ్లు నక్కపల్లి పట్టణంలోని కొత్తపేటకు చెందిన శ్రీశైలపు ఇంద్రావతి, అను వీరిద్దరిలో ఒకరు ఇంటర్ చదవగా, అను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. తండ్రి ఆకాష్ హెటిరోలో ఉద్యోగి. వీరిద్దరు తల్లిదండ్రులు పరమేశ్వరి, ఆకాష్ల మార్గంలో అబ్బుర పర్చే విధంగా కాగితంతో ఇంట్లోకి అందమైన పువ్వులు, బొమ్మలు తయారు చేసి వాటికి కాలుష్యానికి వ్యతిరేకంగా క్రెమికల్స్ వాడకుండా ప్లాస్టిక్ నిషేధమనే నినాదంతో రంగుల పౌడర్ను నీటిలో కలిపి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దుతారు. ఇది ఒక భాగమైతే తెల్లకాగితంపై మాస్క్ ధరించే చిత్రం, తండ్రి పిల్లలతో ఆడుకునే చిత్రాలు, ఇలా ఎన్నో అద్భుతమైన డ్రాయింగ్లతో ఇల్లునిండా నింపేస్తున్నారు. ఇంటికివచ్చిన వారు వాటిని చూసి ముక్కుమీద వ్రేళ్లు వేసుకుంటున్నారు. ఈ అక్కా చెల్లెళ్లతో ప్రభాతవార్త మాట్లాడగా ముఖ్యమంత్రి ప్లాస్టిక్ వాడవద్దని చెప్పినమాట స్ఫూర్తిగా తీసుకుని తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ డ్రాయింగ్ బొమ్మలు తయారు చేయడం చేస్తూ చదువుకుంటున్నామని, పాఠశాలలో ఈ డ్రాయింగ్లకు మొదటి బహుమతులు అందుకున్నామని తెలిపారు. కాగితం వృధా కాకూడదు అనేదే మా లక్ష్యం.. ఉపయోగిస్తే ఎన్నో విధాలుగా చేయవచ్చు అనే నినాదం... అన్నారు.

## మృతుని కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కును అందజేసిన పవన్కళ్యాణ్

గాజువాక, అక్టోబర్16, ప్రభాతవార్త

జనసేన క్రీయాశీలక సభ్యత్వం కలిగిన పెందుర్తి నియోజకవర్గం ఏడుమెట్ల మర్రిపాలెం గ్రామానికి చెందిన కుంచానూకరాజు ఇటీవల మరణించడంతో అతని భార్య కుంచా వెంకటలక్ష్మీకి ఆదివారం 5లక్షల రుపాయల చెక్కును జనసేన అధినేత పవన్కళ్యాణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వీర మహిళ గొన్నా రమాదేవి మాట్లాడుతూ తమ నాయకుడు అధికారంలో లేకపోయినా ఎంతో మందికి అండగా నిలిచారని ఇక అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తే మారుతుందని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన జనసైనికులను గాని, తమ నాయకుడు పవన్కళ్యాణ్ని గాని ఆపలేరని చెప్పారు. ఆయన వెనుక ఉన్న జనసమూహాన్ని చూసే ఇటువంటి నీచరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో స్దానిక నాయకులు దుల్ల రామునాయుడు తదితరులు ఉన్నారు.



## మన్య ప్రాంతాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించండి

**ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్రను కోరిన చింతపల్లి, కొయ్యూరు మండలాల ప్రజా ప్రతినిధులు**

చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్16 ప్రభాతవార్త



మన్యప్రాంత అభివృద్ధికి జిల్లా పరిషత్ నుండి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రను చింతపల్లి కొయ్యూరు ప్రజాప్రతి నిధులు వైకాపా నాయకులు విశాఖలోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమెతో మన్యప్రాంత సమస్యలపై చర్చించారు. మన్య ప్రాంతంలో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కారానికి జిల్లా పరిషత్ నుండి ప్రత్యేక నిధులు కేటాయించి మన్య ప్రాంత అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆమెను కలిసిన వారిలో చింతపల్లి, కొయ్యూరు జెడ్పీటీసీ సభ్యులు పోతురాజు బాలయ్య, వారా నూకరాజు, చింతపల్లి ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నాగూరు, షారోన్ బృందం సభ్యులు హేమంత్ కుమార్ ఆర్ సతీష్ (అర్జున్) పోస్టర్ల వసుపరి సోమరాజు, జ్యోతి రాజు, జాన్ విక్టర్, రాజు పాల్గొన్నారు.

## జిల్లా వినియోగదారుల హక్కుల కన్వీనర్‌గా దూనబోయిన రమణ

చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 16 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా వినియోగదారుల హక్కుల సంస్థ జిల్లా కన్వీనర్‌గా దూనబోయిన రమణను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీనివాస్ నాయుడు నియమించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ జిల్లా వినియోగదారుల హక్కుల సంస్థ కన్వీనర్‌గా నియమించినందుకు జాతీయ అధ్యక్షు, కార్యదర్శులు నవీన్ శర్మ, వికాస్ పాండే, రాష్ట్ర అధ్యక్షులు గొర్లె శ్రీ నివాస్ నాయుడులకు కృతజ్ఞతలు తెయజేస్తున్నానన్నారు. భవిష్యత్‌లో జిల్లా వినియోగదారులకు అధికారుల సహకారంతో వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తూ సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు.

## అల్లూరి మ్యూజియం నిర్మాణానికి కొలతలు

చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 16 ప్రభాతవార్త



క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం అల్లూరి మ్యూజియం నిర్మాణానికి గుత్తేదారుడు రాజు ఆదివారం కొలతలు చేపట్టారు. ఆగస్టు 22న, కేంద్ర పర్యాటకశాఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు జి కిషన్ రెడ్డి, అర్జున్ ముండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సభ నిర్వహించి అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతాన్ని పర్యాటక పరంగా అభివృద్ధి చేయడమేకాకుండా హామీ ఇచ్చిన నెల గడవకముందే పోలీస్‌స్టేషన్ ప్రాంతానికి కొలతలు చేపట్టారు. గుత్తేదారుడు రాజు మాట్లాడుతూ కొలతల నివేదికను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పంపనున్నామని, నిధులు మంజూరు కాగానే త్వరలోనే పనులు చేపడతామన్నారు.

## ఈక్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మాడుగుల అక్టోబర్ 16 ప్రభాతవార్త



మండలంలో ఇప్పుడు వరకు జరిగిన ఈ క్రాప్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి పరిశీలించారు. ఆదివారం ఉదయం మండలంలోని తాటిపర్తి పంచాయితీ కొత్తూరు పురం గ్రామంలో నేరుగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ క్రాప్ చేసిన సర్వే నెంబర్లు రైతు పేరు ఏ ఏ పంటలు నమోదు అయ్యాయి అన్నదానిపై పరిశీలించారు. అనంతరం ఎం.కోడూరు సాగరం గ్రామంలో కూడా రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం తాటిపర్తి వద్ద ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న జగనన్న స్మార్ట్ సిటీ లేఅవుట్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఎం.కోటపాడు గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న సచివాలయ భవనాన్ని పరిశీలించారు. జిల్లాలో ఇప్పుడు వరకు 90% ఈ క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తయిందని ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ పీవీ రత్నం ఇన్‌చార్జ్ ఎంపీడీవో మీనా కుమారి నర్సీపట్నం వ్యవసాయ సహాయ సంచాలకులు వి.మోహనరావు వ్యవసాయ అధికారి ఏ.నాగమణిదేవరావు మండల పరిషత్ జేఈ ఎస్ శ్రీనివాస రావు ఇరిగేషన్ భార్గవ్ కుమార్ గృహ నిర్మాణ శాఖ ఏఈ లెక్కల సత్యనారాయణ ఉద్యానవన శాఖ అధికారిని వి.భానుపులు లీలావతి విఆర్ఓ సిసి కె ఉమాశంకర్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు పివిఎల్ సతీష్ కుమార్ కోరుకొండ జగదీష్ డి.ప్రసాద్ వెంకటకోట తిరుమలదేవి సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలంటూ పారిశుద్ధ్య కార్మికుల వినతి

మాడుగుల అక్టోబర్ 16 ప్రభాతవార్త



పది నెలలుగా ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ జీతాలు ప్రతినెలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని 10 నెలలుగా బకాయి పడ్డ జీతాలు వెంటనే విడుదల చేయాలని మండలంలోని 29 గ్రామ పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి కి కోరారు. ఆదివారం మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు పారిశుధ్య కార్మికులు కలిసి మెమోరాండం అందజేశారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## గంజాయి విక్రయాలపై ఎస్ఈబి దాడి

**ఇద్దరు అరెస్ట్.. 6 కేజీల గంజాయి స్వాధీనం**

(ప్రభాతక్రైమ్) - (ప్రభాతవార్త)

గంజాయి విక్రయాలపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహించారు. గాజువాక మండలం, అగనంపూడిలో అక్షయ వాటర్ ప్లాంట్ వద్ద గాజువాక సెబ్ సిఐ వేసి గంజాయి విక్రయిస్తున్న బొమ్మిడి రాజు అనే నేరస్తుడ్ని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు దొరికిన నేరస్తుడు అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, గొమ్మెపల్లి గ్రామానికి చెందిన గెమ్మెల కామేశ్వరరావు నుంచి గంజాయి కొనుగోలు చేసుకొని చిన్న చిన్న ప్యాకెట్లో వేసి అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడని విచారణలో పేర్కొన్నారు. ఈ మేరకు గొమ్మెపల్లి గ్రామానికి చెందిన గంజాయి సరఫరా దారుడు గెమ్మెల కామేశ్వరరావుని కూడా అదుపులోకి తీసుకొన్నారు. నిందితుల నుండి 6 కేజీల గంజాయి, ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## పోర్టు స్టేడియం వద్ద వైసీపీ నిరసన

5వపేజీ తరువాయి

స్టేషన్‌కు తరలించి పూలతొట్టిపై వదిలేశారు. అయితే.. కొంతమంది జనసేన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో... జనవాణి కార్యక్రమం రద్దు కావడంతో అక్కడ పరిస్థితి సద్దుమణిగింది.

**ఉత్తరాంధ్ర ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనను అనుగుణంగా వికేంద్రీకరణకు మద్దతుగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విశాఖ గర్జన విజయవంతం కావడంతో జనసేన పార్టీకి చెందిన జన సైకోలు ఏమి చేయాలో తోచని పరిస్థితుల్లో మంత్రులపై దాడి చేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు ఆరోపించారు. ఆదివారం విశాఖ పోర్ట్ స్టేడియం వద్ద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాకను వ్యతిరేకిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీకి మద్దతుగా కెకె రాజు ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేసిన ఆయన మాట్లాడుతూ, విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి రాష్ట్ర మంత్రులకు, విశాఖ ఉత్తరాంధ్ర ప్రజలకు పవన్ కళ్యాణ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పోర్ట్ టౌన్ సమీపంలో జాతీయ రహదారి జంక్షన్లో మానవహారం నిర్వహించారు.

## 3 రాజధానులు మా విధానం.. 3 పెళ్ళిళ్ళు పవన్ విధానం

5వ పేజీ తరువాయి

చంద్రబాబు చేత చంద్రబాబు వల్ల చంద్రబాబుకోసం ఏర్పడిన పార్టీ జనసేన దీనికి బాబు సేన ని పేరు పెడితే బాగుంటుందని అమర్‌నాథ్ అన్నారు. బాబు ఇచ్చిన ప్యాకేజీలతో ఉత్తరాంధ్రపై గంజాయి ముద్ర ఉత్తరాంధ్రాకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని మంత్రుల్ని ఈనాడు పత్రిక టార్గెట్ చేయడం ఉత్తరాంధ్రలో ప్రైవేటు వ్యక్తుల భూముల వ్యవహారాన్ని ప్రభుత్వం మీద నెట్టడానికి టీడీపీ, దాని మీడియా దానితోపాటు జనసేన ఇతర పార్టీలు ప్రయత్నం చేయడం ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగింది. ప్రత్యేకించి స్పీకర్ తమ్మినేని సీతారాం మీద మంత్రి ధర్మాన మీద, నామీద, టీడీపీ వ్యక్తిగతంగా దాడి చేసి వ్యక్తిత్వ వాహనానికి దిగారు. చివరికి ప్రాంతం మీద కూడా చెడు ముద్ర వేసి దీన్ని ఒక గంజాయి సాగు ప్రాంతంగా మాట్లాడటానికి కూడా పవన్‌కళ్యాణ్ రెడీ అయ్యాడు కారణం ఏమిటి ప్యాకేజీ మూడు రోజుల ప్యాకేజీ డైవర్ట్ చేయడానికి ప్యాకేజీ చంద్రబాబు నాయుడుతో కుదుర్చుకున్న ప్యాకేజీ ఇదంతా ఎందుకు జరుగుతోందంటే... ఇంత ఉద్ధతంగా ఉత్తరాంధ్ర ఉద్యమం డీసెంట్రలైజేషన్‌కు మద్దతుగా వారి ఆత్మాభిమాన పోరాటంగా జరగడం ఎట్టిపరిస్థితిలో చంద్రబాబుకు రామోజీకి ఎల్లో మీడియాకు నచ్చటం లేదు. వారు కోరుకున్న వారు కలలుగన్న ప్రాంతంలో మాత్రమే వారు కోరుకున్న ప్రాంతంలో మాత్రమే.. అది కూడా వారు కోరుకున్న భూముల్లో మాత్రమే ఉండాలన్నది వారి తంత్రం కుతంత్రం రాజు మారినప్పుడల్లా రాజధాని మారటాన్ని పవన్‌కళ్యాణ్ అనుమతించడం మరి రాష్ట్ర విభజన జరుగుతుంటే ఎక్కడ దాక్కున్నాడు, ఎవరికి మద్దతు ఇచ్చాడు, తెలంగాణ ఏర్పడాలని ఎందుకు కోరుకున్నాడు. ఇంతకన్నా ఎప్పుడైనా సామాజిక న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. కులాలు మేలు కోసం పెట్టిన కార్పొరేషన్ల వల్ల మేలు జరగలేదని పవన్‌కళ్యాణ్ మాట్లాడాడు కులాలకు ఇంతకంటే ఎక్కువగా ఏ ప్రభుత్వంలో అయినా సామాజిక న్యాయం జరిగిందా దాదాపు 1.8 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో మూడున్నరేళ్ళలోనే వేసి ఈ సమాజిక వర్గాలుకు మేలు చేశాం ఇలాంటివి పసుపు కళ్ళజోడు పెట్టుకుని ఎన్టీఆర్ భవన్ స్క్రిప్టుతో మాట్లాడితే పవన్ కు కనిపించవు డ్వాక్రా గ్రూపుల్లో దాదాపు 1కోటి మందికి మేలు చేస్తూ రూ. 25.517 కోట్లు వారికి ఇప్పటికే 2 విడతలు చెల్లించిన ప్రభుత్వం గురించి ఒక్క మాట మాట్లాడరు. 13 జిల్లాలు 26 జిల్లాలు కావటం వికేంద్రీకరణ కాదా అన్ని కులాలకూ ప్రధానంగా ఎసీ స్, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇస్తూ ఆలయ బోర్డుల్లో నామినేటెడ్ పదవుల్లో సగం వారికి అందులోనూ సగం మహిళలకు కేటాయించడం సామాజిక న్యాయం కాదా రెవెన్యూ డివిజన్లు పెరగడం సామాజిక న్యాయం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు పెరగడం పవన్‌కళ్యాణ్ పెరగటం సామాజిక న్యాయం అవుతుందా అని ఆ నలుగురు వారి బినామీలు కొందరు ఇదే బడ్జెట్‌ను తినేయటం సామాజిక న్యాయం అవుతుందా పోలీసులు శాంతి భద్రతలు కాపాడటం తప్పా రాళ్ళు వేయించి కర్రలతో దాడి చేయించి సిగ్గు లేకుండా మాట్లాడటం పీకే మార్కు శాంతి భద్రత అవుతుందా, తుపాకీ చేతిలో పట్టుకుని రోడ్ల మీదకు వెళ్ళిన అసాంఘిక వ్యక్తికి శక్తికి రాజకీయ పార్టీ పెట్టే నైతిక అర్హత వుందా అని జనసేన అని పేరు పెట్టుకున్నాడు సేన, సైన్యం...ఏమిటి ఈ భావజాలం

**యాంటీ సోషల్ ఎలిమెంట్**

మంత్రులపై రాళ్ళు వేసిన వారిని అరెస్టు చేస్తే తప్పా పవన్‌కళ్యాణ్ మద్దతు మీడియా ఎల్లో మీడియా బాబు మీడియా...ఎం చెపి ంది జనసేన వారే దాడి చేశారని చెపి ంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుండాలు అంటారు ఎవరైనా పవన్‌కళ్యాణ్ పై దాడి చేశారా, లేదా ఒకపక్క బీజేపీతో కాపురం చేస్తూ వారు అమ్మేస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ , బాబు తన పార్టనర్‌గా ఉండి అమ్మేసిన ప్రత్యేక హోదా విశాఖ రైల్వే జోన్...ఇవన్నీ ఈరోజున పవన్‌కళ్యాణ్ కు గుర్తుకు వచ్చాయి..క్రిమినల్స్ రాజకీయాల్లో ఉండకూడదు అన్నది కరెక్టు తుపాకీతో కాల్చాలన్న కోరికా ఉన్నవాడిని ప్రతి ప్రెస్‌మీట్‌లోనూ బెదరించేవాడిని సోషల్ ఎలిమెంట్ అంటారా యాంటీ సోషల్ ఎలిమెంట్ అంటారా జనసేన కార్యకర్తలు హత్యాయత్నం చేసిన విషయాన్ని ఎల్లో మీడియానే నిన్న వీరగాథ అన్నట్లు చూపింది. అది నిజం అయినప్పుడు ...307 సెక్షన్ కింద పోలీసులు కేసులు పెట్టకపోతే శాలువాలు కప్పి సన్మానాలు చేస్తారా అని ఎద్దేవా చేశారు. 2నెలల కిందట వాణి మొదలుపట్టి 3నెలల కిందట టికెట్ బుక్ చేసుకున్నావా అని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ విజ్ఞత కలిగిన నాయకుడే అయిఉంటే శనివారం ఎయిర్‌పోర్టులో జరిగిన ఘటనకు తమ కార్యకర్తలు నాయకులు బాధ్యులు అని హుందాగా ఒప్పుకునే వారు పవన్ కు ఆ హుందాతనం లేకకపోగా, ఆ దాడులు తమకు తామే చేయించుకున్నామని మాపై ఆరోపణలు చేయడం శోచనీయం పవన్ దత్త తండ్రి చంద్రబాబు కూడా ఎయిర్ పోర్టులో జరిగిన ఘటనను ఖండించాల్సింది పోయి...దాడికి పాల్పడిన వారిపై కేసులు పెట్టడాన్ని తప్పుపట్టడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం తాను విశాఖ పర్యటన కార్యక్రమాన్ని మూడు నెలల కిందటే ఖరారు చేసుకున్నానని పవన్‌కళ్యాణ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**పవన్‌కళ్యాణ్ రాజకీయ ఉగ్రవాది:**

విశాఖ గర్జన కార్యక్రమాన్ని పక్కదోవ పట్టించేందుకు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు తూట్లు పొడిచేందుకే పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన పెట్టుకున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలపై తమ పార్టీ సైకోలను ఉసిగొలిపిన పవన్ ఒక రాజకీయ ఉగ్రవాది అభివర్ణించారు.తనవెంట వచ్చే వారంతా తనకు ఓట్లు వేస్తారని భ్రమలో పవన్‌కళ్యాణ్ ఉన్నారని సెలబ్రిటీలను చూసేందుకు వచ్చిన వారంతా ఓట్లేస్తే ఈపాటికి ఎంతో మంది సినిమా నటులు దేశాన్ని రాష్ట్రాన్ని పాలించే వారు.

**పవన్ కళ్యాణ్ ది మూడు పెళ్లిళ్ల విధానం:-**

పెళ్లి చేసుకున్న చోటల్లా రాజధాని పెట్టమంటారా అని పవన్ మాట్లాడటం సిగ్గు చేటు మాది మూడు రాజధానుల విధానం పెళ్లి చేసుకున్న చోటల్లా రాజధాని పెట్టమంటారా అని పవన్ మాట్లాడటం సిగ్గు చేటు మాది మూడు రాజధానుల విధానం పవన్ కళ్యాణ్ ది మూడు పెళ్ళిళ్ల (ఇప్పటికి) విధానం పవన్‌కు సంస్కృతి సంప్రదాయాలు తెలియవు ఆయన విశాఖలో ఉన్నంతవరకు అమ్మాయిలు రోడ్లమీదకు రావద్దు, ఒకవిధంగా ఆలోచిస్తే పవన్ ప్రతి ఒక్కరినీ మూడు పెళ్లిళ్ళు చేసుకోవాలని సలహా ఇస్తాడేమో పవన్‌కళ్యాణ్ వంటి ఉగ్రవాదులకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదు అని అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

## విశాఖలో టెన్షన్... టెన్షన్

5వపేజీ తరువాయి

దాడికిప్రయత్నించారని ఆమె సహాయకుడు దిలీప్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎయిర్పోర్ట్ పీఎస్‌లో కేసు నమోదు చేశారు. లోహపు మూత తగిలి తన తలకు గాయమైనదని ఫిర్యాదులో పేర్కొన్నారు. 300 మంది జనసేన కార్యకర్తలు దాడికి పాల్పడినట్టు ఫిర్యాదులో ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను, వాహనాలను ధ్వంసం చేశారని ఎయిర్పోర్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ నాగేశ్వరావు ఫిర్యాదు మేరకు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులకు సంభందించి 28 జనసేన నాయకులు తమ్మారెడ్డి శివ శంకర్, బొలిశెట్టి సత్యనారాయణ, కోనా తాతారావు, సుందరపు విజయకుమార్, పంచకర్ల సందీప్, కొల్లూరి రూపా, బొడ్డేపల్లి రఘు, పీతల మూర్తి యాదవ్, పివిఎస్ఎస్ఎన్ రాజు, పంధారి వెంకట్, లంకా త్రినాద్, బంటు రవి, తాతల్, వీరేందర్, అంగటి శ్రావణ్ కుమార్, గరకిన రవి, కదవాక్ తరుణ్ కుమార్, చిట్టిపల్లి శ్రీను, బొగ్గి శ్రీనివాస్ పట్నాయక్, తోటకూర మంగ, రాయపురెడ్డి కృష్ణ, గట్టా రామారావు, గుమ్మడి శ్రీరామ్, దాసరి వెంకట సత్య అచ్యుతరావు, రొబ్బ మహేష్, గుండెం రాంబాబు, మంచల శివ, బొగ్గు శ్రీను, రౌత్ ప్రసాద్‌తో పాటు మరో 38 మందిపై కేసులు నమోదు చేశారు. వారందరినీ అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారందరిని వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరపరిచి రిమాండ్‌క తరలించనున్నట్టు తెలుస్తుంది.

**జనసేన నాయకులపై చట్ట ప్రకారమే చర్యలు: నగర పోలీసులు**

జన సేన నాయకులపై చట్ట ప్రకారమే చర్యలు తీసుకున్నామని విశాఖ నగర పోలీసులు ప్రకటనలో తెలిపారు. 200 నుంచి 300 మంది వరకు జనసేన నేతుల శనివారం ఎయిర్‌పోర్ట్ వద్ద గుమిగూడారని, మంత్రి రోజాతో పాటు వైఎస్సార్ పార్టీ నాయకులపై అనుచితత వ్యాఖ్యలు చేసినట్టు తెలిపారు. బారులుగా గుమిగూడిరాళ్లతో, పార్టీ జెండా కర్రలతో, పదునైన ఇనుప వస్తువులతో చంపాలనే ఉద్దేశంతో దాడి చేసిబలమైన గాయాలే చేసినట్టు తెలిపారు.. బారులుగా గుమిగూడి రాళ్లతో, పార్టీ జెండా కర్రలతో, పదునైన ఇనుప వస్తువులతో చంపాలనే ఉద్దేశంతో దాడి చేసి బలమైన గాయాలు చేసినట్టు స్పష్టం చేశారు. ప్రజాశాంతికి భంగం వాట్లిడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం కూడా జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలల్లో సెక్షన్ 30 మంది వరకు ప్రయాణికులు నిర్ణీత సమయంలో ఎయిర్ పోర్ట్‌కు చేరుకోలేక విమానాలు మిస్ చేసుకున్నారని తెలిపారు. బాధ్యులైన జనసేన నయాకులూ కార్యకర్లతపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకొన్నట్టు పేర్కొన్నారు.

**పోలీసుల దిగ్బంధంలో నోవాటెల్...**

నోవాటెల్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బస చేసిన ఫ్లోర్లో శనివారం అర్ధరాత్రి పోలీసులు తఖీకీలు నిర్వహించారు. ఎయిర్పోర్ట్ దాడి ఘటనలో బాధ్యులైన జనసేన నాయకులను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివారం కూడా నోవాటెల్ హోటల్ చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు. హోటల్‌కి 100 మీటర్ల పరిధిలో జనసంచారం లేకుండా పోలీసులు పహారా కాశారు.

**పవన్ కళ్యాణ్‌కు నోటీసులు...**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. పవన్ కళ్యాణ్ మీడియా సమావేశం నిర్వహిస్తుండగా ఈస్ట్ ఏసిపి హర్షిత చంద్ర పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి నోటీసులు ఇచ్చారు. నగరంలోని సెక్షన్ 30 అమల్లో ఉన్నప్పుడు జనసేన ర్యాలీ నిర్వహించినందుకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## టీడీపీ, జనసేన పార్టీలు మనకు అవసరమా ?

5వపేజీ తరువాయి

ఆకాంక్షను చాటారన్నారు. విశాఖ పరిపాలనా రాజధానిగా ఎవరైతే వద్దంటున్నారో వారికి గర్జన సభ ఒక కనువిప్పు కావాలన్నారు. విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి రాష్ట్రంలోని కొందరు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఓవైపు గర్జన కార్యక్రమం జరుగుతుంటే మరోవైపు పరిపాలనా రాజధాని ఇక్కడ వద్దంటూ టీడీపీ రౌండ్ టేబుల్ సమావేశం విశాఖలో పెట్టిందన్నారు. అలాంటి పార్టీ మనకు అవసరమా అనే విషయాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు ఆలోచించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఇదేనా ? ఏముఖం పెట్టుకుని విశాఖలో రాజధాని వద్దని చెబుతారు ? ఉత్తరాంధ్రను ఏం చేద్దామనుకుంటున్నారని నిలదీశారు. విశాఖను పరిపాలనా రాజధాని పచేయడం ఒక ఆవశ్యకత అన్నారు. అమ్మపెట్టా పెట్టదు.. అడుక్కు తిననివ్వదనే సామెతలాగా ఉత్తరాంధ్ర ప్రాంత టీడీపీ నాయకులు తయారయ్యారన్నారు. టీడీపీకి వత్తాసుపలుకుతున్న పవన్ కళ్యాణ్ పార్టీకి ఒక సంస్కృతి, విధానం ఉన్నాయా అని ప్రశ్నించారు. అసలు జనసేన ఒక పార్టీయే కాదన్నారు. ఒక సెలబ్రెటీకి సంబంధించిన సంస్థ కాబట్టి చిల్లరగాళ్ళు ఉంటారన్నారు. జనసేనకుపార్టీకి ఉండాల్సిన లక్షణాలు లేవన్నారు. మంత్రులపై జనసేన మద్దతు దారులు జరిపిన దాడిని ఖండించాల్సిన చంద్రబాబు దానికి మద్దతుగా వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి బొత్స మండిపడ్డారు. జనసేన పార్టీకి దశ దిశ లేదన్నారు. విశాఖ రాజధాని కావాలని లక్షల మంది రోడ్ల మీదకు వచ్చి తమ ఆకాంక్ష తెలుపుతుంటే మీరు ఏముఖం పెట్టుకుని మాట్లాడతారని ప్రశ్నించారు. మంత్రులపై జరిగిన దాడి ఘటనలో పోలీసుల వైఫల్యం కూడా ఉందని మంత్రి బొత్స వ్యాఖ్యానించారు. పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఉత్తరాంధ్ర టీడీపీ నేతలుఏ బుద్ధి తెచ్చుకోవాలని మంత్రి బొత్స హితవుపలికారు. ఉత్తరాంధ్రకు టీడీపీ చేసిందేమీ లేదన్నారు. రాజధాని వద్దంటూ టీడీపీ శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం సబబు కాదని అలాంటి పార్టీ మనకు అవసరమా అని ప్రశ్నించారు. సాంకేతికపరమైన అంశాలపై ప్రతిపక్షాలు కోర్టులు వెళ్ళి అభివృద్ధిని అడ్డుకుంటోందని బొత్స మండిపడ్డారు. విశాఖ పరిపాలనా రాజధానిగా అడ్డుకునే వాళ్ళంతా ఈప్రాంతానికి శత్రువులే, వారంతా చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. రాష్ట్ర భారీ పరిశ్రమలశాఖామంత్రి గుడివాడ అమన్నాథ్ మాట్లాడుతూ రానున్న కాలంలో జేఏసీ నేతృత్వంలో వికేంద్రీకరణ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని స్పష్టం చేశారు. రాజు మారినప్పుడల్లా రాజధానులు మారవని, ఒక రాజు తప్పు చేస్తే ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తర్వాత అధికారంలోకి వచ్చిన రాజు మార్చుతాడని వ్యాఖ్యానించారు. అనంతరం ఉత్తరాంధ్ర జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ లజపతిరాయ్ మాట్లాడుతూ ఎవరి అభివృద్ధికి తాము ఆటంకం కాదని, మా ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవద్దన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు భావి, భవిష్యత్ తరాల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా తమకు సహకరించాలని కోరారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం

అగనంపూడి ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు పవన్ కళ్యాణ్ వీరభవాని గత సంవత్సరం క్రింద యాక్సిడెంట్లు చని పోయాడు. జన సేన సభ్యత్వం ఉండడం వలన తనకు బీమా వర్తించింది. వార్డు ఇంచార్జి సోమశేఖర్ పెద్దల దృష్టికి తీసుకవెళ్లడం తో నేడు పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటన భాగంగా మోటూరు గోవిందరావు కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ చేతులమీదుగా ఐదు లక్షల రూపాయలు అందించడం జరిగింది ఈకార్యక్రమంలో బాధితుడు అన్నయ్య చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు మోటూరు వెంకటరమణ సోమశేఖర్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో చెక్కును అందజేశారు.

## 18న మినీ జాబ్ మేళా

నర్సీపట్నం, అక్టోబరు 16, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయ్మెంట్ ఆఫీస్ మరియు సీడాప్ సంస్థలు సంయుక్తంగా ఈ నెల 18న మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నారు. విశాఖ ప్రభుత్వ డిగ్రీ బాలికల కళాశాలలో ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఇంటర్, ఎనీ డిగ్రీలో ఉత్తీర్ణత అయిన యువతి, యువకులు అలాగే ఐటీఐ ఫిట్టర్, డిప్లమా మెకానికల్ ఉత్తీర్ణత అయిన యువకులు ఈ బాజ్‌మేళాకు హాజరుకావాలన్నారు. గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంట ర్వ్యూల చసి ఎంపిక అయిన యువతీ యువకుల వివరాలను అదే రోజు వెల్లడిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9959377669 నెంబర్లలో సంప్రదించాలని కృష్ణ చైతన్య తెలిపారు.

## టిడిపి ప్రొఫెషనల్‌వింగ్ అధ్యక్షుడుగా జెవిరమణ



కొయ్యూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అరకుపార్లమెంటు టిడిపి ప్రొఫెషనల్ విభాగ అధ్యక్షుడుగా మండలానికి చెందిన జెవిరమణ నియ మితులైనట్టు ఆపార్టీ వర్గాలు ఒకప్రకటనలో తెలి పాయి. పార్లమెంట్ స్థాయి టిడిపి ప్రొఫెషనల్‌వింగ్ అధ్యక్షుడుగా ఎంపికైన జెవిరమణ నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతమవ్వాలని కోరుకుంటూ అతనికి టిఎన్‌టియుసి పాడేరునియోజకవర్గ అధ్యక్షులు అనిశెట్టిచిరంజీవి, టిఎన్‌టియుసి అధికారప్రతినిధి కాకూరి చంద్రరావు, టిడిపిసీనియర్‌నాయకులు దుచ్చరిచిట్టిబాబు, లోతాభీమరాజు, ఎస్‌కెబిఖాన్, పాంగిరాజు బాబు, ఐటిడిపి మండల అధ్యక్షులు కురుజు శ్రీనుబాబు తదితరులు ఒకప్రకటనలో తెలియజేశారు.

## డ్రామాలతో ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న జగన్

**వైసిపి నేతల విశాఖపట్నం గర్జనసభ అట్టర్‌ప్లాప్ -జనసేన అధినేతపై కేసు అన్యాయం : మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు**



నర్సీపట్నం, అక్టోబర్16, ప్రభాతవార్త

రోజుకో డ్రామా ఆడుతూ ప్రజలను తప్పుదోపట్టిం చడం, ప్రజల సానుభూతి పొందాలని చూడటం సిఎం జగన్‌కు కొత్తేమీకాదని, విశాఖలో వైసిపిమంత్రులపై జరి గినదాడి కూడా వైసిపి కొత్తడ్రామా కావచ్చునని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎద్దేవాచేశారు. ఆదివారం స్థానిక విలేకరులకు పంపించిన ఒక వీడియోసందేశంలో ఆయని లా అన్నారు. కోడికత్తి, ప్రత్యేకహోదా, మూడు రాజధా నులు ఇలా అన్నీ డ్రామాలేనన్నారు. ఇప్పుడు వైసిపిమంత్రులపై దాడి కొత్తడ్రామా అన్నారు. గర్జన పూర్తిగా అట్టర్‌ప్లాప్ అయ్యిందన్నారు. 2లక్షల జనం వస్తారని వైసిపి మంత్రులు ప్రగల్బాలు పలికారని, డ్రాక్రా మహిళలను, పాలడైరీరైతులను, విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తే వచ్చినజనం కేవలం 25 వేలమందిమాత్రమేనని అన్నారు. మూడు రాజధానులపై ఉత్తరాంధ్రలో ఏ ఒక్కరికి విశ్వాసంలేదని, అందరూ అమరావతినే కోరుకుంటున్నారని, విశాఖపట్నం దేశంలో రెండో ఆర్థికరాజధాని అన్నారు. అటువంటి విశాఖపట్నంలో భూములను కబ్జాచేసిన విజయ సాయిరెడ్డి, ఇతర వైసిపినేతలు విశాఖ ప్రజలను రాజధానులపేరిట మభ్యపెడుతున్నారన్నారు. అంతే గాకుండా నగరప్రజలకు కంటిమీద కును కులేకుండా చేస్తూ ప్రశాంత విశాఖను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అమరావతే రాజధానిగా అప్పుడు అంగీకరించిన జగన్ ఇప్పుడు మాటతప్పి, మడమ తిప్పారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై హత్యాయత్నకేసు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమ న్నారు. టిడిపితరపున పవన్‌కు అండగా ఉంటామన్నారు. ప్రతీఒక్కరూ వైసిపిచర్యలను ఖండించాలని అయ్యన్నపాత్రుడు కోరారు.

## సామాన్యప్రజలపై వైసిపిప్రభుత్వం 'బాదుడేబాదుడు'



**జగన్‌ను గద్దెదించాలన్న మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి**

కొయ్యూరు, అక్టోబర్16, ప్రభాతవార్త

నిత్యావసరధరలు, విద్యుత్,ఆర్టీసిఛార్జీలుతో సామాన్య ప్రజలపై వైసిపి ప్రభుత్వం 'బాదుడే బాదుడు' చేస్తుందని పా డేరు మాజీఎమ్మెల్యే, టిడి పినియోజకవర్గ ఇన్ ఛార్జి గిడ్డి ఈశ్వరి ఎద్దేవా చేసారు. ఆదివారం మండలంలోని కొమ్మిక, కర్నిక పాలెం, బొర్రంపేట, కంఠారం గ్రామాల్లో టిడిపినేతలు బాదుడేబాదుడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరికి స్థానికప్రజలు బ్రహ్మరథంపట్టారు. ఆమె మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ముద్దులు పెట్టిన జగన్, దగ్గెనెక్కాకమాత్రం ప్రజలను గుద్దులు గుద్దుతున్నాడన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుటుంపడిం దన్నారు. ఎక్కడచూసినా గోతుల రోడ్లే దర్శన మిస్తున్నాయన్నారు. మూడు రాజధానులంతా వట్టి బూటకమన్నారు. వైసిపిని ఇంటికి సాగ నంపాలని ఆమె కోరారు. మండలటిడిపినేతలు గొలిసింగి సత్యనారాయణ, తోట దొరబాబు, ఉల్లివెంకటేశ్వర్లు, కొర్రు రామమూర్తి, కురుజుశ్రీనుబాబు, సాంబశివరావు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం పాల్గొన్నారు.

## జనసైనికుడికి అధ్యక్షుడు పవన్ అర్థిక సాయం

గొలుగొండ అక్టోబర 16, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా గొలు గొండ మండలం పాల కృష్ణదేవిపేట గ్రామానికి చెందిన జనసేనా కార్యకర్త అనిశెట్టి శివ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విశాఖ పర్యటల కు వచ్చిన జనసేనా పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ 5 లక్షల అండగా నిలిచి అర్థిక సహాయంను శివ తల్లిదం డ్రులకు చెక్కగా అందించారు. రాష్ట్రంలో ఏఒక్క కార్యకర్త అంధైర్యపడవద్దని మీకు నేనున్నాను అంటూ భరోసా కల్పించారు. బెదిరిపులకు బయపడవద్దని అవేశపూరిత నిర్ణయాలతో కుటుంబాలకు దూరంకావ ద్దన్నారు. శివ దురదృష్టసాస్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం భాదా కమన్నారు. సైనికుల్లా మందకు సాగండి పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నర్సీ పట్నం నియెజకవర్గ సమన్వయకర్త రాజాన సూర్యచంద్ర,జనసేనా నాయుకులు రేగుబల్ల సాంబశివ, ముఖ్యనాయకులు పాల్గోన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్రగాయలు



పాయకరావుపేట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ మసీదు వెనుక ఉన్న ముస్లిం వీదిలో గ్యాస్ సిలిండర్ ప్రేలిన సంఘటనలో సోదరులైన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గతరోజు రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సోదరులు లక్కరాజు సూర్య వంశీకృష్ణ(24) లక్కరాజు దుర్గావిష్ణుతేజ(34) అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో గ్యాస్‌లీకైన వాసన గమనించారు. ఆసమయంలో చీకటిగాఉండటంతో గ్యాస్ సిలిండర్ ఉన్న గదిలో లైట్ స్విచ్ వేసారు. అప్పటికే లీకైఉన్న గ్యాస్ సిలిండర్ వీరు లైట్ స్విచ్ ఆన్‌చేయడంతో భారీ విస్పోటనంతో ప్రేలిపోవడంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషమ పరిస్థితిలో ఉన్న వీరిద్దరినీ అక్కడ నుండి కాకినాడ వైద్యాసుపత్రికి తరలించారు.

## విశాఖ పోలీసులు తీరు దారుణం

5వపేజీ తరువాయి

చూస్తుంటే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాల్సింది పోయి మమ్మల్ని కార్యక్రమం ఆపేయాలనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎయిర్‌పోర్టులో కనీస బందోబస్తులేదని, దారి మధ్యలో ఓ ఐపిఎస్ వచ్చి వాహనంలో కూర్చుడిపోయి వెంటనే హోటల్‌కు వెళ్లిపోవాలని చెబుతున్నారని, తన తండ్రి కానిస్టేబుల్ అని, తనకు పోలీసు శాఖ అంటే ఎనలేని గౌరవం వుందని, అయినా తన కార్యక్రమం ముగిసేంత వరకు విశ్రమించేది లేదన్నారు. శనివారం తన పర్యటన ప్రారంభమైనప్పటి నుంచి అర్ధరాత్రి వరకు దారణంగా వ్యవహరించారని ఆరోపించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు 100 మందిని అన్యాయంగా హత్యాయత్నం కేసులు పెట్టారని, వారిని విడిచిపెట్టేంత వరకు తాను విశాఖను వదిలేసి వెళ్లేది లేదన్నారు. ఆదివారం తెల్లవారు జామున ముగ్గురు పోలీసు అధికారుల బృందం నోవాటెల్ హోటల్‌కు వచ్చి తనను కార్యక్రమాలన్నీ నిలిపివేయాలని అడిగారని, ఎందుకు ఆపేయాలని ప్రశ్నించారు. తమ వారిని చాలామంది అరెస్టు చేస్తున్నట్టు జనసేన పార్టీ నేతలు మెసేజీలు పెట్టారని, అయినా తాను మౌనంగానే వున్నానని పేర్కొన్నారు.

**మా వాళ్ళను విడిచిపెట్టేంత వరకు ఇక్కడ నుంచి వెళ్ళను**

జనసేన కార్యకర్తలు, నేతల్ని విశాఖ పోలీసులు విడిచి పెట్టేంత వరకు తాను విశాఖను వీడి వెళ్లేది లేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టంచేశారు. తాను మూడు రోజుల పర్యటన నిమిత్తం విశాఖ వస్తే హత్యాయత్నం అంటూ తమ వాళ్ళను పోలీసులు అరెస్టు చేయడం దారణమని పేర్కొన్నారు. తన పక్కన వున్న వాళ్ళు, జనవాణి కార్యక్రమ నిర్వాహకులు, తన మీడియా సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చే వాళ్ళపై పోలీసులు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదివారం ఓ హోటల్‌లో ఆయన మాట్లాడారు. తాను ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల సమస్యల పరిష్కరిం చేందుకు విశాఖ వచ్చానని, పార్టీ బలోపేతం కోసం సమావేశాలు పెట్టుకునేందుకు మూడు నెలల క్రితమే అన్ని అనుమతులు తీసుకున్నామని, అయినా అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వంద మంది వరకు తమ వాళ్ళను అరెస్టు చేశారని, వాళ్ళందర్నీ బేషరతుగా విడిచి పెట్టాలని పవన్ డిమాండ్ చేశారు.

## పేద ప్రజల గుండె చప్పుడు తెలిసిన ప్రభుత్వం మాది

5వపేజీ తరువాయి

అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీ సీతారాములు, శ్రీ అభయ అంజనేయ స్వామి మరమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించారు. ఉపముఖ్యమంత్రి స్థాయిలో గ్రామానికి వస్తున్న సందర్భంలో నాగయ్యపేటలోని గ్రామస్థులు మంత్రికి ఘన స్వాగతం పలికి గడపగడప హారతలు పట్టారు. అభివృద్ధి కి నిధులు మంజూరు గ్రామానికి తమ మంత్రి అయిన తరువాత ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధితో 65 లక్షల రూపాయలు ఇచ్చామని ప్రతి ఇంటికి తాగు నీటి కుళాయిలు ఏర్పాటు చేశామని మరిన్నీ అభివృద్ధి పనుల కోసం మరో 20లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని మంత్రి గ్రామస్తులకు వివరించారు.

**సమస్యల పరిష్కారం :**

ప్రతి ఇంటికి వెళ్ళి 390లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారిని పలకరించారు పథకాల లబ్ధి మొత్తాన్ని అంకెలతో సహా ప్రజలకు అర్థవంతంగా వివరించారు. ఒక్కరిని విమర్శించయకుండా ప్రతి గడపతాలూక వ్యక్తుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో సిసి రోడ్డు డ్రైనేజ్ విద్యుత్, మంచి నీటి సమస్యలను గుర్తించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థుల పరామర్శ గ్రామ పర్యటనలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులను మంత్రి వారి వారి ఇంటికి వెళ్ళి వారికి మనో ధర్మాన్ని కలిపించారు. దీనావస్థలో ఉన్నవ అవ్వకు ఆర్థికంగా మంత్రి సమాయం చేసి తన ఔనత్యాన్ని చాటుకున్నారు. **నాడు-నేడు** : దేవరాపల్లి నాగయ్యపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మన బడి నాడు-నేడు ఫేజ్-1 లో భాగంగా 18.42 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌలభ్యాలను ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి జెడ్పిటీసి సత్యం, బూరె బాబురావు, ఎంపిడిఓ పలువురు ప్రజాప్రతినిధులు మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

17-10Pg6exHMNWJQE:Layout 1 10/17/22 1:05 AM Page 1



# పరిపాలన వికేంద్రీకరణతో ఉత్తరాంధ్ర అభివృద్ధి - వక్తల పిలుపు

**బొబ్బిలి:అక్టోబర్ 16ప్రభాతవార్త:** పరిపాలన వికేంద్రీకరనే ఉత్తరాంధ్రా అభివృద్ధి అని వ్యక్తలు ముక్త కంఠంతో పిలుపు నిచ్చారు. ఆదివారం బొబ్బిలి పట్టణంలో కళాభారతి ఆడిటోరియంలో నియోజక వర్గ స్థాయి విశాఖ పరిపాలన రాజధానిగా చేయాలనిమున్సిపల్ చైర్మన్ సావువెంకట మురళీకృష్ణరావు అద్యక్షతన చర్చావేధిక నిర్వహించారు. దీనికి అన్నిపార్టీలు, అన్నివర్గాలకు చెందిన వ్యక్తలను ఆవ్వానించారు.వీటికి ముఖ్యఅధిగా బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకటచిన అప్పలనాయుడు విచ్చేసారు.దానిలో వ్యక్తలు మాట్లాడూ ఉత్తరాంధ్రా ఎంతకాలం అభివృద్ధి చెంద కుండా ఉండాలని ప్రశ్నించారు.హైదరాబాద్ రాజధానిగా ఉన్నపుడు, అన్నిజిల్లా అభివృద్ధి చెందాయి. ఉత్తరాంధ్రా సరైన పరిశ్రమలు రాలేదని ఆవేధన చెందారు, ఇక్కడ ఉన్నవారు అంతా సౌమ్యులు పేదవారు విజయవాడ పరిసరప్రాంతాలలాగ అభివృద్ది చెందలేదని అన్నారు. వెనుక బడిన జిల్లాలకు గతంలో ఏ ప్రభుత్వం అభివృద్ది చేయలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆలోచనతో ఒక్క అమరావతే అభివృద్ది చేయాలంటే వేలకోట్లు డబ్బు ఖర్చు అవుతుంది .అదే విశాఖ రాజధాని చేస్తే కొద్ది ఖర్చుతో పరిపాలన రాజధానిగా తీర్చిదిద్దవచ్చుని ఎమ్మెల్యే అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానికి 30వేల ఎకరాలు నిర్మాణంకు ఖర్చు1వెయ్యి.90వేలకోట్లు ఖర్చు అవుతుందని 5సంవత్సారాలలో తాక్కిలిక రాజధానిపేరుతో 5వేల 6వంద 74 కోట్లు ఖర్చు చేసారని 2వేల 500 కోట్లు భకాయులు ఉంచారని అన్నారు. విశాఖ రాజధానికి ఉత్తరా ంధ్రా నాయకులు అంతకట్టుబడి ఉన్నామని అన్నారు. విశాఖ రాజధానికి అన్నివిధాల సహజవనరులు ఉన్న ప్రదేశమని విమానాశ్రమం , సహజవాడరేవు, అన్ని రాష్ట్రాలకు కలుపుకొని ఉన్న రోడ్డు మార్గ ం అన్నిటికి మించి ప్రభుత్వ భూలు కలిగిన ప్రాంతం తక్కువ ఖర్చుతో తొందరగా ఎక్కువ అభివృద్ది చెందుతుందని అన్నారు.

అదేజరిగితే ఉత్తరా ంధ్రా ప్రజల అభివృద్ది జరగడం ఖాయమని అన్నారు. మనమంతా ఒక్కటై ముఖ్యమంత్రికి ఆలోచనకి ఉతమివ్వాలని, మనతోపాటు ప్రతీఒక్కరు చేయకలపాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో వ ం డ ల పా ర్టీ నా య క ు ల ు శంబంగివేణుగోపాలనాయుడు, అన్నిమండలాకు చెందిన జెడ్పీటీసిలుసంకిలిశాతం కుమారి, ఎంపిపిలు, న్యాయవాదులు, ఇతర పార్టీలకు చెందినవారు పాల్గొన్నారు.



వరద నీటిలో బాధితులను పరామర్శిస్తున్న అడపా శేషు

## వరద బాధితులకు కరకట్టపై ఉండేందుకు వసతి : అడపా శేషు

**విజయవాడ(కృష్ణలంక),అక్టోబరు 16,ప్రభాత వార్త** కృష్ణానదికి వరద ప్రవాహం పెరగడంతో ఒకటవ నెంబరు ప్రమాద హెచ్చరికను అధికారులు ఎగురవేసిన విషయం తెలిసిందే.వరద ప్రవాహంతో రణధీవెనగర్ కట్ట క్రింది ఇళ్ళల్లోకి వరద నీటి ప్రవాహం చేరింది. దాంతో 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు వరద ముంపుకు గురైన ఇళ్ళను పరిశీలించి, భాధితులను పరామర్శించారు. వారికి కరకట్టపై ఉండేందుకు వసతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భాధితులు తమ ఇళ్ళల్లోని ముఖ్యమైన సామాన్లను కరకట్టపైకి తీసుకొచ్చి కట్టపైనే వంటవార్పు చేసుకుంటున్నారు. ఈ సందర్బంగా భాధితుల వివరాలు సేకరించి వారికి ఆహార పదార్థాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## జనసేన నేతల అక్రమ అరెస్టులను ఖండించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు



**మంగళగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** విశాఖలో వైసీపీ ప్రభుత ్వం అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిసు _న్నానని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి వైసీపీ చేస్తున్న కుట్రలు దుర్మార్గమన్నారు.విశాఖ ఎయిర్‌పోర్టు ఘటన పేరుతో పదుల సంఖ్యలో అక్రమంగా అరెస్టు చేసిన జనసేన నాయకుల్ని, కార్యకర్తల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ర్యాలీకి అనుమతి అడిగిన నేతలపై హత్యాహత్నం సెక్షన్‌ల కింద కేసులు పెట్టి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక పార్టీ అధినేత కారులో కూర్చోవాలో.. బయటకు వచ్చి అభివాదం చేయాలో కూడా పోలీసులే నిర్ణయిస్తారా? అని ధ్వజమెత్తారు. విశాఖలో వైకాపా ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలను చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. పవన్ బస చేస్తున్న హోటల్లో సోదాలు నిర్వహించడం, నాయకులను బెదిరించడం నియంత పాలనకు నిదర్శనమన్నారు.

# రక్తదానం చేస్తే.. గోవిందుని దర్శనం!



### తిరుమల అశ్వినీ ఆస్పత్రిలో

## టిటిడి సదుపాయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం చేపడుతున్న అనేక సేవా,ధార్మిక కార్యక్రమాలకు దాతలను ప్రోత్సహిస్తూ,వారి నుంచి అవసరమైన విరాళాల నిధులను పలు రకాలుగా సేకరిస్తోంది. పలు పథకాలు,ట్రస్టులలో ఎస్వీ అన్నప్రసాదంట్రస్ట్, గోసంరక్షణ, ఎస్వీప్రాణదానం, సర్వశ్రేయస్సు ట్రస్ట్,ఎస్వీబిసి, శ్రీవాణిట్రస్టులు ప్రధానంగా ఉన్నాయి. ఈ పథకాలకు భారీగా పెద్ద మొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో స్వామివారి విఐపి బ్రేక్‌దర్శనాలు, గదులు తదితర సౌకర్యాలు కల్పిస్తుంది. ఇదేగాక టిటిడి పరిధిలోని ఆస్పత్రుల్లో రోగులకు అవసరమైన రక్తం అందించేందుకు వీలుగా టిటిడి యాజమాన్యం తిరుమలోని అశ్వినీ ఆస్పత్రిలో రక్తనిధి నిర్వహిస్తూ, రక్తదానం చేసే దాతలను ప్రోత్సహించే దిశగా కృషి చేస్తోంది. ఇందుకు ప్రతిరోజూ 10మంది దాతలకు తక్కువ లేకుండా అశ్వినీ ఆస్పత్రిలో రక్తదానంచేసేలా వీలు కల్పించారు. ఇందుకు తిరుమల,తిరుపతి స్థానికులేగాక భక్తులు కూడా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ,సంపూర్ణ ఆరోగ్యవంతులైతే రక్తదానం చేయవచ్చు. అశ్వినీ ఆస్పత్రిలో రక్తదానం చేసిన దాతలకు అదేరోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం సుపథం మార్గంలో అవకాశం కల్పిస్తోంది. ఇందుకు దాతలు అశ్వినీ ఆస్పత్రికి చేరుకుని తమ రక్తదానం చేయడానికి అర్హులైతే రక్తం సేకరించిన తరువాత వారికి ఇచ్చే సర్టిఫికెట్ ఆధారంగా సుపథం మార్గంలో వెంకన్న దర్శనభాగ్యం కల్పిస్తారు. అయితే గతంలో రక్తదానం చేసిన దాతలు 24గంటల్లో స్వామివారి దర్శనానికి వెళ్ళేందుకు వీలుకల్పించేవారు. కొంతకాలంగా అదేరోజు సాయంత్రం లోపు శ్రీవారి దర్శనానికి వెళ్ళాల్సి ఉంది. -రక్తదాతలు అశ్వినీకి 8గంటలకు రావాలి: నేటి పరిస్థితుల్లో అత్యవసర విభాగంలో రోగులకు ప్రాణదానంలో భాగంగా రక్తం అవసరమవుతోంది. రక్తదానం చేసే దాతలను పలు ప్రభుత్వ, ప్రైవేటు రక్తనిధి నిర్వాహకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. తిరుమలలో టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న అశ్వినీ ఆస్పత్రి,తిరుపతిలో కేంద్రీయ వైద్యశాల, స్విమ్స్ ఆస్పత్రి,రుయా ఆస్పత్రుల్లోని రక్తనిధి కేంద్రాలు కూడా ఏడాదిలో రెండుసార్లు ప్రత్యేక రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తం సేకరిస్తారు. ఇలా తిరుమలకు ప్రతిరోజూ 80వేలమంది వరకు భక్తులు వస్తుంటారు. వీరిలో స్థానికులు కూడా ఉంటారు. అయితే రక్తదానం గురించి భక్తులకు అవగాహనతోబాటు ప్రచారం కూడా కల్పించాల్సి ఉంది. తిరుమలలోని అశ్వినీలో రక్తదానం చేయదలచిన భక్తులు, దాతలు ఉదయం 8గంటలకు ఆస్పత్రికి చేరుకుంటే వీరికి అక్కడి వైద్యసిబ్బంది మధ్యాహ్నం 2గంటల వరకు రక్తం సేకరిస్తారు.అంతకుముందు వీరితో ప్రత్యేకంగా వైద్యసిబ్బంది చర్చిస్తారు. దాతలకు బిపి, షుగర్, హెచ్‌బి వంటి పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షల ఫలితాలు వచ్చిన వెంటనే అంగీకారపత్రంతో రక్తం సేకరించుకుంటారు. ఇలా రోజువారీగా ఐదారుమంది దాతలు అశ్వినీలో రక్తదానం చేస్తున్నట్లు ఆస్పత్రి వర్గాల సమాచారం. ఈ కార్యక్రమం మూడు దశాబ్ధాలుగా జరుగుతున్నా దీనిపై ఇంకా విస్తృతస్థాయి ప్రచారం చేస్తే మరింతమంది దాతలు ముందుకు వచ్చే అవకాశం ఉంది.

## 24న దీపావళి ఆస్థానం - ఆర్జిత సేవలు రద్దు

**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 24వతేదీ సోమవారం "ఎదీపావళి ఆస్థానం"శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళిరోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్పస్వామి ఘంటామండపంలో ఏర్పాటు చేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సే నులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతారు. దీపావళి ఆస్థానం సందర్భంగా 24న ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దుచేసింది.

## తిరువూరు కోర్టులో నవంబర్ 12న జాతీయ మెగా లోక్‌అదాలత్

**ఎ కొండూరు, అక్టోబరు 16, ప్రభాతువార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు జెఎఫ్‌సిఎం కోర్టులో నవంబర్ 12న జాతీయ మెగా లోక్ అదాలత్ తిరువూరు కోర్టు మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఎ కొండూరు ఎస్సై రాజులపాటి అంకారావు ఆదివారం ప్రెస్‌మీట్‌లో తెలిపారు.

ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు, ఇంకా ఇతర క్రిమినల్ కేసులు సత్వర పరిష్కారానికి రాజబాట అని ఈ జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మండలంలోని వివిధ గ్రామాల్లోని క్రిమినల్ కేసులు కక్షిదారులు కేసులు రాజీపడి సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఆర్ అంకారావు కోరారు.

# ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ప్రపంచ ఆహార దినోత్సవ బైక్ ర్యాలీ



**జగ్గయ్యపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఆహార పదార్థాల ప్రాముఖ్యత, వృధా చెయ్యటంవలన కలిగే అనర్ధాల గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షులు మహంకాళి జయప్రకాష్ ఆధ్వర్యంలో యువత, సేవా సమితి సభ్యులు, సామాజిక సేవికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి ్మ అమ్మవారి ఆలయం నుండి ఎన్‌టిఆర్ విగ్రహ కూడలి మీదుగా కోదాడ రోడ్ మీదుగా బైక్ ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా సేవా సమితి వ్యవస్థాపకులు, సామాజిక సేవికులు జయప్రకాష్ మాట్లాడుతూ 2015 నుండి ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారపదార్థాలను వృధా కాకుండా సేకరించి మురికివాడల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు స్నేహితుల బృందంతో కలిసి పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటుచేశామని, సేవా సమితి పది మంది సభ్యులతో ప్రారంభమై నేడు 200ల మందికి చేరిందన్నారు. గడచిన ఎనిమిదేండ్లలో దాదాపు 10 లక్షల మంది పేదలకు ఆహారం పంపిణీచేసినట్లు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో పక్కనియోజకవర్గమైన నందిగామలో కూడా సేవా సమితి కార్యక్రమాలను విస్తరించామని, అక్కడ 27 మంది సభ్యులతో సేవలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆహార పదార్థాలను వృధా చేయటం జాతి సంపదను నష్టపర్చటమే అవుతుందని ప్రచారంచేస్తూ యువత భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కాగా యువత నిర్వహించిన ఈర్యాలీ పట్టణవాసుల్ని విశేషంగా ఆకర్షించింది.

## ఉత్తరాంధ్ర ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

### రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్దతుగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన విశాఖ గర్జన విజయవంతం కావడంతో జనసేన పార్టీకి చెందిన జన సైకోలు ఏమి చేయాలో తోచని పరిస్థితుల్లో మంత్రులపై దాడి చేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు ఆరోపించారు. ఈమేరకు ఆదివారం విశాఖ పోర్ట్ స్టేడియం వద్ద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాకకు వ్యతిరేకంగా జాయింట్ యాక్షన్ కమిటీకి మద్దతుగా కెకె రాజు ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, టీటీపీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి రాష్ట్ర, రాష్ట్ర మంత్రులకు, ఉత్తరాంధ్ర ప్రజలకు పవన్ కళ్యాణ్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ఫోర్త్ టౌన్ సమీపంలో జాతీయ రహదారి జంక్షన్లో మానవహారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఉద్యోగులకు మంగళం

### ప్రతి జిల్లాలో పెన్షన్లు చెల్లించని పరిస్థితి - 12వ వేతన సంఘంపై చర్చలకు డిమాండ్ - వ్యాపార సంస్థగా మారిన ఎన్జీఓ సంఘం - రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ

**చిత్తూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను గుర్తించకుండా మంగళం పాడిందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ధ్వజమెత్తారు. చిత్తూరు విజయదుర్గ కళ్యాణ మండపంలో ఆదివారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని, దేశ వృద్ధి రేటులో మన రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొంటున్నారన్నారు. అయితే సెప్టెంబర్ నెలకు సంబంధించి అక్టోబర్ 1న చెల్లించాల్సిన ఉద్యోగుల పెన్షన్‌ను అక్టోబర్ 16వ తేదీ అవుతున్నప్పటికీ ఇప్పటికీ చెల్లించలేని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని ఓ ప్రక్కన చెప్పు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లను ప్రభుత్వం సకాలంలో ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థిక స్థితిగతులు ఇబ్బందికరంగా వున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ఫైనాన్షియల్ కోడ్‌లోని 72వ అధికరణ ప్రకారం నిర్ధేశించిన మేరకు ప్రతి నెల 1వ తేదీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు గత నెలకు సంబంధించిన జీతంను విడుదల చేయాల్సి వుందన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఉద్యోగులు తమ జీతం నుండి మినహాయింపు చేసి దాచి పెట్టుకొన్న జిపిఎఫ్ మొత్తాలను సైతం ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. ఉద్యోగులకు గతంలో ఎన్నడు లేని విధంగా 11వ వేతన సవరణలో మధ్యంతర భృతి(ఐఆర్)ని వడ్డీ లేని రుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవమానకర రీతిలో చెప్పారన్నారు. మళ్ళీ జులై 2023 సంవత్సరంలో 12వ వేతన సవరణను ప్రభుత్వం చేయాల్సి వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 12వ వేతన సంఘంపై కమీషన్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. 12వ వేతన సంఘంలో ఎలాంటి కమీషన్ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం నేరుగా వేతన సవరణపై చర్చలకు రావాలనే డిమాండ్‌తో ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిర్ధిష్ట కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. ఏప్రిల్ నెల నాటికి ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం దీనిపై నిర్ధిష్ట కార్యాచరణ ప్రణాళికతో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు వస్తుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర కౌన్సిల్ తీర్మానం మేరకు ప్రతి జిల్లాలో కౌన్సిల్ సమావేశాలు ఏర్పాటు చేసి తమతో కలిసి వచ్చే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలిసి కార్యాచరణ రూపొందించి అమలుకు శ్రీకారం చుద్దామన్నారు.



చిత్తూరు జిల్లా ఎపి ప్రభుత్వ ఉద్యోగులు సంఘ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ.



## వారాంతం.. పెరటాసి చివరి వారం సర్వదర్శనానికి 12గంటలు

**తిరుమల,అక్టోబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం చివరివారం...వారాంతం ఆదివారంన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉదయం నుంచి వైకుంఠమ్ కంపార్టుమెంట్లకే భక్తులు పరిమితమయ్యారు. ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గత నెలరోజులుగా కొండ కిటకిటలాడింది. ఆదివారం ఉదయానికి కొంత భక్తులు రద్దీ ఉంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు వరకే భక్తులు వేచిఉన్నారు. సర్వదర్శనం 12గంటలు సమయం కేటా యిస్తు న్నారు. కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉ న్న భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అం స్తు న్నారు. ఆదివారం సాయంత్రం వరకు 54 వేల మందికి మహాలఘు దర్శనం చేయిం చారు.

## వచ్చే ఎన్నికల్లో ఎపి నుంచి పోటీ

### లోక్‌సత్తా జయప్రకాష్ నారాయణ



**విజయవాడ,అక్టోబరు16.ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక స్పష్టతతో ఉండాలని,తికమకలు చేస్తే ఇబ్బందులు పాలవుతుందని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయ ప్రకాశ్ నారాయణ కీలక వ్యాఖలు చేసారు.రాష్ట్రానికి ఏకైక రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు ముందు చూపులేకుండా ఏపీ ప్రభుత్వం సంక్షేమం పేరటి ఎడాపెడా అప్పులు చేస్తే,చివరికి శ్రీలంక మాదిరిగా మారుతుందన్నారు.సంక్షేమం ఒక్కటే అమలు చేస్తే సరిపోదని, ఆ వంకతో అభివృద్దిని విస్మరించడం సరికాదన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా అంశం పెండింగ్‌లో ఉందని,విభజన హామీలు నేరవేరలేదన్నారు.అందు వలన ఏపీ నుంచి వచ్చే ఎన్నికల్లో లోక్‌సత్తా పోటీ చేస్తోందన్నారు.విజయవాడలో జరిగిన లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశం ఈ పర్యాయం ఏపీకి ప్రయోజనం కలిగించేందుకు జెపీ పోటీ చేయాలని ఈ కార్యవర్గం సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.లోక్‌సత్తా కలిసి వచ్చే వారితో నూతన రాజకీయ వేదిక నిర్మాణం చేయాలని సమావేశ:లో నిర్ణయించారు.త్వరలో పార్టీ నేతలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించాలని తీర్మానించారు.రాష్ట్ర ్టంలో మౌలిక మార్పులకు ప్రజలు సిద్దం కావాలని ఈ సందర్భంగా జయ ప్రకాశ్‌నారాయణ పిలుపునిచ్చారు.ఏపీలో పాలన గాడితప్పిందని,ఈ పరిస్దితి మారాలన్నారు. రాష్ట్ర ఆర్దిక పరిస్ ్దతి.రుణాలు పెరగడంపై జేపీ ఆందోళన వ్యక్తం చేసారు.అప్పు చేసి పప్పుకుడా సరైన పద్దతి కాద న్నారు. రేపటి భవవిష్యత్తు కోసం పునాదులు వేయాలన్నారు. రాష్ట్ర ఆర్దిక స్దితిని పణంగా పెట్టి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ముందు చూపులేకుండా ప్రభుత్వం రాజకీయ పార్టీలు వ్యవహరించడం సరికాదన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయని ప్రభుత్వం చెబుతున్నది.

## టిడిపి నేత అయ్యన్న పాత్రుడి వాఖ్యలు సమంజసం కాదు

### రాష్ట్ర డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు

**అల్లిపురం (విశాఖపట్నం), అక్టోబర్ 16, ప్రభాతవార్త:** సీఎం జగన్ పరిపాలన దక్షిత కలిగిన నాయకుడు అటువంటి సీఎంపై అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు సరికాదు అని డిప్యూటీ సీఎం గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఆదివారం సర్క్యూట్ హోస్ విశాఖలో నిర్వహించారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు నీ సంభాషణ చూసి అసహ్యించుకుంటున్నారు. ఇకనైనా మార్చుకుంటే మంచిది అని అన్నారు. నిన్న ఆడించేది నీతో మాట్లాడించే చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు అయ్యన్నపాత్రుడు పూర్తిగా సహకరించారు. చంద్రబాబు ఏది తినమంటే అది తినే వ్యక్తి అయ్యన్నపాత్రుడు పిచ్చి ఆసుపత్రిలో చేర్చితే తప్ప అయ్యన్నకు మారదు అని జోస్యం చెప్పారు. అయ్యన్నపాత్రుడుకి చంద్రబాబుకి గత పరిపాలన అనుభవాలు ఏం నేర్పాయో అంతుపట్టడం లేదని తెలిపారు. అయ్యన్నపాత్రుడుని త్వరలోనే ప్రజలు తరిమి తరిమి కొట్టే పరిస్థితి రానుంది,

తెదేపా వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు పూర్తిగా కోల్పోయిందని అయ్యన్న ఓ సైకోలా మారడం వల్ల వారి ఇంట్లోవారి పైనే తన ప్రవర్తన విచారకరంగా ఉందని అన్నారు.

## శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు: ఏర్పాట్లలో అధికారులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల సంఖ్య పెరిగింది. ఆదివారం ఉదయం నుంచి భకక్తుల తాకిడి పెరిగింది.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన వారు అక్కడ దర్శనం తరువాత సమీపంలోని ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధికి చేరుకుంటున్నారు. ఉదయం నుంచి కిట కిట లాడిన ఆలయం సాయంత్రానికి మళ్ళీ భక్తుల వరద కొనసాగింది. ఆదివారం సాయంత్రం నుంచి వరదలా జనం చేరుకుంటున్నారు. అంతేకాక రాహుకేతుదోష నివారణ పూజలుకూడా పెరిగాయి. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు ఆదివారం సాయంత్రానికి 25వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించుటకు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షించారు.ఉదయం నుంచి ఆలయంలో భక్తులకుఎలాంటి ఇబ్బంది కల్గకుండా చర్యలు తీసుకున్నారు.ఆయన ఉదయం నుంచి రాహుకేతుదోష నివారణ పూజల మండపాల్లో తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తూ పూజారులు భక్తుల్ని ఇబ్బంది పెడుతున్నారా? కాసులు వసూలు చేస్తున్నారా? అని పరిశీలించారు. ఆలయం వద్ద కట్టడి చేయటంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శనాలకు తీసుకెళ్ళారు. ఎవ్వరిని టిక్కెట్లు లేకుండా అనుమతించవద్దని గేట్ల వద్ద ఉత్తర్వులు జారి చేసారు.దర్శనం టిక్కెట్లుకు సంబంధించి రూ.200 ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 840 రూ.50ల ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు 2421 రాహుకేతుదోష నివారణ పూజల్లో రూ.,500ల టిక్కెట్లు ద్వారా 2270 రూ.750టిక్కెట్లు ద్వారా 1083, రూ.,1500 టిక్కెట్లు ద్వారా 231, రూ.2500 టిక్కెట్లు ద్వారా 251, రూ.5వవేల టిక్కెట్లు ద్వారా 58 పూజలు జరిపించుకున్నారు.కాగా అభిషేకాలను పరిశీలిస్తే 75 అభిషేకాలను అనుమతించారు.అలాగే మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 31 శనీశ్వరాభిషేకాలు 04జరిగినట్లు సమాచారం. అందించారు. ఇక విఐపిలు కూడా గణనీయంగా ఉంది.గోపూజలు 132 జరిగినట్లు దేవస్థానం జారి చేసిన ప్రకటనల్లో పేర్కొన్నారు.



# జిల్లా టీడీపీ ప్రొబిషనల్ వింగ్ అధ్యక్షునిగా సంతోష్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం తెలుగు ప్రొబిషనల్ వింగ్ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షునిగా పూనా సంతోష్‌కుమార్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంతోష్‌ను జిల్లా అధ్యక్షునిగా నియమించడం పట్ల ఎంపి రామ్మోహన్‌నాయుడుకు, ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, జిల్లా మహిళ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కన్యాక పరమేశ్వరి ఆలయంలో పూజలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఆర్యవైశ్య ఆరాధ్య దైవం వాసవీ కన్యాక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన భాను సప్తమి ఆదివారం కావడంతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పూజలో ఉంచిన గాజులు, చీరలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించారు. ఆలయ అభివృద్ధికి ఆర్యవైశ్య సంఘానికి కృషి చేసిన ప్రముఖులను ఆలయ కమిటీ సన్మానించింది.

# జనసైనికుని కుటుంబానికి రూ.5లక్షల బీమా పరిహారం పంపిణీ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



హరిపురంనకు చెందిన దుర్గాశి దేవేంద్ర అనే జనసేన కార్యకర్త కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ కుటుంబానికి జనసేన పార్టీ తరపున 5లక్షల రూపాయల బీమా పరిహారాన్ని పార్టీ చీఫ్ పవన్ కళ్యాణ్ అందజేశారు. నియోజకవర్గ నాయకులు దాసరి రాజు, రాష్ట్ర కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, హరిపురం వీరమహిళ దుర్గాశి నీలవేణి కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్‌కళ్యాణ్‌కు ఎటువంటి హాని జరగకుండా ముఖ్యమంత్రి కావాలని కోరుతూ లొద్దపుట్టి తులసమ్మ తల్లికి పూజ చేసిన రక్షాబంధన్‌ను కట్టారు.



# ఆడుతూ..పాడుతూ

సీతంపేట,అక్టోబర్ 16 ప్రభాతవార్తః

మన్యంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆడుతు..పాడుతు సందడి చేసారు.వీకెండు ఆదివారం కావడంతో ఏజెన్సీ ప్రాంతంలోని ఆడలీ వ్యూ పాయింట్,మెట్టుగూడ,సున్నపుగెడ్డ,ఎన్‌టిఆర్ అడ్వెంచర్ పార్క్‌లకు పర్యాటకులు పోటెత్తారు.పార్క్‌లో బోటింగ్,బ్రిడ్జి దిజయేటర్,గైరో,షూటింగ్ వంటి సాహసోపేతమైన క్రీడల్లో మహిళలు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఐటిడిఎలో స్పందన

సీతంపేట,అక్టోబర్ 16 ప్రభాతవార్తః

ఐటిడిఏ కార్యాలయంలో ప్రతీ వారం మాదిరిగానే నేడు స్పందన కార్యక్రమం ఉంటుందని ఐటిడిఏ వర్గాలు తెలిపాయి.ఐటిడిఏ పీవో బి నవ్య ఆధ్వర ్యంలో జరగనున్న స్పందన కార్యక్రమాన్ని గిరిజనులు వినియోగించుకోవాలన్నారు.

# ప్రతి రైతు తప్పకుండా ఇకెవైసి చేసుకోవాలి

సంతకవిటి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పంట సాగు చేస్తున్న ప్రతి రైతు ఇకెవైసి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నవీన్ రైతులకు సూచించారు. ఆదివారం కావలి గ్రామంలో వ్యవసాయ సిబ్బంది చేస్తున్న ఇకెవైసి ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ కనీస మద్ధతు ధరకు కొనుగోలు, ప్రభుత్వ పరంగా వచ్చే రాయితీపై ధాన్యం కొనుగోలు, సున్నా వడ్డీ రాయితీ మరియు వ్యవసాయ శాఖపరంగా వచ్చే అన్ని ప్రభుత్వ రాయితీలకు ఇకెవైసిలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. సంతకవిటి మండలంలో ఇక్రాప్‌లో 16187 మంది రైతులకు 20918 ఎకరాలు ఇక్రాప్ బుకింగ్ చేసుకోవడం జరిగింది. నేటికి 12005 మంది రైతులు 17511 ఎకరాలకు ఇకెవైసి చేసుకోవడం జరిగింది. మంగళవారం ఇకెవైసి చేసకోవడానికి ఆఖరిరోజు. మిగతా రైతులు కూడా ఇకెవైసి చేసుకోవాలని కోరారు.

# రజస్వల ఆహ్వాన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి సాగర్

కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం కుద్దిగాం గ్రామానికి చెందిన పొగిరి వెంకట రమణ కుమార్తె రజస్వల ఆహ్వాన కార్యక్రమానికి తెలుగ ుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాపను ఆశీర్వ దించారు. రజస్వల ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొన్న కలమట సాగర్ వెంట కొత్తూరు మండల నాయకులు కూడా ఉన్నారు.

# పూర్వ విద్యాశాఖాధికారికి ఘనసన్మానం

మందస, అక్టోబర్ 16 ప్రభాతవార్త



మందస మండల పూర్వ విద్యాశాఖాధికారి ఎస్.జోరాడును ఘనంగా మందస మండల ఉమ్మడి ఉపాధ్యాయ కార్యాచరణ వేదిక ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన సేవలను ప్రముఖులు కొనియాడారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఒక్క రాజధాని వద్దు... మూడు రాజధానులు ముద్దు

మందస, అక్టోబర్ 16 ప్రభాతవార్త



మందస మండలం బేతాళపురం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఒక్క రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు పోరాటమే సరైన మార్గమని నమ్మిన సిద్ధాంతం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమంగా ఉత్తరాంధ్రకి రాజధాని కావాలని ఆదివారం విశాఖపట్నం నడిబొడ్డున చేస్తున్న విశాఖ గర్జన పోరాటంకు మద్ధతుగా శ్రీకాకుళం జిల్లా పోరాటాల పురిటిగడ్డ ఉద్దానం ప్రాంతం ప్రజలు తరపున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని యువకులు తెలిపారు. ఈ విప్లవం చేస్తున్న విప్లవాత్మక పోరాటంకు పలాస నుంచి విశాఖపట్నం దారి పొడవునా కుండపోత వర్షం పడుతున్నా సరే మా ఉద్యమం ఆగలేదని రాష్ట్రం నలుమూలల ప్రజలు చూసి అర్ధం చేసుకోవాలని ఉత్తరాంధ్ర పౌరులుగా ప్రజలకు తెలియజేస్తున్నాము. జై అమరావతి జై కర్నూల్, జైజై విశాఖపట్నం అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గం యువజన వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ బత్తిని లక్ష్మణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. వివిధ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిరిపురం కార్యక్రమం

మెళియాపుట్టి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో భాగంగా కోసమల, వసుంధర గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆయన యొక్క విధి విధానాలు మరియు ప్రజల కోసం ఆయన భవిష్యత్తులో అమలు చేయాలనుకున్న కార్యక్రమాలను మరియు అతని పంచ సూత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పడాల షన్ముఖరావు, దారపు గోవిందనాయుడు, పడాల రాజారావు, గెడ్డం తారకేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి టీడీపీలోకి చేరికలు

మెళియాపుట్టి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం రట్టి గ్రామానికి చెందిన సుమారు వంద కుటుంబాలు వైకాపా పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు భవిష్యత్ బావుండాలంటే చంద్రబాబునాయుడే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలనే ఉద్దేశ్యంతో స్వయంగా గ్రామస్తులే ఆహ్వానించి మరి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌ల ఆధ్వర్యంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు, యువకులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కళావతిని పరామర్శించిన రాజకీయ ప్రముఖులు

వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మాతృమూర్తి శాంతమ్మ ఇటీవల మృతి చెందాన్న విషయం తెలుసుకుని ఆదివారం పలువురు రాజకీయ ప్రముఖులు ఆమె స్వ గ్రామం మండలంలోని వండువ గ్రామానికి చేరుకుని పరామర్శించారు. పరామర్శించిన వారిలో అరకు ఎంపి గొట్టేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీసిసి చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావతికి సానుభూతిని తెలియజేస్తూ శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రజలు జగన్ నామస్మరణే స్మరించాలా

వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రజలు జగన్ నామస్మరణే స్మరించాలా, స్వతంత్ర సమరయోధులు పేర్లు కనిపించవా అంటూ జనసేన నాయకులు మత్స పుండరీకం సూటిగా ప్రశ్నించారు. ఆదివారం వేకువఝామున ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్న సందర్భంగా మాట్లాడారు. 15, 16, 17 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చినప్పటికీ ఎందుకు ఆంక్షలు విధిస్తున్నారనీ అన్నారు. వైఎస్సార్ జగన్ పేర్లు తప్పా పథకాలకు ఇంకేమి పేర్లు లేవా అని నిలదీశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి జనసేన పార్టీ పోరాడుతుందని అన్నారు. జనసేన తరపున ఒక్క ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ ప్రజాపక్షాన నిలబడి పోరాడుతుందని, దీన్ని చూసి ఓర్వలేక విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. జనవాణిలో భూకబ్జాలు, అవినీతి, తదితర అంశాలపై ఎక్కడ వినతిపత్రం అందజేస్తారోనన్న భయంతో జనసేన పార్టీ నాయకులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం సిగ్గు చేటని ఆయన అన్నారు.

# జోడో యాత్రకు బయలుదేరిన టెక్కలి కాంగ్రెస్ నేతలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



కర్నూలులో జరగబోయే జోడో పాదయాత్రకు శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం బస్సులో బయలుదేరారు. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ చింతాడ దిలీప్ మాట్లాడుతూ దేశంలో మతాలనూ, కులాలను ఉద్దేశ్యపూర్వకంగా విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు చూస్తున్నాయని ఆరోపించారు. దేశ ప్రజల సౌఖ్యం కోసం దేశ అభివృద్ధికి పాటు పడాలని ఎంతో శ్రమతో రాహుల్‌గాంధీ పాదయాత్రతో ప్రజల్లో ఎంతో చైతన్యం వస్తుందన్నారు. ఈ యాత్రలో సీనియర్ నేత కోత మధుసూధనరావు, అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు తప్పకుండా ఇకెవైసి చేసుకోవాలి

రేగిడి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పంట సాగు చేస్తున్న ప్రతి రైతు ఇకెవైసి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ రైతులకు సూచించారు. ఈ మేరకు ఆయన ఆదివారం తునివాడ మరియు వెంకంపేట గ్రామంలో వ్యవసాయసిబ్బంది చేస్తున్న ఇకెవైసి ప్రక్రియను పరిశీలించారు. ఇకెవైసి నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ కనీస మద్ధతు ధరకు కొనుగోలు, ప్రభుత్వపరంగా వచ్చే రాయితీపై ధాన్యం కొనుగోలు, సున్నా వడ్డీ రాయితీ, వ్యవసాయశాఖ పరంగా వచ్చే అన్ని ప్రభుత్వ రాయితీలకు ఇకెవైసి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో ఈక్రాప్ 80 శాతం పూర్తయ్యిందని, ఇకెవైసి చేసుకోవడానికి మంగళవారంతో సమయం ముగుస్తుందని ఇప్పటి వరకు ఇకెవైసి చేసుకోని రైతులు ఇకెవైసి త్వరగా చేసుకోవాలని కోరారు.

# గ్రామదేవతల ఉత్సవాలు ముగింపు సందర్భంగా భారీ అనప్రసాదం

రాజాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



రాజాంలో గ్రామదేవత ఉత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక కస్పావీధి కమిటీ ఆదివారం భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. సుమారు 5వేల మంది భక్తులు భారీ అన్నసమారాధనలో పాల్గొన్నారు. ఈ అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలు దాసరి పోలీసు, పెద్ద సేనాపతి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంకు కుల పెద్దలు మాడుగుల భాస్కరరావు, కాకర్ల వేణు, ఉట్ల శ్రీనివాసరావు, శేఖర్, భాస్కరరావు, దాసరి శివకుమార్, కొరగంజి నాని తదితరులు సహకారం అందించారు. గత రెండేళ్ల కరోనా ప్రభావంతో ఉత్సవాలు నిర్వహించలేదు. ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం, పట్టణంలోని పలు వీధుల్లో ఘటం ఊరేగింపు ఏర్పాటు చేశారు.

# కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌లో క్లీన్ ఇండియా కార్యక్రమం

సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌లో ఆదివారం షిరిడిసాయి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడలు మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రం శ్రీకాకుళం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌ను శుభ్రం చేయడంతో పాటు, పరిసరాల్లో చెత్తా చెదారం సేకరించి దూర ప్రాంతానికి తరలించారు. ఈ కార్యక్రమంలో షిరిడిసాయి యువజనసేవా సంఘం సభ్యులు, రైల్వేస్టేషన్ మాస్టర్లు, రైల్వే సిబ్బంది, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ దిలీప్, యువత తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం అందరూ కష్టపడి పని చేయాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో శ్రీకాకుళం జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని ఆయన కోరారు. కలిసిన వారిలో కోటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, చౌడాం ఎంపిటిసి ప్రతినిధి పట్ట సింహాచలం, మాజీ సర్పంచ్‌లు గుండ లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, పల్లి రాంబాబు, అక్కయ్యవలస, గంగరాం గ్రామాలకు చెందిన కార్యకర్తలు, టెక్కలి మేజర్ పంచాయతీ తిర్లంగి గ్రామకార్యకర్తలు, సంతబొమ్మాళి యాదవ సంఘం నాయకులు, సాలూరు నుంచి వచ్చిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.



# బొడ్డు రమేష్‌కు పరామర్శ

కోటబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని కిష్టుపురం గ్రామానికి చెందిన బొడ్డు రమేష్ ఇటీవల రైలు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న టెక్కలి నియోజకవర్గం వైసిపి నాయకులు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు గురునాథ్ యాదవ్ ఆయనను ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈపరామర్శలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డు వెంకటరమణ, ఎంపిటిసి బొడ్డు చెంచునాయుడు,పాఠశాల కమిటీ చైర్మన్ బొగ్గి చిన్నయ్య, కురాకుల సుబ్బారావు, గేదెల చంద్రరావు, బొమ్మాళి సురేష్, కృష్ణ, నవీన్, జగదీష్, తదితరులు ఉన్నారు.

# బంగారం పెట్టుబడులపై యాక్సిస్ మై ఇండియా నివేదిక విడుదల

బలగ, అక్టోబర్ 16 ప్రభాతవార్త

సుప్రసిద్ధ కన్స్యూమర్ డాటా ఇంటిలిజెన్స్ కంపెనీ, యాక్సిస్ మై ఇండియా ఇప్పుడు భారతదేశపు ఇన్వెస్ట్‌మెంట్ బిహేవియర్ నివేదికను విడుదల చేసింది. ఈ సర్వే గురించి యాక్సిస్ మై ఇండియా డైరెక్టర్ ప్రదీప్ గుప్తా మాట్లాడుతూ విభిన్నమైన పెట్టుబడుల మార్గాలపై దృష్టి సారించినప్పటికీ, ఈ నివేదికలో బంగారంలోపెట్టుబడుల పరంగా అభిప్రాయాలు, డిజిటల్ గోల్డ్‌కు పెరుగుతున్న ఆదరణ ఒడిసి పట్టుకునే ప్రయత్నం చేశామన్నారు. టిఆర్ 2 నగరాల్లో అతి ప్రధానమైన పెట్టుబడి మార్గంగా బంగారం నిలుస్తుందని, దాదాపు 43 శాతం మంది స్పందనదారులు బంగారంలో పెట్టుబడి పెట్టడాన్ని తమ సంస్కృతిగా భావిస్తున్నారని చెప్పారు. పరిశీలించిన ధోరణుల ప్రకారం టియర్ 2 నగరాలకు డిజిటల్ పెట్టుబడుల పరంగా అపూర్వ అవకాశాలు ఉన్నాయన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# నూతన కార్యవర్గమిదేమత్స్యకార సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

కవిటి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం, కవిటి రెండు మండలాల మత్స్యకార సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కవిటి మండలకేంద్రంలో మత్స్యకార ఐక్యవేదిక భవనంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియ కర్రి సంగయ్య మాస్టారు అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులుగా కె.మోహనరావు, ఉపాధ్యక్షులుగా పుక్కిల్య బాలయ్య, పొట్టి క్రిష్ణమూర్తి, భైపల్లి రుద్రయ్యలు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బడే డిల్లేశు, కార్యదర్శులుగా ఆవాల మోహనరావు, బుడ్డ సన్ని, కర్రి దీనబంధు, కర్రి బాలయ్యలు ఎన్నిక కాగా, కోశాధికారిగా చోగిటి క్రిష్ణారావు, గౌరవాధ్యక్షులుగా కర్రి బాలయ్య, ముఖ్య సలహాదారుగా కర్రి పండియ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ ప్రతినిధి కాయ భీమసేను, వైస్ ఎంపిపి కర్రిపాపయ్య, ఎంఎఫ్‌సిఎస్ అధ్యక్షులు కర్రి ధనుంజయ, దశా షన్ముఖరావు, అర్జాల అప్పన్న, ఎంపిటిసి ఎరిపిల్లి రామయ్య, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సిఎల్‌నాయుడును సన్మానించిన తూర్పుకాపుసంఘం

పాలకొండ, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పాలకొండ ప్రముఖ విద్యాసంస్థల అధినేత, సామాజిక వేత్త డాక్టర్ సిఎల్‌నాయుడు దంపతులను తూర్పుకాపు సంఘం ఘనంగా సన్మానించింది. ఇటీవల అమెరికా కాలిఫోర్నియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్‌ను పొందిన సిఎల్‌నాయుడుకు ఈ సత్కారం దక్కింది. ఆదివారం శ్రీకాకుళం రాష్ట్ర కార్యవర్గం సమావేశం సందర్భంగా ఇందిరా విజ్ఞాన భవనంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. రాష్ట్ర వ్యవస్థాపకులు పిసిని చంద్రమోహన్ ఆహ్వానం మేరకు హాజరైన సిఎల్‌నాయుడు, ఆయన సతీమణి మాజీ పాలకొండ సర్పంచ్ చొంగ రమాదేవిలకు దుశ్శాలువలతో, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పాలకొండ తూర్పుకాపు సంఘం అధ్యక్షులు కనపాక చౌదరినాయుడు, తుమ్మగుంట శంకరరావు, జల్లు నారాయణరావు, పల్లి లక్ష్మంనాయుడు, రుంకు రామక్రిష్ణ, పాలవలస రామినాయుడు, వండాన కూర్మారావు, పొగిరి తేజేశ్వరరావులు పాల్గొన్నారు.

# మండలానికి 330 ఇళ్లు మంజూరు

వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



మండలానికి ప్రధానమంత్రి అవాస్ యోజన (పిఎంఎవై) పథకం కింద 330 ఇళ్లు మంజూరు అయినట్లు గృహనిర్మాణశాఖ ఎఇ బి.మాధవరావు శనివారం విలేకర్లుకు తెలిపారు. 2020-21 సంవత్సరానికి గాను మంజూరైన ఈ గృహాలలో ఇంత వరకు 120 ఇళ్లు గ్రౌండ్ అయ్యాయన్నారు. మిగిలినవి ఈ నెలాఖరు నాటికి గ్రౌండింగ్ జరగాలన్నారు. గ్రౌండ్ చేసిన వారికి అడ్వాన్స్‌గా 5వేల రూపాయలును అందించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి లక్షా 80వేల రూపాయలు బిల్‌ను చెల్లించడం జరుగుతుందన్నారు. 23 గ్రామాల్లో అర్హత ఉన్న వారికి ఈ గృహాలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.

# కాటాలకు సీళ్లు వేయకపోతే కేసులు తప్పవు

వీరఘట్టం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



వర్తకులు, ఇతరులు వద్ద ఉన్న కాటాలకు సీళ్లు వేయించకపోతే కేసులు తప్పవని తూనికలు, కొలతలు అధికారి రత్నరాజు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో కాటాలకు సీళ్లు వేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కాటాలు తూకంలో తేడాలను సరి చేసి సీళ్లు వేయడం జరుగుతుందన్నారు. ఒక వేళ ఎవరైనా సీళ్లు వేయించకపోతే వారిని గుర్తించి పెనాల్టీలు విధిస్తామని అన్నారు. ఈయనతో పాటు టెక్నికల్ అసిస్టెంట్ బి.నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

# సచివాలయ సేవలు సక్రమంగా అందించండి

సంతకవిటి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



సచివాలయ సిబ్బంది ఆయా సచివాలయాల పరిధిలో గల ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సక్రమంగా అందించాలని ఎంపిడిఓ రఘునాధాచారి అన్నారు. ఆదివారం తలతంపర, భ గ్రామాలకు చెందిన సచివాలయంను సందర్శించారు. సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా నిర్వహిస్తున్న భవనాలు పనులను పరిశీలించారు. వీటిని వేగవంతం చేయాలన్నారు. పిఎంజెఎవై కార్డులు నమోదు, జగనన్న గృహాలు నిర్మాణాలుపై సమీక్ష జరిపారు. ఇసర్వీస్‌లు, ఈ సరమ్ కార్డులు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా సేవలు అందించాలన్నారు.

# ప్రతీరూపాయికి లెక్కలు పక్కాగా ఉండాలి

ఆమదాలవలస, అక్టోబర్16 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో మహిళలంతా ఐకమత్యంతో, గత 20 ఏళ్ల నుంచి కలసికట్టుగా నడిపించుకుంటున్న స్వయంశక్తి సంఘాలలో మహిళలు కష్టార్జితం దాసుకున్న పొదుపులు ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాల డబ్బులకు సంబంధించి ప్రతి రూపాయికి లెక్కలు పక్కాగా పారదర్శకంగా ఉండాలని వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు పేర్కొన్నారు. దూసి గ్రామ సంఘంలో స్వయంశక్తి సంఘాల నాయకుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంఘం ప్రారంభం నుంచి ప్రతి సభ్యురాలు నెలవారీ పొదుపు చేసుకున్న వంద రూపాయలతోపాటు ప్రభుత్వం వివిధ రూపాలలో సంఘాలకు అందించిన నిధులు రివాల్వింగ్ ఫండ్, మ్యాచింగ్ గ్రాండ్స్, సిఐఎఫ్ ఉన్నతి, ఎస్‌జిఎస్‌వై ఫండ్స్, పావలా వడ్డీ పథకం ద్వారా వచ్చిన నిధులు ప్రభుత్వ రుణమాఫీ కింద మంజూరు చేసిన వైఎస్సార్ ఆసరా నిధులు, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా వచ్చిన నిధులు శ్రీనిధి రుణాలు, సంఘం సొంత నిధులను ఇంటర్నల్ లెండింగ్ చేసుకుని అన్ని రకాల లావాదేవీలను సంఘ సభ్యులందరూ కూర్చుని మీరు నిర్వహిస్తున్న పుస్తకాల ఆధారంగా ఆడిట్ సిఆర్‌పిల సహకారంతో జమలు, చెల్లింపులు, ఆదాయ వ్యయాలు సంఘం బ్యాలెన్స్ షీటు తయారు చేయించుకుని సంఘంలో ప్రతి ఒక్క రూపాయికి లెక్కలు ప్రతి సభ్యురాలకు తెలిసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఓఎలు సునీత, సువర్ణ క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణతో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు, స్వయంశక్తి సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో బాల్యవివాహాలపై అవగాహన

సంతబొమ్మాళి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమని, జరిమానాతో పాటు జైలుశిక్ష తప్పదని సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు పేర్కొన్నారు. ఆదివారం సంతబొమ్మాళిలో ఏర్పాటు చేసిన బాల్య వివాహాల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల వలన ప్రమాదమని తెలిపారు. ఆడపిల్లలకు కనీస వయస్సు 21 ఏళ్లు అయినంత వరకు వివాహాలు చేయరాదన్నారు. బాల్య వివాహాల వల్ల శారీరకంగా మానసికంగా జరిగే పరిణామాలు సంతబొమ్మాళి బస్టాండ్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రజలకు వివరించారు. దీనికంటే ముందు విద్యార్థులకు బాల్య వివాహాల చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. చిన్న వయస్సులో వివాహాలు చేసిన వారికి చట్టపరంగా శిక్షలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త



అలమాజీపేట వద్ద గల ఆమదాలవలస పురపాలక సంఘం ప్రధాన రక్షిత త్రాగునీటి సరఫరా కేంద్రంలోని రెండు ప్రధాన మోటార్లు ఆదివారం ఆకస్మాత్తుగా మరమ్మతులకు గురైన కారణంగా ఈ నెల 17 సోమవారం పట్టణంలోని త్రాగునీటి సరఫరా జరగదని మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై ప్రజలు పరిస్థితిని అర్ధం చేసుకుని సహకరించవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా సేవలు పునరుద్ధరణకు తగు చర్యలు ప్రారంభించడమైందని తెలియజేస్తున్నామని పట్టణ ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.

# మయూరి జంక్షన్-సిఎంఆర్ జంక్షన్ రోడ్డు నిర్మాణ పనుల్లో అవకతవకలు

**- నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు - ప్రారంభించిన పది రోజులకే పాడైన రోడ్డు - కాంట్రాక్టర్‌కు కాసుల వర్షం - ప్రజలకు ప్రాణ సంకటం**





విజయనగరం (ప్రభాతవార్త)

కాంట్రాక్టర్ కక్కుర్తి, ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నగరంలో మయూరి జంక్షన్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా సిఎంఆర్ జంక్షన్ వరకు నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో అనేక అవకతవకలు జరిగినట్టు తెలుస్తోంది. ఈ రోడ్డును ప్రారంభించిన పది రోజులకే అస్తవ్యస్తంగా తయారైంది. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రోడ్డును నిర్మించిన కాంట్రాక్టర్‌కు కాసుల వర్షం కురిపించగా, ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది. ఈ రోడ్డును ప్రారంభించిన పది రోజులు గడవక ముందే గోతులు ఏర్పడి, రాళ్లు రోడ్డుపైకి తేలుతున్నాయి. ఫలితంగా రాకపోకలు సాగించడంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ఇతర వాహనాలను నడిపేటప్పుడు వాహన చోదకులు అనేక అవస్థలకు గురవుతున్నారు. ఏమాత్రం వర్షం కురిసినా రోడ్డుపై వర్షం నీరు నిలిచిపోతోంది. దీంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మయూరి జంక్షన్ నుంచి సిఎంఆర్ జంక్షన్ వరకు (రైల్వే స్టేషన్ రోడ్డు) 2.25 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు, ఐరన్ గ్రిల్స్‌తో సెంటర్ డివైడర్, సెంటర్ లైటింగ్, ఫౌంటెన్, ప్లాంటేషన్ నిర్మాణ పనులను ఈనెల 5వ తేదీన రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. మంత్రి ప్రారంభించిన పది రోజుల్లోనే బీటీ రోడ్డు దెబ్బతినగా, సెంటర్ డివైడర్ నిర్మాణం పనులు అరకొరగా జరిగాయి. బీటీ రోడ్డులో గోతులు పడటమే కాకుండా చాలాచోట్ల నాణ్యత లేకుండా అరకొరగా తారు వేసి పనులు చేపట్టారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం 53 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. నాణ్యత లేకుండా మొక్కుబడిగా నిర్మించిన ఈ రోడ్డు వల్ల ప్రజలకు ఒరిగేదేమీ కనిపించడం లేదు. కొద్దిరోజులు గడిస్తే మళ్లీ కష్టాలు తప్పవని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన మొట్ట మొదటిసారిగా నగరానికి వస్తున్న సందర్భంగా పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ రోడ్డు మీదుగా ఊరేగింపు నిర్వహించడం వల్ల ఆగమేఘాల మీద రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అదే సమయంలో వర్షం పడడంతో తారు రోడ్డు పనులు చేపట్టారు. దీంతో వర్షం నీరు రోడ్డుపై నిలిచిపోతోంది. వర్షం పడుతున్నప్పుడు బీటీ రోడ్డు పనులు చేయకూడదనే నిబంధనలు ఉన్నా కాంట్రాక్టర్‌గానీ, ఇంజనీరింగ్ అధికారులుగానీ ఖాతరు చేయలేదు. ఇంత పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినప్పుడు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ (కాలువలు) నిర్మించాల్సి ఉండగా, నగర పాలక ఇంజనీరింగ్ అధికారులు కనీసం పట్టించుకోలేదు. దీంతో ఏమాత్రం వర్షం కురిసినా రోడ్డుపై నీరు నిలిచిపోతోంది. ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో ఈ రోడ్డుపై రాకపోకలు సాగించడం మరింత కష్టమేనని నగర ప్రజలు వాపోతున్నారు. సాధారణంగా అభివృద్ధి పనులు చేపట్టినప్పుడు టెండర్లు పిలుస్తారు. కానీ ఈ రోడ్డు పనులను సింగిల్ టెండర్ దారుడికి అప్పగించారు. చాలామంది కాంట్రాక్టర్లు టెండర్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపగా, టెండర్లలో ఎవరినీ పాల్గొనకుండా స్థానిక ప్రజాప్రతినిధి కాంట్రాక్టర్లపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేసినట్టు తెలిసింది. దీంతో ఆ ప్రజా ప్రతినిధికి అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్‌కే టెండర్ దక్కింది. అంతేకాకుండా రోడ్డు పర్యవేక్షణ కోసం బీటీ రోడ్డు నిర్మాణంపై పెద్ద అవగాహన లేని ఒక ఏఈ నియమించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఈ రోడ్డు నిర్మాణ పనులను కమిషనర్ శ్రీరాములునాయుడు, మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారి కె.శ్రీనివాసరావు పర్యవేక్షించారా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అరకొరగా జరిగిన పనులకు పార్ట్ పేమెంట్ కింద 20 లక్షల రూపాయలు చెల్లించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈమేరకు నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడుపై స్థానిక ప్రజాప్రతినిధి తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడంతో సంబంధిత ఫైలుపై సంతకం చేసినట్టు తెలిసింది. రోడ్డు నిర్మాణ పనులపై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారి కె.శ్రీనివాసరావును వివరణ కోరగా రోడ్డుపై నీరు నిలిచిపోతుందనే విషయం తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతపై ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకుండా దాటవేశారు.





## అరెస్టయిన జనసేన నాయకులను విడుదల చేయాలి

**జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు**



విజయనగరం (ప్రభాతవార్త)

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల గొంతును ప్రభుత్వానికి తెలిపి, ప్రజలకు అండగా నిలిచి సహాయం చేయడానికి ఉత్తరాంధ్ర పర్యటనకు వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ప్రభుత్వం అప్రజాస్వామికంగా అడ్డుకోవడాన్ని, విజయనగరం జిల్లా నుండి విశాఖపట్నం జనవాణి కార్యక్రమానికి వెళుతున్న జనసేన నాయకులను ఇంటి వద్దనే నిర్బంధించడం, అరెస్టు చేయడాన్ని జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైఎస్ఆర్‌సిపి ఈ చిల్లర రాజకీయాలు పోలీసులపై ఒత్తిడి తెచ్చి చేస్తోందన్నారు. పోలీసులపైన, ప్రభుత్వంపైన అపారమైన గౌరవం జనసేనకు ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం మానుకోవాలన్నారు. అరెస్టయిన జనసేన నాయకులను, వీరమహిళలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

## రేషన్ డిపో సరుకులు మాయం

పాచిపెంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పద్మాపురం జిసిసి సేల్స్‌మాన్ అవినీతి అక్రమాలకు అమాయక గిరిజనులు ఫిర్యాదు మేరకు ఆదివారం డి.ఎస్.ఒ కార్యాలయం సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ సాలూరు సిఎస్‌డిటి రాజశేఖర్ దర్యాప్తు నిర్వహించారు. గత ఏడాది కాలంగా మాకు సక్రమంగా రేషన్ సరుకులు అందడం లేదని ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో భారీ అవినీతి బయట పడింది. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. రేషన్‌సరుకులు సక్రమంగా అందక విసుగు చెందిన ప్రజలు శుక్రవారం సంబంధిత డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఇటీవల కాలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన పాచిపెంట తహశీల్దార్ రాజశేఖర్ తక్షణమే స్పందించారు. సమగ్ర విచారణ జరిపించారు. డీలర్‌పై అవినీతి, అక్రమాలపై, మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్‌కు సమస్యను తెలియజేశారు. ఆయన తక్షణమే స్పందించి శనివారం సాయంత్రం డిపో తాళాలు పగలగొట్టించి అందులో సరుకులు ఉన్నాయా లేదా అన్నది పరిశీలించి వెంటనే తనకు తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో సరుకులు లేకపోవడంతో 210 క్వింటాళ్ల బియ్యం మాయం కావడంతో వెంటనే జెసికి విషయం తెలియజేశారు. సుమారు పదమూడు వందల కార్డు బియ్యం ఇవ్వాల్సి ఉండగా డిపోలో బియ్యం మాయం కావడంతో అందరూ అవాక్కయ్యారు. గత నాలుగు రోజుల నుంచి డీలర్ డిపోకి రాకపోవడంతో పరారీలో ఉండటంతో జిల్లా అధికారులు పాచిపెంట మండలం డిపో 2.8 నుంచి 120 క్వింటాళ్ల బియ్యం తీసుకొచ్చి పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డు వినియోగదారులు తక్షణమే బియ్యం పంపిణీ చేయాలని జెసి ఆదేశించారు. ఆదివారం అధికారులు సెలవు రోజు అయినప్పటికీ డీఎస్ఒ కార్యాలయం నుంచి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సాలూరు నుంచి సిఎస్‌డిటి బి.రాజశేఖర్, ఆర్.రామచంద్రరావులతో పాటు విఆర్ ఒ వచ్చి అమాయక గిరిజనులు సౌకర్యం దృష్ట్యా డిపో వద్ద వినియోగదారులకు రేషన్ సరుకులు అందించారు. ఇదిలా ఉండగా డిపోలో 210 క్వింటాళ బియ్యంతో పాటు 780 కిలోలు కందిపప్పు కూడా మాయం కావడంతో సంబందిత రెవెన్యూశాఖ అధికారులు తలలు పట్టుకున్నారు. విలువైన బియ్యం కందిపప్పు ఏమైనట్టని ఆందోళన చెందుతున్నారు. సంబదిత డీలర్‌పై క్రిమినల్ చర్యలతో పాటు, 6ఎ కేసు రెవెన్యూ రికవరీ చేపడతామని డిఎస్ఒ కిరణ్ కుమార్ తెలిపారు.

**ఇక్కడ ఇలా మరి అక్కడో..**

పద్మాపురం డిపో సేల్స్‌మేన్ మంచాల గౌతమ్‌కు పద్మాపురంతో పాటు రొడ్డవలస జెసిసి డిపోలో నిత్యావసర సరుకులు పంపిణీ అదనపు బాధ్యతలు జిసిసి అప్పగించింది. గతంలో అక్కడ కూడా ప్రజలు సంబందిత డీలర్‌పై తిరుగుబాటు చేశారు. సక్రమంగా డిపో తెరవడం లేదని, సరుకులు ఇవ్వడం లేదని అధికారులు ఫిర్యాదు చేశారు. అయితే ఇటీవల కాలంలో పద్మాపురం డిపోలో జరిగిన అవినీతి బట్టి చూస్తే మరి అక్కడ అంటే రొడ్డవలసలో కూడా జరిగి ఉండోచ్చనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామస్తులకు కూడా సక్రమంగా నిత్యావసర సరుకులు అందించలేదనేది అదికారులు వెళ్ళి విచారణ జరిపితే వాస్తవాలు బయటపడతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా గాయత్రి మాత ప్రాణప్రతిష్ట

కురుపాం, అక్టోబర్ 16 ప్రభాతవార్త



కురుపాం పురవీధులు ఆద్యాత్మిక శోభతో కళకలలాడాయి. నూతనంగా నిర్మించిన గాయత్రీ శక్తిపీఠంలో గాయత్రీ మాత విగ్రహానికి హరిద్వార్ నుంచి వచ్చిన దేవసంస్కృతి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ చిన్మయ సాంద్య ఆదివారం ఉదయం ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వేలాది మంది గాయత్రి అరాధకులకు మంత్రదీక్ష చేశారు. ప్రతిరోజూ ఎంతో కొంతసేపు గాయత్రీ మంత్ర పఠించడం వల్ల వ్యక్తిగతంగానే కాకుండా సమాజానికి మేలు జరుగుతుందంటూ ఆద్యాత్మిక ప్రసంగం చేశారు. కురుపాం చుట్టు పక్కల మండలాల నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి గాయత్రి ఆరాధకులు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. అనంతరం స్వయంగా 24 కుండీల మహయజ్ఞాన్ని చిన్మయ సాంద్య నిర్వహించారు. హరిద్వార్ నుంచి వేదపండితులు పరమానంద ద్వివేది, రామదాసు, శివాజీ, ఉత్తమ్ వైక్వాల్ ఇంకా శక్తి పీఠానికి పెద్దమొత్తంలో డోనేషన్ ఇచ్చిన హైదరాబాద్‌కు చెందిన పారిశ్రామికవేత్త ఎం.వి.ఎస్.రాజు పాల్గొన్నారు. అన్నప్రసాదం వితరణ చేశారు. స్థానిక పరివార్ సభ్యులు గురుమూర్తి, ఆదినారాయణ తదితరులు యజ్ఞం చేశారు.

## తోటపల్లి దేవాలయ పునరుద్దరణకు ప్రతిన పూనిన భక్తులు

గరుగుబిల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ఆరు దశాబ్దాల తోటపల్లి దేవాలయాల వైభవాన్ని పునర్‌వికాసానికి కృషి చేయాలని భక్తులు ప్రతిజ్ఞ చేశారు. ఆదివారం తోటపల్లి దేవాలయాల ప్రాంగణంలో వందలాది భక్తుల సమక్షంలో భక్తుల ఆత్మీయ సభలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, స్వామివారి గత వైభవాన్ని నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా వారు కొన్ని కీలక అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. యాభై మందితో సేవాట్రస్టు ఏర్పాటు చేయాలన్నారు. ముగ్గురితో జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ తయారు చేసి నిధులు సేకరించాలన్నారు. ఎండోమెంట్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పునర్‌వైభవానికి సంసిద్ధం కావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం, వీరఘట్టం, కురుపాం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ మండలాల నుంచి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పూర్వ దాతలు పాల్గొన్నారు.

## కేంద్ర ఆసుపత్రిపై మహారాజు పేరు తొలగించామని తప్పుడు ప్రచారం చేస్తున్న అశోక్ గజపతిరాజు క్షమాపణ చెప్పాలి

**డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి**

విజయనగరం (ప్రభాతవార్త)



జిల్లా కేంద్ర ఆసుపత్రిపై మహారాజు పేరును తొలగించామన్న తప్పుడు ప్రచారంపై ప్రజలకు అశోక్ గజపతిరాజు క్షమాపణలు చెప్పాలని, అదేవిధంగా ఈ విషయమై బహిరంగ చర్చకు లోకేష్ ముందుకు రావాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సవాల్ విసిరారు. జిల్లా కేంద్రాసుపత్రిని ప్రభుత్వ స్థలంలో నిర్మించినప్పటికీ, ప్రజలలో తప్పుడు భావన కలిగించేవిధంగా అశోక్ గజపతిరాజు వ్యాఖ్యలు ఉన్నాయని, అందుకు నిరసనగా ఆదివారం వైసీపీ శ్రేణులు నల్ల దుస్తులు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. జోనల్ కార్యాలయం నుండి కేంద్రాసుపత్రి ఆవరణ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రజలకు జిల్లా కేంద్రాసుపత్రి విషయంలో స్పష్టమైన సమాచారాన్ని ఇస్తూ, ప్రజలను మభ్యపెట్టే విధంగా తప్పుడు విషయాలను బహిర్గత పరుస్తున్న చంద్రబాబు, లోకేష్, అశోక్ గజపతిరాజు తీరును తప్పుపట్టారు. గతంలో ప్రభుత్వ రికార్డులు ప్రకారం జిల్లా కేంద్రాసుపత్రిగానే నమోదై ఉందన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఆసుపత్రి శంకుస్థాపన ప్రారంభోత్సవాలను ఆనాటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేయగా ఆయా శిలాఫలకాల పైన కూడా కేంద్రాసుపత్రి అని మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఆ తర్వాత క్రమంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మహారాజా కేంద్రాసుత్రిగా మార్పు చేశారని చెప్పారు. అయితే పివిజి రాజుపై తమకున్న గౌరవభావంతో అభ్యంతరం చెప్పలేకపోయామన్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రానికి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు కావడంతో ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ నుంచి మార్పు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే గతంలో ఉన్న రికార్డులు ఆధారంగా జిల్లా సర్వజన ఆసుపత్రిగా మార్పు చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై గత పది రోజుల క్రితం తాము సవివరమైన ప్రకటన చేసినప్పటికీ ఆరోపణలు చేసిన అశోక్ గజపతిరాజు తప్పును ఇప్పటివరకు ఒప్పుకోలేదన్నారు. ప్రభుత్వ భూమిపై ఆసుపత్రి నిర్మాణం జరిగిందని అయితే రాజులు ఆస్తులలో ఆసుపత్రి నిర్మాణం జరిగినట్లు లోకేష్ ట్వీట్లు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఇప్పటికైనా తమ తప్పును ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు రావాలని లోకేష్‌కు సవాల్ విసిరారు. ఇప్పటికైనా పేరు మార్పు రాజకీయాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

మెంటాడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త



గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మెంటాడ గ్రంథాలయ శాఖాదికారి ఎం.త్రినాద అన్నారు. ఆదివారం విద్యార్థులు పెద్దఎత్తున రావడానికి తల్లిదండ్రులు వద్దకు వెళ్ళి చదువు గురించి గ్రంథాలయానికి రావడానికి ఆకట్టుకుని విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేపట్టారు. గ్రంథాలయాలలో సెలవు దినాలలో విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం చేపట్టినా సంగతి అందరికీ విదితమే. ఇందులో భాగంగా సెలవులు రోజుల్లో ప్రతిష్టాత్మకంగా గ్రంథలయ శాఖాధికారి త్రినాద్ కృషి చేయడం అమోఘం అని నిరుద్యోగులు, పాఠకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వలంటీర్లు బొద్దల రామునాయుడు, వర్రి నారాయణరావు, పాఠకులు వి.ప్రసాద్, టి.సత్యనారాయణ, జి.శేఖర్, పి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం మంజూరు

గరుగుబిల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల శ్రేయస్సు నుద్దేశించి కొత్తూరులో రైతుభరోసా కేంద్రం నిర్మాణానికి రూ.21.80 లక్షలు మంజూరైనట్లు మండల ఇంజనీరింగ్ అధికారి ఫరూక్ ఎం.డి తెలిపారు. ఈ కేంద్ర నిర్మాణానికి కొత్తూరు సర్పంచ్ డి.రజని ఆధ్వర్యంలో సంబందిత ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించుటకు సర్వే నెం 18లో మూడో భాగం 0.05 సెంట్లు భూమిలో మార్కింగ్ ఇచ్చారు. మండల తహశీల్దార్ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిని పరిశీలించి సర్వే నెం 18/3లో 0..05 సెంట్లు భూమి కేటాయించడం జరిగింది. సర్పంచ్ డి.రజని మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతులనుద్దేశించి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను నిర్ణయించి గ్రామ సమీపంలో రైతుభరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం రైతుకు ఎంతో శ్రేయస్సు అని కొనియాడారు. ఎ.ఇ ఫరూక్ ఎం.డి మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి మార్చి 2023లోగా పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.సంతోష్‌కుమారి, టి.ఎ.ఎస్ ఈశ్వరరావు, సర్వేయర్ జి.సింహాచలం పాల్గొన్నారు.

## పరిపాలన వికేంద్రీకరణే ఉత్తరాంధ్ర అభివృద్ధి

బొబ్బిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త



పరిపాలన వికేంద్రీకరనే ఉత్తరాంధ్ర అభివృద్ధి అని వక్తలు ముక్త కంఠంతో పిలుపు నిచ్చారు. ఆదివారం బొబ్బిలి పట్టణంలో కళాభారతి ఆడిటోరియంలో నియోజక వర్గ స్థాయి విశాఖ పరిపాలన రాజధానిగా చేయాలని మున్సిపల్ చైర్మన్ సావువెంకట మురళీకృష్ణరావు అధ్యక్షతన చర్చావేదిక నిర్వహించారు. దీనికి అన్నిపార్టీలు, అన్నివర్గాలకు చెందిన వక్తలను ఆహ్వానించారు. వీటికి ముఖ్యఅతిధిగా బొబ్బిలి శాసన సభ్యులు శంబంగి వెంకటచినఅప్పలనాయుడు విచ్చేశారు. ఈ సందరర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఎంతకాలం అభివృద్ధి చెందకుండా ఉండాలని ప్రశ్నించారు. హైదరాబాద్ రాజధానిగా ఉన్నప్పుడు, అన్నిజిల్లాలు అభివృద్ధి చెందాయి. ఉత్తరాంధ్రా సరైన పరిశ్రమ రాలేదని ఆవేదన చెందారు, ఇక్కడ ఉన్నవారు అంతా సౌమ్యులు పేదవారు విజయవాడ పరిసరప్రాంతాల్లాగా అభివృద్ధి చెందలేదని అన్నారు. వెనుకబడిన జిల్లాలకు గతంలో ఏ ప్రభుత్వం అభివృద్ధి చేయలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆలోచనతో ఒక్క అమరావతే అబివృద్ధి చేయాలంటే వేలకోట్లు డబ్బు ఖర్చు అవుతుంది .అదే విశాఖ రాజధాని చేస్తే కొద్ది ఖర్చుతో పరిపాలన రాజధానిగా తీర్చిదిద్దవచ్చుని ఎమ్మెల్యే అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానికి 30వేల ఎకరాలు నిర్మాణంకు ఖర్చు1వెయ్యి.90వేల కోట్లు ఖర్చు అవుతుందని 5 సంవత్స రాలలో తాక్కిలిక రాజధాని పేరుతో 5వేల 6వంద 74 కోట్లు ఖర్చు చేశారని 2వేల 500 కోట్లు భకాయులు ఉంచారని అన్నారు. విశాఖ రాజధానికి ఉత్తరాంద్రా నాయకులు అంతకట్టుబడి ఉన్నామని అన్నారు. విశాఖ రాజధానికి అన్నివిధాల సహజవనరులు ఉన్న ప్రదేశమని విమానాశ్రమం, సహజవాడరేవు, అన్ని రాష్ట్రాలకు కలుపుకొని ఉన్న రోడ్డు మార్గం అన్నిటికి మించి ప్రభుత్వ భూలు కలిగిన ప్రాంతం తక్కువ ఖర్చుతో తొందరగా ఎక్కువ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేజరిగితే ఉత్తరాంధ్రా ప్రజల అభివృద్ధి జరగడం ఖాయమని అన్నారు. మనమంతా ఒక్కటై ముఖ్యమంత్రికి ఆలోచనకి ఉతమివ్వాలని, మనతోపాటు ప్రతీఒక్కరు చేయకల పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీనాయకులు శంబంగి వేణు గోపాలనాయుడు, అన్ని మండలాకు చెందిన జెడ్పీటీసిలు సంకిలిశాతం కుమారి, ఎంపిపిలు, న్యాయవాదులు, ఇతర పార్టీలకు చెందినవారు పాల్గొన్నారు.

## విశాఖ రాజధాని అయితే ఈ ప్రాంతం అభివృద్ధి, అవసరాలు తీరుతాయి

**- ఎన్నికల్లో ఓట్లు కోసమే పివిజి పేరును అశోక్ స్మరిస్తున్నారు - ఇంగ్లీష్ ఆయనకే కాదు అందరికీ వచ్చు**

**వైకాపా జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



విజయనగరం (ప్రభాతవార్త)

విశాఖ పరిపాలనా రాజధానిగా కావడం చారిత్రక అవసరమని వైకాపా జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. విశాఖ రాజధానిగా కావాలని కోరుతూ ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను విశాఖలో నిర్వహించిన గర్జన ద్వారా బలంగా చెప్పగలిగామన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన గర్జన విజయవంతమైందన్నారు. వివిధ సంస్థల నుండి ప్రజలు, మేధావులు, పార్టీ నాయకులు, మంత్రులు విశాఖ రాజధానిగా ఎందుకు చేయాలో ఈ గర్జన ద్వారా ప్రజలకు వివరించామన్నారు. అమరావతి నుండి అరసవల్లికి పాదయాత్ర చేస్తున్న రైతులు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిని లాక్కోవడం సరైనది కాదని పేర్కొన్నారు. పాదయాత్ర చేసుకుంటే తప్పులేదని కానీ అమరావతే అభివృద్ధి కావాలని ఈ ప్రాంతం అభివృద్ధి కాకూడదని పాదయాత్ర చేయడంలో అర్థం లేదన్నారు. మూడు రాజధానుల వలన రాష్ట్రమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. విశాఖ గర్జన కార్యక్రమం నుండి తిరిగి వెళుతున్న పార్టీ నాయకులు వైవి సుబ్బారెడ్డి, మంత్రుల వాహనాలపై ఎయిర్ పోర్టు ప్రాంతంలో జనసేన కార్యకర్తలు చేసిన దాడిని ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విశాఖ అనువైన ప్రాంతమని, రాజధాని కావడం చారిత్రక అవసరమని చెబుతూ, ఇది సాధించేందుకు ఎన్ని అవాంతరాలు, అడ్డంకులు, ప్రతిబంధకాలు ఎదురైనప్పటికీ ఉత్తరాంధ్ర ప్రజల బ్రతుకు పోరాటంతో సమానమన్నారు. రాజధాని ఏర్పాటు అవసరమని చెప్పారు. విశాఖపట్నంలో టీడీపీ నాయకత్వం నిర్వహించిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు చేసిన ఆరోపణలను, వ్యాఖ్యలను జెడ్పి చైర్మన్ తీవ్రంగా ఖండించారు. మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు హేళనగా మాట్లాడిన తీరును ఆక్షేపించారు. వెనుకబడిన ప్రాంతంలో ఉన్నవారెవరికీ ఇంగ్లీష్ రాదనుకోవడం, ఆయన ఒక్కరికే ఇంగ్లీష్ వచ్చునుకునే ధోరణిని తప్పుపట్టారు. యాస్పిరెంట్ జిల్లాలు అంటూ అశోక్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, ఆంగ్లంలో మాట్లాడినంతమాత్రాన ఎవరికీ తెలియదని హేళనగా చూడడం ఖండిస్తూ 2018లో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే విజయనగరం, విశాఖ రూరల్, వైఎస్ఆర్ కడప జిల్లాలను యాస్పిరెంట్ జిల్లాలుగా కేంద్రం ప్రకటించిందన్నారు. ఆ విషయం ఆయనకు తెలియకపోవడం విడ్డూరమన్నారు. ఇటీవల కాలంలో యాస్పిరెంట్ జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయో ఇండికేటర్స్‌ని కేంద్ర బృందం జిల్లాస్థాయిలో ఏవిధంగా సమీక్షిస్తోంది, పరిశీలన చేసింది తెలుసుకుని మాట్లాడితే బాగుండేదన్నారు. మూడు నెలలకు ఒకసారి నితి అయోగ్ అధికారులు 30 ఇండికేటర్‌లో జిల్లా ఏమేరకు ప్రగతి సాధించింది పరిశీలించి అవార్డులు ఇస్తుందని చెప్పారు. 2020లో కేటగిరి-2, 2021 కేటగిరి-1లో విద్య, వైద్యం, ఫుడ్ అండ్ న్యూట్రీషన్ విభాగాల్లో విజయనగరం జిల్లా ప్రగతి సాధించిందన్నారు. ఇందుకుగాను కేంద్రం నుండి రెండు కేటగిరీల కింద 15 కోట్లు వస్తాయని చెప్పారు. ఆ నిధులతో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అందరూ అక్షరాస్యులు కావాలని ఆనాడు కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు ద్వారపూడిలో ప్రారంభించిన చిట్టి గురువులు కార్యక్రమంలోని ఉద్దేశ్యాన్ని, భావాన్ని తీసుకుని ఈ ప్రభుత్వం జిల్లాలో చిట్టిగురువులు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, అది ఈ ప్రభుత్వం, ఈ ప్రాంత ప్రజాప్రతినిధులకు జిల్లా పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. మాన్సాస్ చైర్మన్‌గా అశోక్ గజపతిరాజు ఉన్న కాలంలో ఎటువంటి విద్యాసంస్థను తీసుకురాలేని ఆయన స్వదస్తూరితో మెడికల్ కాలేజీ వద్దని మాత్రం రాసారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓట్లు కోసమే స్వర్గీయ పివిజి రాజు పేరును స్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత ప్రజలందరూ ఇంగ్లీష్‌లో మాట్లాడాలనే పట్టుదలతో నాడు-నేడు ద్వారా పాఠశాలలు, కాలేజీలు అభివృద్ధి చేయడమే కాకుండా విద్యార్థులకు ఆంగ్లంలో బోధించడం జరుగుతోందన్నారు. అవమానాలు, హేళనల నుండి ఉద్యమాలు వచ్చాయని, తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కేసీఆర్ చూపించిన చొరవ, తెగువ అటువంటిదేనన్నారు. ఆ తరహాలో విశాఖను రాజధానిగా సాధించేందుకు ఎటువంటి హేళనలు, ప్రతిబంధకాలు, అడ్డంకులు వచ్చినా సాధించే వరకు అన్ని వర్గాలను కలుపుకొని పోరాడతామన్నారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు గత కొన్నేళ్లుగా జిల్లాలో కనిపంచకుండా విశాఖలో ఉంటూ జిల్లా గురించి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం సేకరించిన 2700 పైచిలుకు ఎకరాల్లో ప్రభుత్వం తన వద్ద ఉంచుకున్న 550 ఎకరాల్లో ఐటి, ఇతర ఉపాధి పరిశ్రమలను ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. మూడున్నరేళ్లుగా జిల్లాలో ఏం జరుగుతుందో మాజీ కేంద్ర మంత్రి తెలుసుకోకపోవడాన్ని జెడ్పి చైర్మన్ తీవ్రంగా ఆక్షేపించారు. ఈ సమావేశంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎంను కలిసిన జిల్లా కలెక్టర్

సాలూరు, అక్టోబర్ 16 ప్రభాతవార్త



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజన్నదొరని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అడ్వాన్సుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం డిప్యుటీ సిఎం నివాసానికి వెళ్ళి కలిసిన అనంతరం మన్యం జిల్లా అభివృద్ధి, పరిస్థితులపై ఇరువులు కాసేపు చర్చించారు. అంతేకాకుండా గిరిశిఖర గ్రామాల అభివృద్ధిపై ఇంకా వారి సంక్షేమంపై మాట్లాడుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన అందరికీ అందేవిధంగా ప్రణాళిక బద్దంగా పాలన కొనసాగాలని డిప్యూటీ సిఎం కలెక్టర్‌కు తెలియజేశారు.

## అమ్మవారి తెప్పోత్సవం ట్రైయల్ రన్

విజయనగరం (ప్రభాతవార్త)



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానో త్సవాలలో భాగంగా ఈనెల 18వ తేదీ మంగళవారం పెద్ద చెరువులో నిర్వహించే తెప్పోత్సవంపై దేవస్థానం, రెవెన్యూ యంత్రాంగం ఆదివారం సాయంత్రం ట్రైయల్ రన్ నిర్వహించారు. హంస ఆకృతిలో తీర్చిదిద్దిన పడవపై (తెప్ప) అధికారులు, అమ్మవారి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు, ఈ ట్రయల్ రన్‌లో పాల్గొని పరిశీలించారు. వనంగుడి సమీపంలోని పెద్ద చెరువు నుండి బయలుదేరిన తెప్ప ఎన్‌సిఎస్ రోడ్డును ఆనుకొని ఉన్న భాగం, పెద్ద పోస్టాఫీసు సమీపంలోని పెద్ద చెరువు ప్రాంతం వరకు వెళ్లి వెనుకకు తిరిగి వచ్చింది. సుమారు అరగంటసేపు తెప్పను అధికారులు పరిశీలించారు. మంగళవారం సాయంత్రం అమ్మవారి తెప్పోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు, రెవెన్యూ అధికారులు తెలిపారు.

## యువత చెడు మార్గాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

వేపాడ, అక్టోబర్ 16 ప్రభాతవార్త



బంగారు భవిష్యత్‌కు ప్రథమ దశలో యువత యుక్త వయస్సులో చెడు మార్గాలకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని వల్లంపూడి ఎస్.ఐ కోనేటి రాజేష్ అన్నారు. శనివారం ప్రభుత్వం జూనియర్ కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులకు మాదక ద్రవ్యాలు బారిన పడకుండా ఉండేందుకు పలు అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు భవిష్యత్‌కు ప్రథమ మెట్టు లాంటి యుక్తవయస్సులో మాదక ద్రవ్యాలు చెడు మార్గాల వైపు మనస్సును వెళ్ళనీయకుండా క్రమశిక్షణతో చదువుకుంటే జీవితం దన్యవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు, అద్యాపక సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ స్బిబంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అక్రమ రవాణా చర్యలు తప్పవు

పాచిపెంట, అక్టోబర్ 16 ప్రభాతవార్త



మత్తుపదార్థాల మద్యం, గుట్కా, ఖైనీలు, గంజాయి, నాటుసారా అక్రమ రవాణాలకు ఎవరైనా పాల్పడితే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్.ఐ మామిడి వెంకటరమణ హెచ్చరించారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ ఈరోజు తెల్లవారి పద్మాపురం జంక్షన్ వద్ద 700 నాటుసారా ప్యాకెట్లతో అక్రమ రవాణా ద్విచక్ర వాహనం మీద తరలిస్తుండగా పోలీసులు పట్టుబడినట్టు ఆయన తెలిపారు. పాచిపెంట గ్రామానికి చెందిన సి.హెచ్ చిన్నారావును పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. పాచిపెంట గ్రామానికి చెందిన సి.హెచ్.చిన్నారావును పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఆయన తెలిపారు. సమాచారం మేరకు పోలీసులు పద్మాపురం జంక్షన్ వద్ద నిరీక్షించినట్టు తెలిపారు.



## వాహనాల తనిఖీ

రామభద్రపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త

ఎస్పీ ఆదేశాలు మేరకు రామభద్రపురం ఎస్.ఐ సురేందర్‌నాయుడు నాలుగు రోడ్ల కూడలిలలో వాహన తనిఖీ నిర్వహించారు. ఒడిశా నుంచి మరికొన్ని పీడిత ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న మత్తు పదార్థాలను గంజాయి సరఫరాను నిలువరించేందుకు తనిఖీ చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

# విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

## వెంపటి నృత్యోత్సవ్ శాస్త్రీయ కళాకారులతో వెంపటి చినసత్యం జయంతి వేడుకలు

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఇక్కడ బాలయ్యశాస్త్రి లేఔట్‌లో ఉన్న ఒక ప్రయివేటు ఫంక్షన్ హాలులో పద్మభూషన్ వెంపటి చినసత్యం 93వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మందికి పైగా విద్యార్థులు తమ శాస్త్రీయ నృత్యాలుతో అద్యంతం అలరించారు. కూచిపూడి జనపదం, భారతనాట్యం ఇలా అనేక నృత్యాలుతో కళాకారులు తమ ప్రావీణ్యాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా పలువురు గురువులకు అత్యుత్తమ అవార్డులను అందజేశారు. ప్రశంసాపత్రం జ్ఞాపికతో సత్కరించారు. తొలుత వెంపటి చినసత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు గౌరవ అతిధిగా హాజరై మాట్లాడుతూ శాస్త్రీయ కళలను ప్రతీ ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. కావున శాస్త్రీయ నృత్యాలను మరింత ఉన్నతంగా పభుత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతకులు కె రమణరావుతో పాటు సినీ డైరెక్టర్ యాద్‌కుమార్ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకులు ఆర్ నాగరాజు పట్నాయక్, విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శ శివజ్యోతి కాళీ ప్రసాద్ తదితరులంతా పాల్గొన్నారు. అతిధులందరిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. వెంపటి చినసత్యం సేవలను వీరంతా కొనియాడారు.

## సినీనటుడు సుమన్‌కు ఫ్రౌడ్ ఆఫ్ ఇండియా అవార్డు బహూకరణ

**జర్నలిస్టుల సత్కారం జీవితంలో మరపురానిది -మీడియా అవార్డుల, ఉపకారవేతనాలు గోడపత్రిక ఆవిష్కరణ**

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ప్రముఖ సినీనటుడు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిన సుమన్ సేవలను గుర్తించి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గం ప్రౌడ్ ఆఫ్ ఇండియా అవార్డును ప్రధానం చేసింది ఆదివారం డాబా గార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సుమన్‌ను ఘనంగా సత్కరించి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ జర్నలిస్టులు చేసిన ఈ జాతీయ సత్కారం తన జీవితంలో మరపురానిది అన్నారు. ఇప్పుటివరకు ఎన్నో అవార్డులు పురస్కారాలు పొందినప్పటికి విశాఖ జర్నలిస్టులు తన సమాజిక సేవలను గుర్తించి ఫ్రౌడ్ ఆఫ్ ఇండియా అవార్డు అందజేయడం గర్వంగా ఉందన్నారు. తాను జీవితాంత విశాఖ జర్నలిస్టులను గుర్తు పెట్టుకునే విధముగా ఈ అవార్డు నిలిచి పోతుందన్నారు. సినీనటుడిగా అనుకకొకుండా రంగ ప్రవేశం చేశానని తొలుత కరాటే క్రీడాకారుడిగా మాత్రమే అందరికీ పరిచయం అన్నారుతనకు అనేక సినిమాల్లో అవకాశం కల్పించారన్నారు. తాను రాముడు కృష్ణుడు, సత్యనారాయణస్వామి, ఇలా ఏ రూపములో నటించి అంతా భగవంతుని కృపగా భావిస్తున్నట్లు చెప్పారు. అందువల్ల కరాటే పోటీల్లో జాతీయ అంతర్జాతీయ టోర్నమెంట్‌లు నిర్వహించగలిగామన్నారు. కోవిడ్ సమయంలో జర్నలిస్టులు అందించిన సేవలు మరపురాని వన్నారు. ఏ ప్రాంతంలో షూటింగ్ ఉన్న విశాఖ నుంచి ఆహ్వానం అందగానే ఇక్కడకు రావాలని భావిస్తానన్నారు. విశాఖకి ఆ సత్తా వుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఎవరు ఏం చేసినా అది చాలా తక్కువ అన్నారు. కోవిడ్ సమయంలో జర్నలిస్టులు అందించిన సేవలు అత్యంత ప్రశంసలు పొందాయన్నారు. గౌరవ అతిథిగా హాజరన వీఎంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ సినీ రంగంలో ఎన్నో సందేశాత్మక చిత్రాలను అందించిన సుమన్ తన చేతుల మీదుగా సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ వివిధ రంగాల్లో పలువురు ప్రతిభావంతులను గుర్తించి అటువంటి వారిని సత్క రింపకోవడం సంతోషంగా భావిస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ పాలక వర్గం పూర్తి స్థాయిలో పనిచేస్తుందన్నారు. ఈనెల 30న మీడియా అవార్డులు ప్రధానం ఉపకార వేతనాల పంపిణీ వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యదర్శి దాడి రవికుమార్ మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్‌లు మాట్లాడుతూ ప్రతిభావంతులైన జర్నలిస్టులను ప్రతియేటా సత్కరించడం జరుగుతుందన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వైవీ ఎస్ మూర్తి ఆడిటోరియంలో 30న ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. సినీ నటుడు సుమన్ తమ ఫోరమ్ ద్వారా సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మీడియా అవార్డు ఉపకారవేతనాల గోడ ప్రతికను సుమన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గ సభ్యులు ఎం ఎస్ ఆర్ ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు పి దినకర్, నరవల మాధవ్ రావు, గయాజ్, డొంగ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ త్రైవార్షిక సమావేశం

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ విజయవాడ యూనిట్ త్రైవార్షిక సమావేశాన్ని హోటల్ మినర్వా గ్రాండ్ లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏఐపీఎన్‌బిఓఏ నుంచి కేంద్ర నాయకులు కామ్రేడ్ దిలీప్ సాహో జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రవిచంద్రన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కుమార్ కోశాధికారి ఉదయ్‌కుమార్, ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ, శివమోహన్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ తెలంగాణ కామ్రేడ్ జి వెంకన్న జోనల్ సెక్రటరీ పీఎన్‌బిఓసీఎన్‌ఎట్‌బిఈబబ్లుపి, వైవి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఏఐబిఓసిలు సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జనాబ్ మహ్మద్ మక్సూద్ అలీ సాహెబ్, జోనల్ మేనేజర్, ప్రారంభించారు.



ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ కార్పొరేట్ లక్ష్యాలు, ఆవశ్యకత గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. రుణ వసూళ్ల ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. అధికారులు తమ విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన నొక్కి చెప్పారు. ఇందులో భాగంగా కామ్రేడ్ దిలీప్ సాహా బ్యాంక్ బచావ్ ఆందోళనలో భాగంగా జాతీయ బా ్యంకుల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. వివిధ నిరసన చర్యల అమలు ద్వారా ఇప్పటివరకు పాక్షికంగా విజయవంతమయ్యామని ప్రైవేటీకరిం చే చర్య అటకెక్కింది కానీ సమస్య పూర్తిగా మూసివేయబడలేదు అని సభాముఖంగా తెలిపారు. కావున అధికారులందరూ ప్రైవేటీకరణ విధానం ద్వారా జరగబోయే నష్టాన్ని ప్రజల వద్దకు చేర్చి ప్రజలను చైతన్యవంతులుగా చేయవలసినదిగా పిలుపునిచ్చారు. వై వి సత్యనారయణ ఏఐబిఓసి సెక్రటరీ ప్రసంగిస్తూ ప్రభుత్వం తమ ప్రాయోజిత పథకాల అమలు కోసం ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల సేవలను ఉపయోగించుకుం టుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వ రంగ బ్యాంకులు వెన్ను దన్నుగా నిలుస్తున్నాయి ప్రధానమంత్రి జన్‌ధన్ ఖాతాలను గమనించినట్లుయితే జూన్ 1922 నాటిక మొత్తం 45, 72 కోట్ల లబ్ది దారులలో 36,02 కోట్ల లబ్ధిదారులు (78.79/) ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి 8.40 కోట్ల లబ్ధిదారులు గ్రామీణ బా ్యంకుల నుంచి లబ్ది పొందియున్నారు. ప్రైవేట్ బ్యాంకులు ద్వారా ఏ ఉద్దేశంతో బ్యాంకుల జాతీయకరణ జరిగిందో దానిని విస్మరించడం అవుతుంది బడుగు బలహీన వర్గాలు ఆర్ధికంగా వెనుకబడిన వర్గాల చేయూత సమసిపోతుందని, బ్యాంకులు జాతీయకరణ ప్రాముఖ్యత గురించి సభాముఖంగా తెలియజేశారు. ఈ సదస్సులో సర్కిల్ నాయకులు కామ్రేడ్ షేక్ గౌస్, ప్రెసిడెంట్ పగడాల నారయ్య, సర్కిల్ సెక్రటరీ ఏజీఎస్ ఏపీ కె చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ వి సుమన్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ ధోని శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శి బి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి బి హరికృష్ణ, కోశాధికారి ఎస్ సుబ్రహ్మణ్యం ఉపకోశాధికారి కె వెంకటేశ్వరరావు కోట నరేష్, జయచంద్రారెడ్డి, సభ్యుడు జి కిరణ్ కుమార్, బాలరెడ్డెమ్మ, సభ్యురాలు ప్రముఖులు సర్కిల్ నాయకులు విశ్రాంత సోదరులు, కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష విశాఖ రాజధాని

**మానవహారం నిర్వహణ -అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి**

**-రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్దతుగా జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసీ) పిలుపు మేరకు పంచాయితీరాజ్ శాఖ మంత్రి రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో దేవరాపల్లి లో మానవహారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. రాజధాని ని కోరే రైతులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త





కెవిఆర్ ఎస్టేట్స్ ప్రజెంటేషన్ ఆల్ ఇండియా టెన్షన్ కన్ కరాటే క్రీడల పోటీలు ఫైనల్స్ వేడుకలో విశాఖ స్వర్ణభారతి ఇన్డోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ముఖ్యఅతిధిగా మరియు అతిథులుగా మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ సుమన్ కాయల సూరారెడ్డి పాల్గొన్నారు. కాయల వెంకటరెడ్డికి శాలువ పూల మాలలతో సత్కరించడం జరిగినది. అనంతరం సుమన్ సన్మానించడం జరిగినది కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడాకారులను గుర్తించడంలో సహాయ సహకారాలు అందించడంలో ముందుంటారు. అందువలన నాకు కూడా క్రీడాకారులు అంటే ఎంతో అభిమానం ముఖ్యంగా యువతీ యువకులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి మన రాష్ట్రనికే కాదు దేశానికి కూడా మంచి పేరు తీసుకురావాలి అన్నదే నా కోరిక అందుకే అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అని తెలియజేశారు.

## విశాఖ గర్జనకు వచ్చిన గాజువాక నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

**ఎయిర్‌పోర్టులో దాడిని వ్యతిరేకిస్తున్నాం : తిప్పల దేవన్‌రెడ్డి**

గాజువాక, అక్టోబర్16, ప్రభాతవార్త



విశాఖ గర్జనకు తరలి వచ్చిన గాజువాక నియోజకవర్గ ప్రజలకు గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే విశాఖ గర్జన ముగించుకొని తిరుగు ప్రయాణమయిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి ఆర్‌కె రోజా, జోగి రమేష్‌లపై జనసైనికులు చేసిన దాడిని ఖండిస్తున్నామని, వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ తలపెట్టిన గర్జన విజయవంతం కావడంతో తట్టుకోలేక ఇలా చేసారని దేవన్‌రెడ్డి ఆరోపించారు. జనసేన, తెలుగుదేశం, బీజెపి పార్టీల నాయకులు అందరూ కూడా వికేంద్రీకరణ అడ్డుకోవడం చాలా దుర్మార్గమని ఇలాంటి దుర్మార్గులుకు విశాఖ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. జనసేనలో ఓటు హక్కులేని పిల్లలును తీసుకువచ్చి దుర్మార్గంగా అవగాహన లేని ఆరోపణలు చేస్తే వైసీపీ చూస్తూ ఊరుకోదని తగిన గుణపాఠం చెప్పి తీరుతుందని హెచ్చరించారు. పల్లా చినతల్లి, మస్తానప్ప, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, మార్టుపూడి పరదేశి పాల్గొన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ- విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అనే అంశంపై**

## -వ్యాసరచన పోటీలు - చైతన్య స్రవంతి సంస్థ

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



అధికార వికేంద్రీకరణ వల్లే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని అన్ని సదుపాయాలు ఉన్న విశాఖ పరిపానా రాజధానిగా ఉండాలని ఈ ప్రాంత యువతీ యువకులు, ప్రజలు కోరుకుంటున్నారని చైతన్య స్రవంతి ఆధ్యక్షురాలు షిరీన్ రహామాన్ అన్నారు. విశాఖ పాత నగరంలో గల ఎం వి డి ఎం స్కూల్ ఎదురుగా ఉన్న ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఉదయం చైతన్య స్రవంతి సంస్థ ఆద్వర్యంలో అభివృద్ధి వికేంద్రీకరణ, విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 175మంది యువతీ యువకులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈపోటీలకు మాజీ ఎమ్మెల్యే వైకాపా సీనియర్ నాయకులు, డా.ఎస్ఏ రహామాన్ నాగార్జున యునివర్సిటీ పూర్వ వైస్ ఛాన్స్‌లర్ బాల మోహన్‌దాస్, ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షులు, విజన్ దినపత్రిక ఎడిటర్ ఎస్ ఎస్ శివశంకర్, కార్పొరేటర్ సాదిక్, ఈ వ్యాసరచన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలు ప్రధమ బహుమతి ఆసియా బేగం, ద్వితీయ బహుమతికే భవ్య, తృతీయ బహుమతులు జి సూర్య, బి సహనాయి, ప్రోత్సాహక బహుమతులు పి వసంత్, మహమ్మద్ ముస్కాన్, పి లహరి, వి గోపీచంద్, టి.వేగ్నేష్, జి.సంతోషి భవాని ఎస్ ఉషశ్రీ అబీద అందుకున్నారు. ఈ సందర్భంగా డా.షరీన్ రెహమన్ అధ్యక్షురాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణ వల్ల అన్ని ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని అందుకే అన్నిరాష్ట్రాలు అధికార విఏంద్రీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నాయని చెప్పారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెక్కు అందించిన పవన్‌కళ్యాణ్**



పరవాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉండనుందని ఆ పార్టీ అద్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సురెన్సు ప్రీమియం కట్టిన శీటంరెడ్డి రాంబాబు ప్రమాదవశాత్తు మరణించడంతో అతని భార్యకు 5 లక్షల రూపాయల చెక్కును పార్టీ అద్యక్షులు పవన్‌కళ్యాణ్ చేతులు మీదుగా అందించామని జివిఎంసి 79వ వార్డు దేశపాత్రునివానిపాలెం జనసేన నాయకులు పిల్లా శివకృష్ణ తెలిపారు. దేశపాత్రునివానిపాలెంకు చెందిన రాంబాబు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ ప్రమాదవ శాత్తు మృతి చెందారని తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో క్రియాశీల కార్యకర్తలకు పార్టీ ఇన్సురెన్సు చేయించడంతో రాంబాబు భార్య భాగ్యలక్ష్మికి 5 లక్షల రూపాయల చెక్కును విశాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అద్యక్షులు పవన్ కళ్యాణ్ చెక్కు అందజేసి రాంబాబు భార్యకు పార్టీ పరంగా అండగా ఉంటామని చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్త లేక పోయిన అతని కుటుంభాన్ని ఆదుకున్న పార్టీని, ఇక్కడి జనసేన నాయకులను పలువురు అభినందించారు.

**బ్రిక్ వాల్ డెవెలోపర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆశ్రమంలో**

## పిల్లలకు బుక్స్ జామెట్రీ బాక్స్‌ల పంపిణీ

అల్లిపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త



బ్రిల్ వాల్ డెవెలోపర్స్ కంపెనీ యాజమాన్యం ఆదివారం నాడు డైరీ ఫోరమ్ లోగల ఆనంద మార్గ్ ఆర్ఫానైజ్ హోంలో పిల్లలకు బుక్స్ జామెట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గసాడా జెన్నిఫర్, సీఈఓ ఎనుగంటి ధనరాజ్ మాట్లాడుతూ సంస్థ నుంచి ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతివారం జరుపుతామని అలాగే మా సంస్థ నుంచి ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి వారం జరుపుతామని అలాగే మా సంస్థ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మానవసేవే మాధవసేవ అని ముందుకు వెళ్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అలాగే మధ్యతరగతి కుటుంబాకు ఇల్లు కొనుక్కోవాలనే ఆశ ఉన్నవాళ్ళకి ఇండిపెంటెంట్ హౌస్ కేవలం 35లక్షల కే ఇస్తున్నట్లు వారు తెలిపారు. సంస్థ మేనేజింగ్ పార్టనర్ రొంగలి శ్రీనివాస్, సభ్యులు వై అనిత, ఏ శ్రీనివాస్, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రకు అద్దంపడుతున్న కనకమహాలక్ష్మి హోటల్

**ఆ ... హోటల్ గోల్డెన్‌కు చేరింది - ఈ నాటికి అదే రుచి... - ఇది అడ్డురోడ్డు**

**కనకమహాలక్ష్మి హోటల్ - తండ్రి చూపించిన మార్గం...యజమాని**

నక్కపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త






డబ్బులు ముఖ్యం కాదు అన్నం పరబ్రహ్మం అనే నినాదంతో నలుగరికి సంతృప్తి కరంగా భోజనం పెడితే అది మన పిల్లల పిల్లలకు ఆశీర్వాదమని తండ్రి మాతా సత్తిబాబు చూపిన మార్గంలో కుమారుడు, తల్లిఈనాటికి హోటల్లో రుచులు తగ్గకుండా నడిపిస్తూ గోల్డెన్ జూబ్లీ జరుపుకునేందుకు సిద్ధమైపోయింది. వ్యాపారాలు, హోటళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తరుణంలో ఒక రోజు ఉన్న హోటల్ సంవత్సరాంతం కనిపించని పరిస్థితి. అటువంటి తరుణంలో కనకమహాలక్షిమ పేరుతో ఎస్.రాయవరం కేంద్రంగా 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ హోటల్ ఈనాటికి ఆ హోటల్ పేరు మారలేదు. రుచుల్లో ఏ మాత్రం నాణ్య తగ్గలేదు. జాతీయ రహదారి విస్తరణ కాకముందు పాత రహదారిలో ఎస్.రాయవరం, అడ్డురోడ్డు వద్ద ఉండే ఈ హోటల్ చుట్టు ప్రక్కల ఉండే ప్రజాప్రతినిధులకు, మండల స్థాయి అధికారులకు వ్యాపారులక లారీ డ్రైవర్లకు కనక మహాలక్ష్మి హోటల్లో భోజనం తింటే సంతృప్తి 1972లో ఆరు రూపాయలకుభోజనం పెట్టే మాతా సత్తిబాబు తను మరణించిన అనంతరం కుమారుడు మాతా శ్రీను తల్లి సహకారంతో 50 సం.లు అవుతు న్నప్పటికీ రుచుల్లో ఎటువంటి నాణ్యత తగ్గకుండా నడిపిస్తున్నారు. అసలు ఈ హోటల్లో మాతా సత్తిబాబు భార్యయే ఈనాటిఇ వంట చేస్తాది. ఎవ్వరూ చేయరు. ప్రధానంగా చికెన్ ఫ్రై, చేపల వేపుడుకు ఈ హోటల్లో భోజనానికి వచ్చేవారు ఎగబడతారు. ఇదే కాకుండా భోజనం చేసేవారికి ఉచితంగా చికెన్ లేదా ఎగ్ ఇస్తుం టారు. ఇది తండ్రి ఆనాడు చెప్పిన్టట్టే కొనసాగిస్తు వస్తున్నారు. ఈ నాటికి పెరిగిన ధరరూ.90 భోజనం, నలుగురికి సరిపడే క్యారేజీ భోజనం 140 రూపాయలు, పెరిగిన ధరలను పక్కన పెట్టి చికెన్ భోజనం 150 రూపాయలకే పెట్టే ఈ కనక మహాలక్ష్మి ఈనాటిఇ 50 ఏళ్లు నడిపిస్తూ వస్తున్నారు. కొన్ని రోజుల్లోగోల్డెన్ జూబ్లీ చేయబోతున్నారు. యజమాని మాతా శ్రీను ప్రభాతవార్తతో ముచ్చటిస్తూ నా తండ్రి చెప్పిన మాటే ఈనాటికి నడిపించడానికి కారణమని నష్టాలు ఎదురైనప్పటికీ తండ్రి పేరుపోకూడదనే లక్ష్యంతోనే కాకుండా తల్లి సహకారంతో ఇన్ని సం.లు నడుపుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ వస్తున్నామని చెప్పారు. నియోజక వర్గంలో హోటల్ వలన ఎంతో మంది స్నేహితులు, బంధువులు పరిచయం వలనే ఈనాటికి ఈ విధంగా నడిపిస్తున్నామని భోజనం చేసిన అనంతరం వారు సంతోషం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అది చాలని చెప్పారు.





ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు తదితరులు (అల్లిపురం, ప్రభాతవార్త)



ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడ్ని విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా విశాఖ రాజధాని జేసీ చైర్మన్ లజపతిరాయ్ కలిశారు. ఈ సందర్భంగా విశాఖ రాజధాని సాధన వంటి పలు అంశాలపై చర్చించారు. -అల్లిపురం, ప్రభాతవార్త

## బ్రహ్మకుమారిస్, రవాణాశాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత అవగాహన కార్యక్రమం

**మాధవధార, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



బ్రహ్మకుమారి, రవాణా శాఖలో రహదారి భద్రత కార్యక్రమం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో డిటిసి రాజరత్నం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా డ్రైవర్‌తో పాటుగా హెల్మెట్ ధరించాలని, అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, అధిక వేగంగా వాహనం నడపరాదని, రహదారి భద్రతకు సంబంధించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. అనంతరం ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించడం కోసం ద్విచక్ర వాహనలపై హెల్మెట్ ధరించి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ నెల 20 నుంచి ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటుగా వెనక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయడం జరుగుతుందని, కాబట్టి ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ ధరించి సహకరించాలని కోరడమైనది. ఆర్టీవో ఆసియా శ్రీనివాస్ మోటార్ మోటార్ వాహన తనిఖీదారులు బుచ్చి రాజు, బ్రహ్మకుమారీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు ఎక్కడ : సర్పంచ్ పాంగి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ గన్నేడ గ్రామంలో ప్రజలతో కలిసి ప్రజా చైతన్య దీక్షలో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు సంబంధించిన 14,15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీ ఖాతాలో నుండి దారి మళ్ళించడం చాలా దుర్మార్గమని 14,15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీ ఖాతాలో జమ చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, పంచాయితీలో నిధులు లేక కనీసం పారిశుధ్యం మౌళిక సదుపాయాలు వీధి దీపాలు కూడ వేయించాలేని దుస్థితి నెలకొందని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పంచాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్ర వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని తక్షణమే పంచాయితీ ఖాతాలో నిధులు జమ చేయాలని ప్రజా చైతన్య దీక్ష ద్వారా నిరసన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తెలిపారు. అదే విధంగా 14,15వ ఆర్థిక సంఘం నిధుల పంచాయితీ ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర సర్పంచులు ఛలో పంచాయితీ కమిషనరేట్ కార్యక్రమాన్ని నిర్వహించకుండా అడ్డుకోవడం సర్పంచులను వెళ్లనివకుండా గృహ నిర్భంధాలు చేయటం చాలా దారుణమని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. వార్డు మెంబర్ గ్రామపెద్దలు దొన్నే, మహేష్, పొద్దం, రామన్న, గద్దర్, బా, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవాలు

**తగరపువలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



భీమిలి నాగవంశీయుల కులదైవం శ్రీ మరిడిమాంబ పండుగ 17,18 తేదీలలో జరుగుతున్న నేపథ్యంలో పండుగ నిర్వహణపై ఆదివారం ఆలయ ప్రాంగణంలో కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ సోమవారం ఉదయం 11గం.లకి శ్రీ నీలమ్మ అమ్మవారికి కలశాలతో ఊరేగింపుగా పసుపు, కుంకుమల సమర్పణ జరుగుతుందని అందువలన అందరూ ఉదయం త్వరగా చేరుకోవాలని చెప్పారు. అదే రోజు సాయంత్రం తొలేళ్ల మహోత్సవం, మంగళవారం అనుపు ఉత్సవంతో కార్యక్రమం పూర్తవుతుందని చెప్పారు. ఈ పండుగ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎలాంటి గొడవలకు తావివ్వకుండా అందరూ కలిసి కట్టుగా ఉండి అమ్మవారి దర్శనం చేసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు పొందాలని అప్పలనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాగవంశ కుల పెద్దలు కంటుభుక్త ముత్యాలరావు, చిలకా రమణ, గాడు పైడిరాజు, కాళ్ళ శ్రీనివాసరావు, లచ్చుబుగత కనకేశ్వరరావు, లచ్చుబుగత గణపతి, మద్దిల పైడినాయుడు, కనకల సింహాద్రి, మొకర రాంబాబు, కాళ్ళ సన్నీ, సంకురుభుక్త సూరిబాబు, కనకల వెంకటరావు, ఆలయ పూజారి తుమ్మ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు నిత్యాన్నదానం

**భీమునిపట్నం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



శ్రీ అయ్యప్ప స్వామి సేవా పీఠం, భీమిలి మండలం కృష్ణంరాజుపేట (డొకరపేట) రామాలయంలో గురుస్వామి శ్రీ ఆకెళ్ళ నరసింహమూర్తి, స్థానిక పెద్దలు వారి సహాయ సహకారాలతో అయ్యప్ప స్వామి దీక్షాపరులు స్థానిక భక్తుల సహయ సహకారాలతో ఎప్పటిలాగే 19 అక్టోబర్ నుండి 28 డిసెంబర్ వరకు అయ్యప్ప స్వామి దీక్షాపరులకు, భవాని దీక్షపరులకు, శివ భక్తులకు నిత్యాన్నదానం కార్యక్రమం 41 రోజులు జరుపబడును. కావున ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి తీర్థప్రసాదాలు సేకరించవలసిందిగా శ్రీ అయ్యప్ప స్వామి సేవ పీఠం డొకరపేట రామాలయం కోరారు.

## సమస్యలు పరిష్కారం చేయాలని ఒకరోజు నిరాహారదీక్ష

**తగరపువలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**




ఎండిఎం మిడ్ డే మీల్స్ సమస్యలు పరిష్కారం చేయాలని భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలకు సంబంధించిన మిడ్ డే మీల్స్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో తగరపువలస పెట్రోల్ బంక్ జంక్షన్లో ఒక రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో మూడు మండలాల నాయకులు డి.రాము, ఆనందపురం, భీమిలి రాంబాయి పద్మనాభం మిడ్ డే మీల్స్ కార్మికులు జిల్లా నాయకులు జి.మంగశ్రీ మూడు మండలాల కార్మికులు పాల్గొన్నారు. వీరికి సిఐటియు నాయకులు రవ్వ నరసింగరావు, డివైఎఫ్ఎస్ శ్రీనివాస్‌వర్మ సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని కార్మికులు హెచ్చరించారు.

## రక్షణ గోడ నిర్మించండి..

**పద్మనాభం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పద్మనాభం మండలంలో గోస్తని నదిపై నిర్మించిన బ్రిడ్జికి ఆనుకొని ఉన్న రక్షణ గోడ ఇరువైపులా శిథిలావస్థకు చేరుటచే బ్రిడ్జి మీద గుండా ప్రయాణించే ప్రయాణీకులు నదీ ప్రవాహాన్ని చూచుటకు వచ్చే సందర్శకులు భయాందోళనలకు గురి అవుతున్నారు. మూగ జీవాలకు సైతము రక్షణ లేకపోవడం వలన ఈ మధ్యకాలంలో నదిలో పడి పోయి కొట్టుకుపోవడం జరిగిందని స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు రక్షణ గోడ శిథిలమవుతున్నందున భయభ్రాంతులకు గురి అవు తున్నారు. ఈ రక్షణ గోడను నిర్మించి ప్రాణాలు కాపాడాలని సంబంధిత అధికారులను ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రజలు వేడుకుంటున్నారు.

## అంధ బాలికల పాఠశాలకు దివీస్ సంస్థ సహాయం

**తగరపువలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ప్రతీ విద్యార్థి సరైన మోతాదులో నీరు తాగినప్పుడు మాత్రమే రోజంతా ఉత్సాహంగా ఉండడంతో పాటు, తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని దివీస్ లేబరేటరీస్ కార్పోరేట్ సామాజిక బాధ్యత అధికారి ఇ.ఎస్.నాగరాజు తెలిపారు. సాగర్‌నగర్‌లో ఉన్న అంధ బాలికల పాఠశాలలో శనివారం పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం దివీస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు ఒక హార్లిక్స్ పేకెట్‌ను గత నాలుగు సం.లుగా ఇస్తున్నామని, అంధ బాలికలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటికి రూ.60వేలు ఖర్చు అయినట్లు చెప్పారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ నీరు తప్పనిసరిగా త్రాగాలనీ, నీరు త్రాగక పోవడం వలన అనారోగ్యంనకు గురవుతారనీ చెప్పారు. దీనిపై నిపుణుల సూచనల ప్రకారం ప్రతీ విద్యార్థికి ఒక స్టీల్ బాటిల్ అందించి నిర్ణీతసమయంలో నీరు తాగేందుకు ప్రోత్సహం అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా రూ.11 విలువచేసే స్టీల్ వాటర్ బాటిల్స్‌ను పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ తిరుమల ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. పాఠశాలకు వాటర్ బెల్‌కు సమయం కేటాయిస్తామనీ, అదేవిధంగా హార్లిక్స్ తీసుకునేవిధంగా ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. దివీస్ అధికారులు కె.నరసింహారావు, ఎన్.బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు కమల, శాంత, అనూరాధ, సుబ్రహ్మణ్యం, దాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డ్రాయింగ్ కాంపిటీషన్

**నర్సీపట్నం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



చిల్డ్రన్స్‌క్లబ్‌లో భాగంగా ఆదివారం నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో డ్రాయింగ్ కాంపిటీషన్, బుక్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో 15 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

## జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

**నర్సీపట్నం, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



ఈ ఏడాది జనవరిలో ప్రమాదానికి గురై మృతి చెందిన గొలుగొండ మండలం పాతకేడిపేట గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త అనిశెట్టి శివ కుటుంబానికి ఆదివారం విశాఖపట్నం నోవాటెల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అనిశెట్టి శివ తల్లి అనిశెట్టి రాజేశ్వరికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వివరణ : ఏవో మధుసూదన్ రావు



**గూడెంకొత్తవీధి అక్టోబర్ 16 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో 2022-2023సం.లలో ప్రభుత్వం నుండి రైతులకు అందిన పథకాలపై మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 22-23సం.లో భూమి వివరాలు కలిగిన 4840 మంది రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ భూములు కలిగిన 5612 మంది రైతులకు మండలంలో రూ.3,46,54,500 రైతుభరోసా, పీఎం కిసాన్ ద్వారా ఒక్కొక్క రైతుకు రూ.4000 చొప్పున నేరుగా రైతుల ఖాతాలోకే ఈనెల 17న జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్నటువంటి అధికారులు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, వాలంటీర్లు అందుబాటులో ఉన్నటువంటి రైతు భరోసా కేంద్రాల వద్దకు హాజరు కావాలని కోరారు. ప్రభుత్వ అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను వ్యవసాయ శాఖ ఎప్పటిక ప్పుడు ప్రజలకు అందించడంలో సహాయపడుతుందని, వ్యవసాయానికి సంబంధించిన ఎటువంటి ఇబ్బందులు ఉన్న పంట పొలాలకు తెగులు వ్యాపించిన వెంటనే మాకు సమాచారం అందించాలని అన్నారు. వెంటనే స్పందించి రైతులకు న్యాయం జరిగే లాగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. సరైన సమయంలో మందులు చల్లక పోవడం వ్యవసాయ పద్ధతులు పాటించకపోవడం వల్లే పంట పొలాలకు ఎక్కువగా తెగుళ్లు వ్యాపించే అవకాశం ఉందని అపోహలకు గురై ఆవేదన గురి కావద్దని తెలిపారు.

## మూడు పంచాయితీలలో అక్షరభారత్ ప్రారంభం : ఎంసిఓ శేఖర్

**గూడెంకొత్తవీధి అక్టోబర్ 16 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో పెదవలస, లక్కవరపుపేట, సంకాడ పంచాయితీలలో అభి హెల్ప్‌లైన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అక్షర భారత్ అక్షర వెలుగు విద్యా ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని ఎంసిఓ గబ్బాడ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా ఎంతో మంది చదువురాని వారు చదువు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని, దీని ద్వారా జీవన విధానం, వ్యాపార లావాదేవీ తెలుసుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి విద్య నేర్పించాలని సంకల్పంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు వీరేంద్ర ప్రసాద్, కృష్ణవంశీ నాగులమ్మ, వైస్ సర్పంచ్ రమేష్, వైస్ ఎంపీపీలు దేముడు, ఆనంద్ మండల విసిఓలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి సత్తా చాటండి: ముక్కలి రమేష్



**గూడెంకొత్తవీధి అక్టోబర్ 16 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండటంతో తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థిని గాడు చిన్ని కుమారి లక్ష్మిని గెలిపించి తెలుగుదేశం పార్టీ సత్తా చాటలని గూడెం కొత్తవీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కలి రమేష్ అన్నారు. కార్యకర్తలకు, డిగ్రీపై చదువులు చదువుకున్న యువతి యువకులకు విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజ వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి ఇది ఒక చక్కని అవకాశమని, ఈ అవకాశాన్ని వినియోగపరచుకొని మండలంలో ఉన్న ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేసి ప్రతి ఒక్కరు కనీసం పదిమంది ఓటర్లను చేర్పించి టిడిపి అభ్యర్థిని ఓట్లు వేసి గెలిపించుటకు కృషి చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించి చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలను కోరారు.

## జనసేన పార్టీ నాయకుల అరెస్ట్

**పద్మనాభం అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పద్మనాభం మండలం పద్మనాభం పోలీస్ స్టేషన్లో నిన్న తెల్లవారు జామున జనసేన పార్టీకి చెందిన 20 మంది నాయకులను నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద అరెస్టు చేసినట్లు విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇచ్చిన వివరాలు ప్రకారం ఎయిర్‌పోర్టులో రాష్ట్ర మంత్రుల పర్యటనలో భాగంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించారని వీరిపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేసి రిమాండుకు పంపామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కోన తాతారావు సుందరపు విజయ్ కుమార్ పిన్నింటి పార్థసారథి కే.జగన్ మోహన్‌రావు ఎం.శివశంకర్ నారాయణ కోన అప్పారావు పాకలపాటి వెంకట సత్యనారాయణ పంచకర్ల సందీప్ వి సయ్యద్ జి చైతన్య బి సాయికుమార్ పి రాజు జి శ్రీనివాస్ పట్నాయక్ బి కార్తెష్ కుమార్ డి ఉమా నాగేంద్ర ఏ సాయి ప్రకాష్ కే జగదీష్ సిహెచ్ భాస్కరరావు ఉన్నారని తెలిపారు. వీరందరినీ భారీ బందోబస్తు మధ్య పద్మనాభం స్టేషన్ నుండి తీసుకు వెళ్ళుట జరిగిందని తెలిపారు.

## తెలుకల కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తాను: జోనల్ కమీషనర్

**తగరపువలస, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



భీమిలి జోనల్ పరిధిలో ఉన్న తెలుకల వారి కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తానని భీముని పట్నం జోనల్ కమీషనర్ ఎస్.వెంకటరమణ తెలిపారు. తగ రపువలస ఆదివారం అంబేద్కర్ హైస్కూలులో అఖిల గాండ్ల తెలుకల సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో ఉచిత మెగా వైద్య శిబి రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుకల కుటుంబాలకి ఏ సమస్యలు వచ్చినా వాటి పరిష్కారానికి ముందుండి సంక్షేమపథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా సంఘం అధ్యక్షుడు దాడి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన తగరపువలస నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో విశాఖ విజేత ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కల్లేపల్లి కూర్మనాథ్ ఆధ్వర్యంలో సుమారు 250 మంది రోగులకు 10 మంది వైద్య సిబ్బంది సేవలను అందించారు. సుమారు రూ.4వేలు విలువ చేసే బి.ఎం.డి పరీక్షను 200మందికి ఉచితంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా నాయకులు ఎన్నేటి తాతారావు, విజయనగరం తెలుకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జామి గోపాల్, బోయిదాపు రామారావు, గొట్టిపిల్లి వెంకట్రావు, ఎన్నేటి సన్యాసిరావు, జామి అప్పలరాజు, కుమిలి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## 10 వసంతాలు పూర్తి చేసుకున్న సాత్విక క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ

**యలమంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



పట్టణంలో స్థానిక గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో సాత్విక క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ 10 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాట్య గురువుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ యుగయుగాల కూచిపూడి నృత్యరీతి అవిచ్ఛిన్న వారసత్వం గురు-శిష్య పరంపర్లో కొనసాగుతున్న మహోన్నత వారసత్వాన్ని ముందుకు తీసుకుని వెళ్ళడంలో విశ్వ వ్యాప్తమైన గురువులు అవిరళ కృషి చేస్తున్నారని వ్యవస్థాపకులు ముదరాసి ధనలక్ష్మి అన్నారు. 10 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం స్థానిక గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో నాట్య గురువుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. రావులపాలెం, రాజమండ్రి, పాయకరావుపేట, అనకా పల్లి, విశాఖపట్నం నుంచి పాల్గొన్న 75 మంది చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. నాట్యగురువులు ఎస్.హేమసాయి, కె.హరినాథ్, లీల, హర్షలత, దుర్గాదేవి, లక్ష్మీ దేవి, శిరీష, శ్రీలక్ష్మి, 75 మంది నృత్య కళాకారులు పాల్గొన్నారు.

## జంపపాలెంలో దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ట



**యలమంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**

యలమంచిలి మండలం పరిధిలో జంపపాలెం గ్రామంలో శనివార గౌరీ పరమేశ్వర దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టా కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 40 రోజుల పాటు విశిష్ట పూజలు నిర్వహిం చిన అనంతరం గౌరీ పరమేశ్వరుల సంబరాన్ని జరపడం విశేషం. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించండి...

**యలమంచిలి, అక్టోబర్ 16 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణం, మండలంలో గత రెండు రోజులు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వరద ప్రవాహం పోటెత్తడంతో పాటుగా యలమంచిలి రైల్వే గేటు వద్ద నుంచి రామారాయుడు పాలెం, జంపపాలెం వెళ్లే రోడ్డు వద్ద కల్వర్టు కొట్టుకుపోయిన ఘటనలో వృద్ధుడు కూడా మరణించినట్టు తెలిసిందే. అయితే ఈ కల్వర్టుపై నుండి ప్రధానంగా రామారాయుడుపాలెం, తురంగలపాలెం, జంపపాలెం గ్రామాలకు రాకపోకలు సాగుతాయి. శనివారం ఉదయం కల్వర్టు కొట్టుకుపోవడంతో ఆ గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అయితే ఆదివారం గ్రామాలకు రవాణా సాధకులైన ఆటో డ్రైవర్లు స్థానికులు తామే స్వయంగా కల్వర్టుకు రక్షణ కూడా హెచ్చరిక బోర్డులను అమర్చారు. వెంటనే అధికారులు స్పందించి రక్షణ గోడను నిర్మించాలని కోరారు.

## జనసేన కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గం

**ఆనందపురం అక్టోబర్16 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమావేశానికి వెళ్ళనీయకుండా అర్ధరాత్రి జనసేన కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గమని, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులతోపాటు సామాన్యులు కూడా విమర్శిస్తున్నారు. మండలంలోని జనసేన కార్యకర్తలు నాయకులను శనివారం అర్ధరాత్రి 12గం.ల సమయంలో అరెస్టు చేశారు. ముందస్తు సమాచారం లేకుండా స్థానిక పోలీసులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారినిక రాత్రి సమయంలో స్టేషన్‌కు తీసుకుని వచ్చారు. ఆదివారం సాయంత్రం వరకు స్టేషన్లో పెట్టడంతో కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఏమి జరుగుతుందోనని రాత్రి సమయంలో ఆందోళన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడితే ముందుగా గృహ అరెస్టులు చేసేవారని అందుకు భిన్నంగా అర్ధరాత్రి పూట పోలీసులు గ్రామాల్లోకి చొరబడి మంచం మీద పడుకున్న కార్యకర్తలను తీసుకుపోవడం ఏమిటని వారు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఆనందపురం జనసేన నాయకులు, కార్యకర్తలు దుక్కవానిపాలెం తమ్మిన అప్పలరాజు, దుక్క వెంకట్రావు, కోరుకొండ మూర్తి రాత్రిపూట అరెస్ట్ చేశారని అన్నారు. దీనిపై పోలీసులను వివరణకోరగా స్థానిక సిఐ పరిధిలో అరెస్టు చేయడం జరిగిందని వివరాలు త్వరలోనే తెలుపుతామని తెలిపారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



**ఆనందపురం అక్టోబర్ 16 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బిజెపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి ప్రసాదరావు పట్నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌లో బిజేపి- జనసేన పార్టీల ను గెలిపిస్తేనే ఆంధ్ర ప్రజలు కల నిజం అవుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో వైఎస్ఆర్, టిడిపిల ప్రభుత్వాలు వచ్చినా 2014-24 వరకు పది సం.లు ఆంధ్ర వెనక బడిందన్నారు. ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేర్లు మార్చి వాళ్ల పేర్లతో వైఎస్ఆర్, చంద్రన్న పథకాలుగా అమలు చేస్తున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకు మళ్లించి నిధులు దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. గ్రామ సర్పంచ్ నిధులు కూడా వేరే పథకాలకి మార్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. 2024లో కేంద్రంలో, రాష్ట్రం లో బిజేపి పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**పద్మనాభం అక్టోబర్ 16 ప్రభాతవార్త**

పద్మనాభం మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రతి గ్రాడ్యుయేట్స్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కలసి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు లేని వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని మండలంలో అన్ని పంచాయితీలకు కార్యకర్తలందరూ వెళ్లి ఈ విషయాలను తెలియపరచాలని తద్వారా ఎమ్మెల్సీ అభ్యర్థి గాడు చిన్న కుమారుని గెలిపించుకోవాలని పార్టీ కార్యక్రమానికి విచ్చేసిన పద్మనాభం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కె రమణ మాజీ జెడ్పిటిసి కే దాము మాజీ సర్పంచ్ ఆర్ సన్యాసిరావు తెలుగుదేశం సీనియర్ నాయకుల ఎం నందేశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తెలుగుదేశం కార్యకర్తలు హాజరయ్యారు.



17-10Pg5:Layout 1 10/17/22 1:21 AM Page 1



# కరోనా వ్యాక్సిన్ నిధులు 85% వెనక్కి



**ఆర్థిక శాఖకు అప్పగిస్తున్న ఆరోగ్యశాఖ**

**రూ.4237 కోట్ల బడ్జెట్ నిధులు అప్పగింత**

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** కరోనా వ్యాక్సినేషన్ పూర్తిస్థాయిలో జరుగుతుండటంతో ప్రభుత్వం కొత్తగా వ్యాక్సిన్లు కొనుగోలుచేయవద్దని నిర్ణయించుకుంది. కేంద్ర ఆరోగ్యశాఖ ఈమేరకు కొత్తగా వ్యాక్సిన్లు కొనుగోలుచేయకూడదని నిర్ణయించింది. అంతేకాకుండా కొనుగోలుకు సంబంధించి కేటాయించిన 4237 కోట్ల రూపాయలను ప్రభుత్వానికే బదలాయిస్తోంది. 2022:23 బడ్జెట్‌లో ఈ నిధులను కేటాయించారు. సుమారు 85శాతం నిధులను ఆర్థికశాఖకు అప్పగిస్తోంది. సుమారు 1.8 కోట్ల డోసులు ఇప్పటికీ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలవద్ద ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొనసాగించేందుకు ఈడోసులు మరో ఆరునెలలపాటు కొనసాగించవచ్చని ఆరోగ్యశాఖ అంచనావేసింది. కొవిడ్ వైరస్ భయాందోళనలు తొలగిపోవడంతో ప్రజల్లోకూడా వ్యాక్సినేషన్‌పట్ల అశ్రద్ధపెరుగుతోంది. దీనితో టీకాలు కూడా తగ్గాయి. ప్రభుత్వ నిల్వలు కరిగిపోయినా మార్కెట్‌లోకొవిడ్ వ్యాక్సిన్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. ఇకపై ఎలాంటి వ్యాక్సిన్‌కొనుగోళ్లుచేయాలన్నా బడ్జెట్‌కేటాయింపులుచేయాల్సి ఉంటుంది. ఆరునెలల తర్వాత అప్పటిపరిస్థితులనుబట్టి మళ్లీ నిర్ణయం తీసుకోవచ్చని ఆరోగ్యశాఖ భావించింది. గత ఏడాది జనవరి 16వ తేదీ ప్రారంభించిన తర్వాత ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు ఉచితంగానే వ్యాక్సిన్‌డోసులు సరఫరాచేసింది. అలాగే 75 రోజులపాటు కొవిడ్ వ్యాక్సిన్ బూస్టర్‌డోసులను కూడా కొనసాగించింది. ఐదువేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే వ్యాక్సినేషన్ మొత్తంజరిగినా కొనుగోళ్లుచేసినా కూడా 4237.14 కోట్లు మిగిలింది. ఈమొత్తం ఇపుడు ఆర్థిక శాఖకు బదలాయిస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటివరకూ దేశంలో మొత్తం 219.32 కోట్లడోసులు టీకాలు వేసారు. 98శాతం భారత్‌లోనివయోజనులు కకనీసం ఒక్కడోసు అయినా తీసుకున్నారు. 92శాతం మంది పూర్తిగా రెండుడోసులు తీసుకున్నారు. 83.7శాతం మంది 15నుంచి 18 ఏళ్లవయసువారికి మొదటిడోసు ఇచ్చారు. 72శాతం మంది వీరిలో రెండుడోసులు తీసుకున్నారు. ఇక 12 నుంచి 14 ఏళ్లలోపువారికి 87.3శాతంమంది మొదటి డోసు తీసుకోగా 68.1శాతంమ ంది రెండు డోసులు తీసుకున్నారు.

మొత్తం 18ఏళ్లకుపైబడినవారిలో అర్హులైన టీకాలు తీసుకునేవారు 27శాతంగా ఉన్నట్లు తేలింది. వీరందరికీ ప్రికాషన్ డోసులువేసారు. వ్యాక్సినేషన్లలో గత ఏడాది అక్టోబరులో వందకోట్ల డోసుల టీకాలను దాటితే ఈ ఏడాదిజనవరి ఏడోతేదీనాటికి 150 కోట్లకు దాటింది. మొత్తం 200 కోట్ల డోసులు వేసిన రికార్డు జులై17వ తేదీనమోదుచేసింది.

# ఆకలి సూచీ నివేదికను తప్పు పట్టిన కేంద్రం ప్రామాణికాలు పాటించలేదని మండిపాటు



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచ ఆకలి సూచి(జిహెచ్ఐ) తాజా నివేదికను భారత్ తప్పుపట్టింది. తమ దేశానికి కళంకం తెచ్చేలా నివేదిక ఉందని వ్యాఖ్యానించింది. ఆకలిని సరైన ప్రామాణిక సూచీలతో లెక్కించలేదని విమర్శించింది. ఈమేరకు కేంద్ర మహిళా,శిశు సంక్షేమశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆకలి సూచీలో భారత్‌కు ప్రపంచంలో 107వ స్థానం ఇస్తూ శనివారం నివేదిక వెల్లడైన విషయం తెలిసిందే. జిహెచ్ఐ పరిగణనలోకి తీసుకున్న నాలుగు అంశాల్లో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవేనని, దానిని జనాభా మొత్తానికి ఎలా ఆపాదిస్తారని కేంద్రం ప్రశ్నించింది. నాలుగో అంశమైన పోషకాహారం లెక్కింపులోనూ ప్రామాణికత పాటించలేదని పేర్కొన్నది. పోషకాహారలోపాన్ని లెక్కించేందుకు 3000మందిపై శాంపిల్ సర్వే చేశారు. 8 ప్రశ్నలకు అభిప్రాయాలు కోరారు. భారత్‌లాంటి పెద్ద దేశాన్ని ఇంత చిన్న శాంపిల్ ద్వారా అంచనా వేయడం ఎలా సాధ్యమని కేంద్రం ప్రశ్నించింది. ఇది అశాస్త్రీయం, అహేతుకమని విమర్శించింది. ఆహార భద్రత కోసం, పోషకాహార లోపాల్ని సరిదిద్దడం కోసం తమ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తున్నదని కేంద్రం గుర్తు చేసింది. కొవిడ్ మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పేరుతో ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ పథకాన్ని ఈ ఏడాది డిసెంబర్ వరకూ పొడిగించినట్లు కేంద్రం పేర్కొన్నది. గతేడాది జిహెచ్ఐలో 116 దేశాలకు ర్యాంకులివ్వగా.. భారత్ 101వ స్థానంలో నిలిచింది. ఈసారి మరింత దిగజారి 107వ స్థానంలో(121 దేశాల్లో) నిలిచింది. మన దేశం కన్నా మెరుగైన స్థానాల్లో.. శ్రీలంక 64వ స్థానంలో, పాకిస్థాన్ 99వ స్థానంలో నిలవడం గమనార్హం.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కంటి శస్త్ర చికిత్స



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కంటిశస్త్రచికిత్సలుచేయించుకున్నారు. నగరంలోని ఆర్మీ ఆసుపత్రిలో ఆదివారం ఆమెకు కాటరాక్ట్ శస్త్రచికిత్సలుజరిగినట్లు రాష్ట్రపతిభవన్ ప్రతినిధులు తెలిపారు. శస్త్ర చికిత్సపూర్తి అయిందని, ఆమెను డిశ్చార్జిచేసారని వెల్లడించారు. 64 ఏళ్ల ద్రౌపది ముర్ము 15వ రాష్ట్రపతిగా గత జులై25వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. కాగా ఆదివారం ఆమె ఆర్మీ రీసెర్చ్ రిఫరల్ ఆసుపత్రికి వెళ్లి అక్కడే శస్త్రచికిత్సపూర్తిచేసుకున్నట్లు రాష్ట్రపతిభవన్ అధికారప్రకటన వెలువరించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారు.

## తైవాన్‌ను బలవంతంగానైనా మా దేశంలో కలిపేస్తాం

# చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ స్పష్టీకరణ

**బీజింగ్, అక్టోబరు16:** తైవాన్‌ను తమ దేశంలో బలవంతంగానైనా కలుపుకునేందుకు ఉన్న హక్కును వదులుకోబోమని చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ స్పష్టం చేశారు. తైవాన్ విషయంలో అమెరికా తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాంకాంగ్‌పై స్పష్టమైన ఆధిపత్యం సాధించామని..దాంతో,ఆ ప్రాంతాన్ని ఆందోళనల నుంచి పరిపాలనవైపు మళ్లించామని జిన్‌పింగ్ గుర్తు చేశారు. చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి) 20వ జాతీయ మహాసభల్లో జిన్‌పింగ్ ప్రారంభోపన్యాసమిచ్చారు. గత ఐదేళ్లలో చైనా సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా జిన్‌పింగ్ వివరించారు. తైవాన్ అంశం చైనా ప్రజల సొంత వ్యవహారం, దానిపై చైనా ప్రజలే నిర్ణయం తీసుకుంటారని జిన్‌పింగ్ అన్నారు. తైవాన్ సార్వభౌమాధికార దేశమని అక్కడి కొద్దిమంది భావిస్తు న్నారు. కానీ, దానిని చైనా నుంచి విడిపోయిన రాష్ట్రంగానే తాము చూస్తున్నామని జిన్‌పింగ్ అన్నారు. పునరేకీకరణ కోసం శాంతియుతంగా ప్రయత్నిస్తాం. అయినా, బలప్రయోగ అస్త్రాన్ని విడిచిపెట్టలేమన్నారు. వేర్పాటు వాద శక్తులను అదుపులో పెట్టేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని జిన్‌పింగ్ తెలిపారు. తమ దేశ సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధిని కాపాడుకునేందుకు సైన్యాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చి దిద్దనున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు సాగే సిపిసి మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్‌ని వరుసగా మూడోసారి ఎన్నుకోనున్నారు. ప్రధాన మంత్రి లీ కెకియాంగ్‌తోపాటు సీనియర్ నాయకులందరూ తమ పదవులకు రాజీనామాలు చేస్తారు. వారి స్థానాల్లో కొత్తవారి నియామకం చేపడ్తారు. అధ్యక్షుడిగా జిన్‌పింగ్ జీవితకాలంపాటు కొనసాగేందుకు వీలుగా ఈ మహాసభల్లోనే నిర్ణయం తీసుకోనున్నారు.



# విజిలెన్స్ కేసులో పంజాబ్ మాజీ మంత్రి అరెస్టు

**చండీగఢ్, అక్టోబరు 16:** పంజాబ్ మాజీ మంత్రి బిజెపినేత సుందర్‌శామ్ అరోరాను రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో అధికారులు అరెస్టుచేసారు. తనపై విచారణలో తనపేరును క్లియర్‌చేసేందుకు తన అధికారికి రూ.50 లక్షలు లంచం ఇచ్చారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. మొహాలిలోని జిరాక్‌పూర్‌లో ముందురోజు రాత్రి అరోరా నగదును విజిలెన్స్‌బ్యూరో అసిస్టెంట్ ఐజికి అప్పగించేందుకుప్రయత్నిస్తుండగా అరెస్టుచేసారు. మార్చిలో ఆప్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత అరెస్టుయిన గత కాంగ్రెస్‌ప్రభుత్వంలోని మూడవ మాజీ మంత్రి కావడం విశేషం. గతంలో విజిలెన్స్‌బ్యూరో మంత్రులు సాధుసింగ్ ధరమ్‌సోత్, భరత్‌భూషణ్ ఆషులను వేర్వేరు కేసుల్లో అరెస్టుచేసింది. ఆరోరా ఆదాయానికి మించిన ఆస్తులకేసుల్లో విచారణ ఎదుర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోపరిశ్రమల మంత్రిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఏడాదిజూన్‌లో అరోరా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలోచేరారు. పంజాబ్ విజిలెన్స్ బ్యూరో చీఫ్ డైరెక్టర్ వరిందర్‌కుమార్ మాట్లాడుతూ ఈకేసుల్లో తనకు సహాయం చేయడానికి విజిలెన్స్ అధికారికి రూ.50 లక్షలు లంచంగా అందించినందుకు అరోరాను అరెస్టుచేసినట్లు చెప్పారు. విచారణను పర్యవేక్షిస్తున్న ఎఐజి మనోమ్మహన్‌కుమార్‌వర్మను సంప్రదించారని, విచారణలోతనపేరును క్లియర్‌చేయడానికి సాయం చేయమని చెప్పారని కుమార్‌చెప్పారు. కోటిరూపాయలు ఇస్తామనిమాజీ మంత్రి తెలిపినట్లు కుమార్‌చెప్పారు. మొదటి విడతగా 50 లక్షలు మిగిలిన మొత్తాన్ని తర్వాత ఇస్తానని చెప్పారని తెలిపారు. శర్మ తన సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడంతోకేసునమోదుచేసి అరోరాను అరెస్టుచేయడానికి వలవేసారు. 50 లక్షల నగదు ఉన్న బ్యాగ్‌ను ఇవ్వడానికి యత్నిస్తుండగా అరెస్టుచేసామని కుమార్ చెప్పారు. ఆయనపై అవినీతినిరోధకచట్టంలోని సెక్షన్లకిందకేసులునమోదుచేసారు. మొహాలిలోని ప్రత్యేకకోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు. అమరీందర్‌సింగ్ నాయకత్వంలోన ఇప్రభుత్వంలతో అటవీ మంత్రిగా ఉన్న మాజీ మంత్రి ధరమ్‌సోత్ అవినీతికేసులోజూన్‌లో అరెస్టు అయ్యారు. చరణ్‌జిత్‌సింగ్ చన్నీ నేత1త్వంలతోన ఇప్రభుత్వంలో అటవీశాఖమంత్రిగాపనిచేసిన మాజీ మంత్రి సంగత్‌సింగ్ గిల్జియాన్‌పై ఇదే అవినీతికేసు కూడా నమోదయింది. ఆహారధాన్యల రవాణా కుటంభకోణంలోమాజీ ఆహారపౌరసరఫరాలమంత్రి అశు ఆగస్టులో అరెస్టు అయ్యారు.



# ప్రపంచదేశాల్లో 63 కోట్లమందికి కరోనావైరస్ 65.71 లక్షలకు పెరిగిన మృతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రోజురోజుకూ నమోదవుతున్న కొత్తకేసులు ప్రత్యేకించి చిన్నదేశాలను కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 62.98 కోట్లమందికి కరోనాసోకి 65.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,627 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.14 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,060 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 57.23 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7855 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.18 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు. మరో 9434 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.58 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 45.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనాకేసులు వెలుగులోకి రాగా 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 3.54 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,739 మంది చనిపోయారు. రికవరీల పరంగాచూస్తే 1.20 కోట్లమందికిపైగా నమోదు కాగా మరో 4,04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,282 మంది చని పోయారు.

రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,62,749 మంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.



## గుండెపోటుతో చత్తీస్‌గఢ్

# డిప్యూటీ స్పీకర్ మృతి

**కాంకర్,(ఛత్తీస్‌ఘడ్), అక్టోబరు 16:** ఛత్తీస్‌ఘడ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోజ్‌సింగ్ మాండవి ఆదివారం గుండెపోటుతో మరణించారు. 58 ఏళ్ల మాండవికి ఆకస్మికంగా గుండెపోటురాగా పొరుగుననే ఉన్న ధామ్‌తరి పట్టణంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్సలో ఉండగా ఆదివారం ఉదయం మరణించినట్లు రాష్ట్రకాంగ్రెస్ ప్రచార ప్రతినిధి సుశీల్ ఆనంద్‌శుక్లాతెలిపారు. కంకేర్ జిల్లాలోని భానుప్రతాప్‌పూర్‌నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాండవి శనివారం రాత్రి జిల్లాలోని చర్మా ప్రాంతంలోని తన స్వగ్రామం అయిన నాథియా నవాగావ్‌లో బసచేసారు. తనకు ఛాతిలో అసౌకర్యంగా ఉందని ఫిర్యాదులుచేసిన తర్వాత ఆతడిని చరమలోని ఒక ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆతనికి సపర్యలుచేసినా ఫలితం లేకపోయింది. అక్కడినుంచి దామర్తిపట్టణంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్సలో ఉండగానే తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా బస్తర్‌ప్రాంతంలో పార్టీకి ప్రముఖ గిరిజన నేతగా మాండవి గుర్తింపు పొందారు. 2000, 2003 మధ్య రాష్ట్రంలో అజిత్‌జోగి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో హోం జైళ్లశాఖ సహాయ మంత్రిగాపనిచేసారు.



# టివి నటి వైశాలి ఠక్కర్ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** టివి నటి వైశాలి ఠక్కర్ ఆత్మహత్య చేసుకుంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఆమె ఇంట్లోనే ఆమె విగతజీవిగా పడి ఉండటాన్ని తల్లితండ్రులు గుర్తించారు. 26 ఏళ్ల వైశాలి తన ఆత్మహత్యకు తన బాయ్‌ఫ్రెండ్ కారకుడని ఒక లేఖరాసినట్లు తెలుస్తోంది. తన మాజీ మిత్రుడు తనను పదేపదే వేధిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొందని ఇండోర్ ఎసిసపి ఎం రహమాన్ తెలిపారు. మృతురాలు పడి ఉన్న గదిలో ఈ నోట్‌ను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ససురాల్ సిమర్‌కా, యేరిస్తా క్యా కెహలాతా హై వంటి సీరియళ్లలోనటించిన ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఇండోర్‌తో తన తండ్రి, సోదరునితో కలిసి జీవిస్తోంది. అయితే ఆమె ఇలాంటి చర్యకు పాల్పడుతుందని ఊహించలేదని వారు తెలిపారు. ఇటీవలే ఆమె రక్షాబంధన్ సినిమాలో కూడా నటించింది. ఉజ్జయినిలోని మహిద్‌పూర్ ఆమె స్వస్థలం. ముంబయికి వెళ్లి ఆమె చిత్రరంగంలో కెరీర్ కోసం కృషిచేసింది. ఆ తర్వా తజైపూర్‌కు ఆ తర్వాత ఇండోర్‌లోని తేజాజి నగర్ పోలీస్‌స్టేషన్‌ప్రాంతంలోని సాయిబాగ్ కాలనీలో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఏడాదికాలంగా ఆమె తమ్ముడు, తండ్రితో కలిసి ఉంటోంది. ఈ ఉదయం ఆమె గదినుంచి బయటకు రాకపోవడంతో ఆమె తండ్రి గదిలో వేలాడుతూ ఉన్నట్లు చూసి పోలీసులను పిలిపించారు. పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నారు. పోస్టుమార్టంకోసం వమారాజా యశ్వంతరావ్ ఆసుపత్రికి తరలించారు. ఆమె మొబైల్‌ఫోన్, ఆమెరాసిన స్యూసైడ్‌నోట్‌తోపాటు కుటుంబ సభ్యుల నుంచి వాంగ్మూలాలను కూడా పోలీసులు సేకరించారు.

## రూపాయి విలువ పడిపోవడానికి భౌగోళిక, రాజకీయ

# ఉద్రిక్తతలు పెరగడమే కారణం

## స్పష్టంచేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ పడిపోవడానికి భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు పెరగడమే కారణమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. దీన్ని ఎదుర్కోవడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వాణిజ్య లోటు ప్రతిచోటా పెరుగుతోందని, దానిపై తాము దృష్టిసారించామన్నారు. ఇక దేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పూర్తి స్వతంత్రంగా పని చేస్తోందని ఆమె అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న నిర్మల వాషింగ్టన్ డిసిలో మీడియాతో మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టేందుకు కేంద్రం ఇడిని ఉపయోగిస్తుందా? అన్న ప్రశ్నకు స్పందించారు. ఇడి పూర్తి స్వతంత్ర సంస్థ అని స్పష్టం చేశారు. ఇడి నేరాలను అంచనా వేసి ముందుకెళుతుంది. పూర్తి స్వతంత్రంగా ఉంటుంది. పలు దర్యాప్తుల్లో గొప్పగా నిలిచిన సందర్భాలున్నాయి. అధికారుల చేతిలో తగిన ప్రాథమిక సాక్ష్యాలు దీనికి కారణం అని నిర్మల పేర్కొన్నారు. జి 20 దేశాలు, దాని ప్రాధాన్యతల గురించి కూడా నిర్మల మాట్లాడారు. మేము చాలా మంది జి20 సభ్యులతో ద్వైపాక్షిక చర్చలు జరిపాము. చాలా సవాళ్లు ఉన్న సమయంలో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటున్నాం. పాశ్చాత్య దేశాలు విద్యుత్తు కోసం బొగ్గును ఆశ్రయించాల్సి వస్తోంది అని అభిప్రాయపడ్డారు.





# హిజాబ్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌లో హోరెత్తిన నిరసనలు

**టెహ్రాన్, అక్టోబరు 16:** హిజాబ్ వ్యతిరేక ఆందోళనలతో ఇరాన్‌నేల ఉద్రిక్తంగా మారింది. ఇరాన్‌వ్యాప్తంగా ప్రభుత్వం ఇంటర్నెట్‌సేవలునిలిపింఎసింది. 22ఏళ్లకుర్దిష్ మహిళ మహసా అమీ మరణంతోమొదలైన నిరసనలు తీవ్రస్థాయికిచేరాయి. ఐదువారాలనుంచి ప్రజానిరసనలు కొనసాగుతున్నాయి. నిరసనకారులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా వెనక్కి తగ్గడంలేదు. అమీని అదుపులోకి తీసుకున్న పోలీసులు తీవ్రంగా కొట్టి హింసిచ్ఛడంవల్లే మృతిచెందిందనిప్రజలు రోడ్డెక్కారు. హిజబ్‌ను మంటల్లోవేస్తూ కాలుస్తున్నారు. మహిళలు తమ జుట్టుకత్తిరించుకుని నిరసనలు తెలుపుతున్నారు. తుపాకులు, ట్యాంకులు, బాణాసంచా ముల్లాహ్‌లు తప్పుకోవాలి అంటూ టెహ్రాన్‌లోని షరియతి టెక్నికల్ అండ్ ఒకేషనల్‌కళాశాలవద్ద హిజబ్‌ధరించకుండా అమ్మాయిలుచేస్తున్న నిరసన విడియోలో వైరల్ అవుతోంది. మతపెద్దల్లారా అక్కడినుంచి వెళ్లిపోండి అంటూ నిరసనమహిళలు నినాదాలుచేసారు. పశ్చిమటెహ్రాన్ హమేదాన్‌నగరంలోని ప్రముఖ ప్రాంతం రౌండ్ అబౌట్‌సమీపంలో అనేకమంది నిరసనకారులు చప్పట్లు కొడుతూ ఈలలు వేస్తూ భద్రతా దళాలపై తమచేతుల్లో ఉన్న వస్తువులను విసిరారు. వాయవ్య ఇరాన్‌నగరం అర్దబిల్‌లోనూ నిరసనలు మిన్నంటాయి. కుర్దిష్ ప్రావిన్సల్లోని అమినీ సొంతపట్టణం సఖేజ్‌లో కూడా దుకాణదారులు తమ షాపులను మూసివేసి బంద్‌పాటించారు. అలాగే పశ్చిమ అజర్‌బైజార్‌లోని మహాబాద్‌లోకూడా నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# గుజరాత్‌లో ఆప్ అభ్యర్థుల ఐదో జాబితా



**అహ్మదాబాద్, అక్టోబరు 17:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకోసం 12 మంది అభ్యర్థులపేర్లను ఆమ్ ఆద్మీపార్టీ ప్రకటించింది. ఆదివారం గుజరాత్‌కు సంబంధించినంతవరకూ ఆప్ ఐదో జాబితాను ప్రకటించింది. బుజ్‌నుంచి రాజేష్ పండోరియా, ఇదార్‌నుంచి జయంతిభాయ్ పర్ణమి, నికోల్‌నియోజకవర్గంనుంచి అశోక్ గజేరాలను పార్టీబరిలోకి దించింది. సబర్మతినుంచి జస్వంత్‌ఠాకూర్‌కు టికెట్ ఇస్తే టంకారానుంచి సంజయ్ భటస్నాకు టికెట్‌లభించింది. వల్జీభాయ్ మక్వానా, రాల్జీభాయ్ సోమాభాయ్ వాఘేలా, ఉదయ్‌సిన్హ్ చైహాన్‌లువరుసగా కొడినా, మహుద, మరియు బాలాసినోర్ నియోజకవర్గాలనుంచి పోటీలోఉన్నారు. మోర్వా హడాఫ్‌నుంచి బనాభాయ్ దామోర్, ఝులోద్‌నుంచి అనిల్ గరాసియాలు బరిలోకి దిగారు. దేడియా పాడ నియోజకవర్గంలో ఆప్ చైతర్ వాసవను రంగంలోకి దించింది. వ్యారానుంచి బిపిన్‌చౌదరి ఆప్ అభ్యర్థిగా పోటీకి దిగారు. గుజరాత్ ఎన్నికలకోసం ఆప్ ఇప్పటివరకూ 53 మంది అభ్యర్థులపేర్లనుప్రకటించింది. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీకి ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్నాయి. గత 24 ఏళ్లుగా గుజరాత్‌లో బిజెపి అధికారంలో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా 12 ఏళ్ల 227 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆయనకంటేముందు కేశూభాయ్‌పటేల్ 216 రోజులు రాష్ట్రానికి సిఎంగా కొనసాగారు. మోదీ తర్వాత ఆనందిబెన్‌పటేల్, విజయ్‌రూపాని, ప్రస్తుతసిఎం భూపేంద్రపటేల్‌లు సిఎంలుగా పనిచేసారు. గత ఎన్నికలతరహాలో కాకుండా ఈ ఏడాది ఆమ్ ఆద్మీపార్టీ కూడా ఢిల్లీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ నేతృత్వంలో పూర్తి శక్తితో ఎన్నికల గోదాలోకి దిగింది. ఇక ముక్కోణపు పోటీ తప్పదని తెలుస్తోంది. 2023 ఫిబ్రవరి 18వ తేదీతో గుజరాత్ అసెంబ్లీ పదవీకాలం పూర్తవుతుంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2385, మృతులు 5

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,28,828

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2385 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,28,828కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,73,308 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,895కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,259కి చేరగా,79,76,070మంది వరకు కోలుకున్నారు.

1,48,371మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,16,672కి చేరింది.అందులో 67,40,564మంది కోలుకున్నారు.71,306మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,705కి చేరింది.అందులో 40,23,479మంది కోలుకున్నారు.40,292మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,88,734కి చేరింది.అందులో 35,46,524మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# కార్యకర్తలపై మంత్రి అసహనం

**లక్నో, అక్టోబరు 16:** బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఒకరు కార్యకర్తలపై అసహనంతో మైకును వారిపైకి విసిరేసారు. శనివారం మౌలో కార్యకర్తలతో బిజెప ఇసమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖమంత్రి సంజయ్‌నిషాద్ మాట్లాడుతుండగా బిజెపి కార్యకర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నారు. అది గమనించిన మంత్రి సంజయ్ నిషాద్ అసహనం వ్యక్తం చేసారు. నువ్వు నాకంటే పెద్ద రాజకీయ నాయకుడివైతే మాట్లాడు. లేకపోతే విను అంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తూమైక్‌ను విసిరేసారు. దానితో పార్టీ కార్యకర్తలునేతలు షాక్ అయ్యారు. మళ్లీ మంత్రి మాట్లాడుతూ మీరు ఉన్నతస్థాయి రాజకీయ నాయకులా అని ప్రశ్నించారు. తానుప్రసంగిస్తున్నపుడు వినకుండా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తర్వాత కార్యకర్తలనుంచి లేచి వచ్చిన స్థానికనాయకులు వేదికపై మంత్రికి నచ్చచెప్పి మళీన లమైక్ ఇచ్చారు. అయినా కూడా మంత్రి తన అసహనం వీడలేదు.



# కార్తి, పిఎస్ మిత్రన్, ప్రిన్స్ పిక్చర్స్ 'సర్దార్' ట్రైలర్ విడుదల

హీరో కార్తి, అభిమన్యుడు ఫేమ్ దర్శకుడు పిఎస్ మిత్రన్‌ల తాజా చిత్రం 'సర్దార్' బ్రిలియంట్ టీజర్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. నిర్మాతలు తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసారు. కార్తిని మారువేషంలో సర్దార్‌గా, పబ్లిసిటీ క్రేజ్ వున్న ఇన్‌స్పెక్టర్ విజయ్ ప్రకాష్‌గా ద్విపాత్రాభినయంలో పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. సైనిక సమాచారం ఉన్న ఒక సీక్రెట్ ఫైల్ మిస్ అవుతుంది.' రా' సిబిఐతో సహా ప్రతి ఒక్కరూ దాని కోసమే వెదుకుతుంటారు. చివరికి ఆ ఫైల్ ఎవరికి చిక్కింది, అందులో వున్న రహస్యాలు ఏమిటనేవి ఇందులో కథాంశంగా ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. పిఎస్ మిత్రన్ అద్భుత కథనం డిఓపీ జార్జ్ సి విలియమ్స్ బ్రిలియంట్ విజువల్స్, జివి ప్రకాష్ కుమార్ అవుట్ స్టాండింగ్ లైవ్ స్కోర్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. కార్తి పాత్ర, అభినయం ఎక్స్‌ట్రార్డినరీగా వుంది. విభిన్న షేడ్స్ ఉన్న పాత్రను అద్భుతంగా పోషించాడు. రాశిఖన్నా, రజిషా విజయన్, లైలా కూడా ట్రైలర్‌లో కనిపించి అంచనాలు పెంచారు.

ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయనుండి. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతుంది.

**తారాగణం:** కార్తి, రాశిఖన్నా, చుంకీపాండే, రజిషా విజయన్, లైలా, మునిష్కాంత్, అశ్విన్, యోగ్ జాపి, నిమ్మి, బాలాజీ శక్తివేల్, ఎలవరసు మొదలైనవారు. దర్శకత్వం: పిఎస్ మిత్రన్; నిర్మాత: ఎస్.లక్ష్మణ్‌కుమార్; బ్యానర్లు: ప్రిన్స్ పిక్చర్స్, అన్నపూర్ణ స్టూడియోస్; సంగీతం: జివి ప్రకాష్‌కుమార్; ఎడిటర్: రూబెన్; స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్, ఆర్ట్: కతీర్.



# ఇంద్రాణి టీజర్-టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌లో కూడిన సూపర్ హీరో చిత్రం

ప్రస్తుతం టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రాలకు మంచి డిమాండ్ ఉంది. అలాంటి ఒక వినూత్నమైన టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో రూపొందుతోన్న భారతదేశపు సూపర్ హీరో మూవీ' ఇంద్రాణి'. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, మేకింగ్ వీడియోకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ హీరో మంచు విష్ణు విడుదల చేశారు. మంచు విష్ణు మాట్లాడుతూ ఇంద్రాణి లాంటి ఒక కొత్త తరం మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న చిత్ర యూనిట్‌కు నా అభినందనలు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్, విఎఫ్ఎక్స్ వర్క్ అత్యుత్తమ నాణ్యతతో ఉండి చక్కగా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ ఎపిసోడ్లను అవి నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లాయి" అన్నారు.

నటుడు శివ బాలాజీ మాట్లాడుతూ' ఇంద్రాణి భుజంపై రోబో చాలా బాగుంది. దాంతోపాటు ఇంద్రాణి, ఇ-మ్యాన్‌లు వాడే సూపర్ పవర్స్ పిల్లలను, పెద్దలను తప్పకుండా ఆకట్టుకుం టాయి" అన్నారు.

చిత్ర దర్శకుడు స్టీఫెన్ పల్లం మాట్లాడుతూ' ఇంద్రాణి మూడు ఎలిగేటర్లతో చేసే ఫైట్స్, షతాఫ్ పిగర్‌తో జరిగే యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో ప్రత్యేకంగా నిలుస్తాయి. తక్కువ సమయంలోనే సినిమాకి అద్భుతమైన విజువల్స్ అందించడానికి ఎంతగానో శ్రమిస్తున్న వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ శ్రీకాంత్ కందాల, ఆయన బృందానికి నా కృతజ్ఞతలు" అన్నారు.

యానీయా భరద్వాజ్, ప్రనయిత జిజిన, గరీమా కౌశల్, కబీర్ సింగ్;షతాఫ్ ఫిగర్, సంజయ్ స్వరూప్, అజయ్, సప్తగిరి, మధునందన్, భానుప్రకాష్, సునయన, ధన్‌రాజ్, నాయుడు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. సహ నిర్మాతలు: సుధీర్ వేల్పుల, కెకె రెడ్డి, జైసన్; రచన, దర్శకత్వం, నిర్మాత: స్టీఫెన్ పల్లం; ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: స్టార్లీ పల్లం; ఛాయాగ్రహణం: చరణ్ మాధవనేని; ఎడిటింగ్: రవితేజ కుర్మాణ; ఆర్ట్ డైరెక్టర్: రవి కుమార్ గుర్రం; యాక్షన్ డైరెక్టర్: ప్రేమ్‌సన్; కో డైరెక్టర్: సాయి త్రివేది.




# వైవిధ్యమైన ప్రేమ కథతో 'ఔను నేనింతే!'

ప్రేమకథల్లో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ సత్యవిధుర మూవీస్ 'ఔను నేనింతే' పేరుతో ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. కోడైరెక్టర్‌గా అనేక చిత్రాలకు పనిచేసి, వడ్డే నవీన్‌తో 'అంటీ అంకుల్ నందగోపాల్', సంపూర్ణేష్‌బాబుతో 'బజారు రౌడీ' చిత్రాలకు దర్శకత్వం వహించిన డీవీకే నాగేశ్వరరావు ఈ చిత్రానికి దర్శకుడు. ప్రేమ కోసం ప్రాణాలర్పించే ప్రేమికులను ఇప్పటివరకు చూసాం. దీనికి భిన్నమైన కోణంలో ఈ చిత్రం ఉంటుందని దర్శకుడు డీవీకే నాగేశ్వరరావు తెలిపారు.

జి.విధురచౌదరి, చిర నాగరాజ్ గౌడ్ నిర్మిస్తున్న' ఔను నేనింతే' చిత్రం షూటింగ్ ఇదే నెల 26న హైదరాబాద్‌లో ప్రారంభిస్తారు. ఔను నేనింతేలో సంతోష్, సోనాక్షి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇతర పాత్రల్లో తనికెళ్ల భరణి, పోసాని కృష్ణమురళి, షాయాజీ షిండే, బ్రహ్మానందం, పృథ్వీ, బాబ్జీ డి, గోరంట్లబాబు, కాదంబరి కిరణ్, ఉత్తేజ్, రాజు, సన, మణిచందన, రజిత, హాసిని, లోరా, గౌతమి, అమ్ములు తదితరులు నటిస్తున్నారు. **సంగీతం:** కిషన్ కవాడియా, ఛాయాగ్రహణం: కల్యాణ్, ఫైట్స్: జాషువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కృష్ణ ఎం; కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: డీవీకె నాగేశ్వర రావు.



# 'ప్రిన్స్' నుంచి 'హూ యామ్ ఐ' లిరికల్ వీడియో విడుదల

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న శివకార్తికేయన్ కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ అనుదీప్ కెవి దర్శకత్వంలో ప్రిన్స్' అక్టోబరు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

శివకార్తికేయన్ సరసన మారియా ర్యాబోషప్క కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'బింబిలిక్కి పిలాపి", జెస్సికా పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. తాజాగా ఈ చిత్రం నుంచి హూ యామ్ ఐ పాటని విడుదల చేశారు. సంగీత సంచలనం ఎస్ తమన్ ఈ పాటని తనదైన స్టయిల్ డ్యాన్స్ నంబర్‌గా ఈ పాటని కంపోజ్ చేశారు. శివకార్తికేయన్ ఈ పాటకు చేసిన డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. డింకర్ కల్వల ఎనర్జిటిక్‌గా పాడగా, 'సరస్వతీ పుత్ర' రామజోగయ్య శాస్త్రి అందించినా సాహిత్య ఆకట్టుకుంది.

నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్ బాబు, పుస్కుర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్‌గా, ప్రవీణ్ కెఎల్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. అరుణ్ విశ్వ సహ నిర్మాత.

**తారాగణం:** శివకార్తికేయన్, మరియా ర్యాబోషప్క, సత్యరాజ్ తదితరులు.

**సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం:** అనుదీప్ కె.వి, **సంగీతం:** ఎస్ థమన్, **నిర్మాతలు:** సునీల్ నారంగ్, డి.సురేష్ బాబు, పుస్కుర్ రామ్ మోహన్ రావు, బ్యానర్లు: శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్, సమర్పణ: సోనాలి నారంగ్, సంగీతం: ఎస్ థమన్, డివోపి: మనోజ్ పరమహంస, **సహ నిర్మాత:** అరుణ్ విశ్వ, ఎడిటర్: ప్రవీణ్ కెఎల్, ఆర్ట్: నారాయణ రెడ్డి, పిఆర్వో: వంశీ-శేఖర్.



# క్రిమినల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కొత్త చిత్రం

వెర్సటైల్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో ఒక కొత్త చిత్రం చేస్తున్నారు. నిర్మాతలు బాల సుందరం, దినేష్ సుందరం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా క్రిమినల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సత్యదేశ్, డాలీ ధనంజయ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్ట్.

తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌ని ప్రకటించారు నిర్మాతలు. ప్రియా భవానీ శంకర్ ఈ చిత్రంలో ఒక మీరోయిన్‌గా నటించనుంది. ఇది ప్రియా భవానీ శంకర్ తొలి తెలుగు చిత్రం కానుంది. ఇటీవలి బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన తీరుతో సహా మరికొన్న తమిళ చిత్రాలలో ఆమె నటించారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌పై ఉన్న వస్తువులను పరిశీలిస్తే, కుట్టు కొలిచే టేప్, కట్టర్ కనిపిస్తున్నాయి. ఇందులో ప్రియా ఫ్యాషన్ డిజైనర్‌గా కనిపించనుంది. ఈ చిత్రంలో మరో హీరోయిన్ కూడా ఉండబోతున్నారు.

ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది. చరణ్ రాజ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మణికంఠన్ కృష్ణమాచారి సినిమాటోగ్రాఫర్. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

సత్యదేశ్, ధనంజయ వైవిద్యమైన పాత్రలతో అలరించి తమకంటూ ఒక మార్క్‌ని సంపాదించుకున్నారు. వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై సహజంగానే ప్రేక్షకుల్లో క్యూరీయాసిటీ నెలకొంది.

ఈ చిత్రానికి సంబంధించిన ఇతర ప్రముఖ నటీనటులను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

తారాగణం: సత్యదేశ్, డాలీ ధనంజయ, సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఈశ్వర్ కార్తీక్, అడిషినల్ స్క్రీన్ ప్లే: యువ, నిర్మాతలు: బాల సుందరం, దినేష్ సుందరం, బ్యానర్: ఓల్డ్ టౌన్‌పిక్చర్స్, డివోపి: మణికంఠన్ కృష్ణమాచారి, సంగీతం: చరణ్ రాజ్, ఎడిటర్: అనిల్ క్రిష్, డైలాగ్స్, మీరాఖ్, స్టంట్స్: సుబ్బు, కాస్ట్యూమ్ డిజైనర్: అశ్విని ముల్పూరి, గంగాధర్ బొమ్మరాజు.



## ఎన్‌బికె 107 టైటిల్ 21న విడుదల

నటసింహ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనిల క్రేజీ ప్రాజెక్ట్ ఎన్‌బికె 107 కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా నుండి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఎన్‌బికె 107 టైటిల్‌ని అక్టోబర్ 21న విడుదల చేయనున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో కొన్ని టైటిల్స్ హల్‌చల్ చేస్తున్నాయి. అయితే మేకర్స్ ఖరారు చేసిన అసలు టైటిల్ ఏంటో మరో అయిదు రోజుల్లో తెలియనుంది. శ్రుతిహాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని చిత్రాలకు బ్లాక్ బస్టర్ ఆల్బమ్‌లను అందించిన సంగీత సంచలనం ఎస్ థమన్ ఎన్‌బికె 107కి సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబీ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ ఎర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. స్టార్ రైటర్ సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందించగా, నవీన్ నూలి ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్ లక్ష్మణ్ పనిచేస్తున్నారు. **నటీనటులు:** నందమూరి బాలకృష్ణ, శృతిహాసన్, దునియా విజయ్,వరలక్ష్మి శరత్‌కుమార్, చంద్రిక రవి (స్పెషల్ నెంబర్) తదితరులు. **సాంకేతిక విభాగం:** కథ, స్క్రీన్‌ప్లే, **దర్శకత్వం:** గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, **బ్యానర్:** మైత్రీ మూవీ మేకర్స్.

## 23న ప్రభాస్ నటించిన 'బిల్లా' 4కె వెర్షన్‌లో రీ రిలీజ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన బిల్లా సినిమా రీ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో అనుష్క నాయికగా, కృష్ణంరాజు ఓ ముఖ్యపాత్రలో నటించారు. గోపీకృష్ణ మూవీస్ పతాకంపై దర్శకుడు మెహర్ రమేశ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ఈ నెల 23న 4 కె వెర్షన్‌లో రీరిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగీత దర్శకుడు మణిశర్మ, నిర్మాత నరేంద్ర, కృష్ణంరాజు కుమార్తె ప్రసీద, గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, నటులు అలీ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు మెహర్ రమేశ్ మాట్లాడుతూ స్టైలిష్ యాక్షన్ మూవీ చేద్దామన్న ప్రభాస్ కోరిక మేరకే ఈ సినిమా చేశామన్నారు. ఈ సినిమా విషయంలో తాము అనుకున్న దానికన్నా కృష్ణంరాజు ఎక్కువే సపోర్టు చేశారని మెహర్ రమేశ్ తెలిపారు. రెండు హెలికాప్టర్లు అడిగితే నాలుగు తెప్పిద్దాం అనేవారు. అలాగే కొన్ని యాక్షన్ సీన్ల కోసం కార్లు కొని, వాటిని ఈ సినిమా కోసం తగులబెట్టామని రమేశ్ గుర్తు చేశారు. వాస్తవానికి ఈ 4కె షోకి కృష్ణంరాజునే ముఖ్య అతిథి గా పిలిచి ప్రదర్శించాలనుకున్నామని, దురదృష్టవశాత్తూ ఆయన మనకు దూరమయ్యారని రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. హాస్య నటుడు అలీ మాట్లాడుతూ ఈ బిల్లా సినిమాలో తాను నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. డాడీ, అన్నయ్య కలిసి నటించిన సినిమా కావడంతో తమకెంతో స్పెషల్ అని ప్రసీద అన్నారు. అన్నయ్య పుట్టినరోజైన ఈ నెల 23న ఈ సినిమాను తిరిగి రిలీజ్ చేయడం పట్ల ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ఈ సినిమా ద్వారా వచ్చిన కలెక్షన్లను యుకె ఇండియా దయాబెటిక్ ఫుడ్ ఫౌండేషన్‌కు ఇస్తామన్నారు.

## సామూహిక కేదార గౌరీ వ్రతం రద్దు

# స్వామి అమ్మవార్లకు శాంతి అభిషేకం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో దీపావళి సందర్భంగా నిర్వహించే 'సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని' ఈ ఏడాది రద్దు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికెసాగర్‌బాబు తెలిపారు. ఆ రోజు ఆలయంలోని స్వామి అమ్మవార్లకు 'శాంతి అభిషేకాలు' నిర్వహించుటకు ఆలయ ప్రధానార్చకులు సూచించారని ఇఓ తెలిపారు. దేశంలోని ఆలయాల్లో సంప్రదాయాలు ఒకలా ఉంటే పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న పద్ధతులు జరుగుతాయని ఆయన వివరించారు. గ్రహణం సందర్భంగా దేశంలోని ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేసి పూజలు నిర్వహించే ఆచారం ఉందని అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న సంస్కృతి సంప్రదాయం నెలకొందని వివరించారు. ఈ నేపథ్యంలో ఇక్కడి ఆలయంలో 'గ్రహణం' సందర్భంగా శాంతి అభిషేకాలు నిర్వహించే సంప్రదాయం ఉందని తెలిపారు. ఈ మేరకు ఈ నెల 25న సూర్యగ్రహణం ఉంది. అదే రోజు దీపావళి. కాబట్టి ఇక్కడ సామూహిక కేదారగౌరీ వ్రతాన్ని నిర్వహించే సంప్రదాయం ఉందని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచార వ్యవహారాలకు సంబంధించి ఈ నెల 25న నిర్వహించాల్సిన గ్రహణ కాల పూజలకు సంబంధించి ఆలయ అర్చకులు డాక్టర్‌స్వామినాథన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి ఉపప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్‌తో చర్చించామని వివరించారు. ఇక్కడి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన మీదట ఇక్కడనిర్వహించే సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని రద్దు చేసినట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంగా నిర్వహిస్తున్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు. అలాగే ఆ రోజు సామూహిక కేదార గౌరీ వ్రతం రద్దుకు సంబంధించి వివరించారు. సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుంది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 25న సాయంత్రం 5గంటల 11 నిముషాల నుంచి 6.40గంటల వరకు గ్రహణం ఉంటుందన్నారు. ఆ సమయంలో స్వామి అమ్మవార్లకు శాంతి అభిషేకాలు నిర్వహించనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితీ.

ఈ నేపథ్యంలో సాయంత్రం నిర్వహించే నాల్గవ కాలాభిషేకం సందర్భంగా శాంతి అభిషేకాలునిర్వహిస్తామన్నారు. కాగా నాల్గవ కాలాభిషేకంను సాయంత్రం 7గంటలకు నిర్వహిస్తారని వివరించారు. కాగా సామూహిక వ్రతం గురించి అర్ధగిరి స్వామి వివరిస్తూ గ్రహణం రోజు గ్రహణ కాలానికి సంబంధించి 6గంటల ముందు నుంచి ఉపవాసం ముగించుకోవాలి. కాబట్టి సాధ్యం కాదు కాబట్టి ఆ రోజు 'సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని' రద్దు చేయటం జరిగిందని అర్ధగిరి స్వామి వివరించారు. ఈ అసౌకర్యాన్ని భక్తులు గుర్తించాలని ఇఓ వికెసాగర్‌బాబు వివరించారు. దేవస్థానం నిర్ణయంతో సహకరించాలని కోరారు.

# రాయలసీమలో హైకోర్టు ఏర్పాటుకు చంద్రబాబు అనుకూలమా.. వ్యతిరేకమా.. స్పష్టం చేయాలి

## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్

**అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో** రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్నది ఈ ప్రాంత వాసుల చిరకాల ఆకాంక్ష అని ఈ ప్రాంతానికి చెందిన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రాయలసీమలో హైకోర్టు ఏర్పాటుకు అనుకూలమో.. వ్యతిరేకమో.. స్పష్టం చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని 24వ డివిజన్‌లో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డితో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. వికేంద్రీకరణకు మద్దతు ఇవ్వకుండా రాయలసీమకు రాజధాని రాకుండా అడ్డుకుంటే రాయలసీమ ద్రోహులుగా చరిత్రలో ప్రతిపక్ష పార్టీల నేతలు నిలిచిపోతారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం అన్ని ప్రాంతాల అభివృద్ధి దిశగా కృషి చేస్తూ ప్రజా మన్ననలు చూరగొంటున్నారన్నారు. గతంలో అభివృద్ధి అంతా ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కావడంతో రాష్ట్ర విభజనకు కారణమైందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు ఆస్కారం ఉండకూడదన్న భావనతో అన్ని ప్రాంతాలూ సమాన అభివృద్ధి సాధించాలన్న భావనతో మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అందులోభాగంగానే విశాఖ పట్నంలో క్యాపిటల్ రాజధానిగా, అమరావతిని శాసన రాజధానిగా, కర్నూలును న్యాయరాజధానిగా తీర్చి దిద్దే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైజాగ్‌లో రాజధాని కావాలని ఆ ప్రాంత వాసులు కోరుతూ నిన్న జరిగిన సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం వ్యక్తం చేశారన్నారు. దీనిని ఓర్వలేని జనసేన పార్టీ సాక్షాత్తుమంత్రుల కాన్వాజ్‌పై దాడి చేయడం అప్రజాస్వామికం అన్నారు. అధికార వికేంద్రీకరణను అడ్డుకునే పార్టీలు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ప్రధానంగా కర్నూలులో హైకోర్టు కావాలన్నది రాయలసీమ వాసుల ఆకాంక్ష అని ఈ ప్రాంత వాసి అయిన చంద్రబాబు నాయుడు కర్నూలులో హైకోర్టు రావాలో వద్దో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అధికార వికేంద్రీకరణతోపాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమం జరిగి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓ బిరెడ్డి, కార్పోరేటర్లు లీలావతి, సైఫుల్లా బేగ్, సాకే చంద్రశేఖర్, అనిల్‌కుమార్‌రెడ్డి, మైనార్టీ నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ సీనియర్‌నేతలు అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, పోతులయ్య, లింగాల రమేష్, నాగార్జునరెడ్డి, నగేష్, స్థానిక నేతలు గోవిందు, చిరంజీవి, తిరుపాల్, చంద్రనాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

## ఆర్టీసి డిపోల మూసివేత

- రాణిగంజ్, ముషీరాబాద్ డిపోలపై వేటు
- సిబ్బంది, బస్సులు ఇతర డిపోల్లో సర్దుబాటు
- రాష్ట్రంలో 97 డిపోలకు చేరిన మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ) నష్టాల్లో ఉన్న డిపోలను కుదింపు చర్యలకు సంస్థ యాజమాన్యం పాల్పడుతోంది. ఈ నేపథ్యంలో వాటని మూసివేతకు ఉపక్రమించింది. దశల వారీగా ఇటువంటి డిపోలను మూసివేసి ఇతర డిపోల్లో విలీనం చేయాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ క్రమంలోనే తొలిసారిగా హైదరాబాద్ గ్రేటర్ జోన్ పరిధిలోని రెండు ఆర్టీసీ డిపోలను మూసివేస్తూ సంస్థ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రాణిగంజ్‌లోని రెండు ఆర్టీసీ డిపోలు ఉండగా, వాటిలో ఒక డిపోను మూసివేస్తున్నారు. దాన్ని మిగిలిన రాణిగంజ్ డిపోలో కలుపుతున్నారు. అలాగే ముషీరాబాద్‌లోని రెండు ఆర్టీసీ డిపోలలో మొదటి డిపోను మూసివేసి దాన్ని రెండో డిపోలో కలిపివేస్తున్నారు. మూసివేస్తున్న డిపోల్లో ఇప్పటి వరకూ ఉన్న బస్సులు, సిబ్బందిని ఇతర డిపోల్లో సర్దుబాటు చేయాలని యాజమాన్యం ఆదేశించింది. ఈ రెండు ఆర్టీసీ డిపోల మూసివేత ప్రక్రియను ఈ నెల 17వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసింది. అదే సమయంలో ఇంత వరకూ ఆయా రెండు డిపోల్లో పనిచేస్తున్న సిబ్బందిని వారి సమ్మతితో ఇతర డిపోలకకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. కాగా ఈ రెండు డిపోల మూసివేతతో రాష్ట్రంలో ఇటువంటి ఆర్టీసీ డిపోల సంఖ్య 96కు చేరుతున్నట్లు సంస్థ అధికవర్గాలు వెల్లడించాయి.

## నిజామాబాద్‌లో ఆర్టీసి బస్సులు ఢీ

### 30 మందికి గాయాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్న దుర్ఘటనలో 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. జిల్లాలోని చిన్నాపూర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం వరంగల్ డిపోకు చెందిన బస్సు రోడ్డుపైనే ఆగిపోవడంతో మరమ్మతుల కోసం డ్రైవర్ బస్సును అక్కడే నిలిపి వుంచాడు. ఇదే సమయంలో నిర్మల్ నుంచి నిజాబామాద్ వైపు వస్తున్న నిజామాబాద్-2 డిపోకు చెందిన బస్సు వేగంగా వచ్చి వరంగల్ డిపోకు చెందిన బస్సును వెనుక నుంచి ఢీకొనగా నిజామాబాద్ బస్సులోని 30 మంది గాయపడ్డారు. వీరిలో 12 మందికి తీవ్రంగా గాయలయ్యాయి. ఈ బస్సులో మొత్తం 44 మంది ప్రయాణీకులున్నారు. వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారికి అక్కడ వైద్య సేవలందించారు. ప్రమాదంలో నిజామాబాద్-2 డిపో బస్సు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిని నుజ్జయ్యింది. ఘటనకు కారణమైన నిజామాబాద్ డిపో బస్సు డ్రైవర్‌పై ప్రయాణీకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. ఆగివున్న వరంగల్ డిపో బస్సులో ప్రయాణీకులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు చెబుతున్నారు.



కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కాకతీయ వర్సిటీ విసి తాటికొండ రమేశ్, డా. శంకరనారాయణ, వి. రవికుమార్ తదితరులు

## ఉపాధ్యాయులకు జాతీయస్థాయి అవార్డులు గర్వకారణం

### కాకతీయ వర్సిటీ విసి తాటికొండ రమేశ్
### 'నేనెరిగిన శంకరనారాయణ' గ్రంథావిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** భారతదేశానికి గర్వకారణమైన వ్యక్తి దివంగత రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను జాతీయ అవార్డులతో సత్కరించడం గొప్ప విషయమని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేశ్ అన్నారు. దివ్యాంగులకు స్ఫూర్తి అయిన వెనిశెట్టి రవి కుమార్ అధ్యక్షతన ఈ కార్య క్రమం నిర్వహించారు. వెనిశెట్టి రవికుమార్ హాస్యబ్రహ్మ శంకరనారాయణపై రచించిన 'నేనెరిగిన శంకరనారాయణ' అనే గ్రంథాన్ని ఉప కులపతి, ఇతర అతిథులు కలిసి ఆవిష్కరించారు. శంకర్‌నారాయణ హాస్యబ్రహ్మగా పేరు గాంచారని, అనేక దేశాల్లో తెలుగువారిని తన హాస్యంతో రంజింపచేశారని తెలిపారు. ఆదివారం ఉదయం వెనిశెట్టి జగదీశ్వరయ్య మెమోరియల్ సేవా సమితి నిర్వహించిన కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఎపి, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన ఉపాధ్యా యులకు అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందజేశారు. ఆచార్య తాటికొండ రమేశ్ మాట్లాడుతూ జాతీయస్థాయి అవార్డు పొందిన అధ్యాపకులకు మరింత బాధ్యత పెంచుతుందని తెలిపారు. శంకరనారాయణ హాస్య చలోక్తులు విసిరారు. అవార్డులు వచ్చిన వారిలో కర్ణాటక నుంచి ఆర్‌ఎస్ ఉషారాణి, రవిచందర్‌రెడ్డి, తమిళనాడు నుంచి ఎస్.యజ్ఞశేఖర్, కేరళ నుంచి వీరన్‌కుట్టి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోగల చందర్, ఆచార్య విజయ లక్ష్మి, ఎం.సత్యనారాయణ, వీ.రవీందర్, ఎస్. రాజయ్య, పి.లలితారాణి, ఆచార్య ఉషారాణి, ఈశ్వరయ్య, శ్రీనివాస్, శరత్‌కుమార్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వేదపండితుల సంభావన పెంచేందుకు కృషి

- టిటిడి బోర్డు ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** అధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని సుప్రీంకోర్టు గౌరవ న్యాయమూర్తి పమిడిఘంటం శ్రీనర సింహ చెప్పారు. వేదశాస్త్ర పరిషత్తును అభివృద్ధి చేయాలని సూచించారు. శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి వేద శాస్త్ర పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం సాయం త్రం లిబర్టి వద్దగల టిటిడి తిరునిలయంలో పరిషత్తు ఛైర్మన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి స్వర్గీయ బ్రహ్మశ్రీ జస్టిస్ పమిడిఘంటం కోదండరామయ్య 96వ జయంత్యుత్సవం సందర్భంగా జరిగిన 'వేదశాస్త్రవిద్య వత్సభ'లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ వేద పండితుల సంభావన పెంచేందుకు వచ్చే టిటిడి బోర్డు సమావేశంలో చర్చించి తగు నిర్ణయిం తీసుకుంటామని చెప్పారు. వేదా లను, వేదశాస్త్ర పరిషత్తులను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. వేద పండితులు ఉత్సహంగా పనిచేయాలని వారు అలా పనిచేయడానికి ఎంచేయాలో తెలియజేయాలని కోరారు. పరిషత్తు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రైవేటు వేద పాఠశాలల కూడా ఉన్నాయని వాటికి కూడా ప్రోత్సహాలు ఇవ్వడానికి ముందుకు వస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనరసింహాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సలక్షణ ఘనపాఠి డా.విష్ణుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించగా పరిషత్తు కార్యదర్శి డా.శ్రీరాం మొక్కపాటి, ప్రతినిధి పి.వెంకటరమణ, టిటిడి అధికారి జగన్ మోహనా చారి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వై.వి.సుబ్బారెడ్డి పంచగవ్వ ఉత్పత్తుల విక్రయిం గురించి జగన్ మోహనాచారిని అడిగి తెలుసుకున్నారు.



శ్రీనరసింహాను సత్కరిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి

# 'కోటా'ను మించిన నటుడు సిఎం కెసిఆర్

- బిజెపి ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ ఆత్మగౌరవానికి, కల్వకుంట్ల కుటుంబానికి మద్యేనని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఎర్రవెల్లిలో 100 ఇళ్లు నిర్మించి ఎనిమిదేళ్లుగా అవే చూపిస్తున్నారని టిఆర్‌ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారన్నారు. మునుగోడు ఉప ఎన్నిక కోసమే ఎస్టీల రిజర్వేషన్ పెంచారని విమర్శించారు. సిఎం కెసిఆర్‌కు ఇంత ఆస్తి ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ పేరుతో ఓట్లు దండుకుంటున్నారన్నారని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ కోటా శ్రీనివాస్‌ను మించిన నటుడు అన్నారు.



# హుస్నాబాద్ అమరుల స్తూపాన్ని పునర్నిర్మించాలి

- భారత కార్మిక సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్‌షావలి, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్‌నాయక్

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** రైతాంగ సాయుధ పోరాటాలకు అనుగు ణంగా పోరాటవీరులను తుదముట్టించి పోరును అణిచివేసేందుకు సాగిన యుద్ధంలో నేలకొరిగిన అమరుల వీరుల చిహ్నంగా హుస్నాబాద్‌లో నెలకొల్పిన భారీ అమరవీరుల స్తూపాన్ని 1991 ప్రాంతంలో నేలకొరిగేలా చేసిన ప్రభుత్వం ప్రస్తుతం హుస్నాబాద్ అమరులవీరుల స్తూపాన్ని పునర్‌నిర్మిం చాలని భారత కార్మిక సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్‌షావళి, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి బానోతు సంతోష్‌నాయక్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సమావేశం అనంతరం విడుదల చేసిన ప్రకటన నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణంలని ఓ రహస్య ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసి చంద్రపుల్లారెడ్డి 38వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సమావేశాలను విజయవంల చేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ (ఎంఎల్) ప్రతిఘటన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోతు సంతోష్‌నాయక్ వివరించారు. భూమి కోసం భుక్తి కోసం సమాజస్థాపపనకై పోరాటలు చేసి వరంగల్ జిల్లాలోని అటవీప్రాంతంలో ఎదురుకాల్పుల్లో అమరులైన చర్మణ, కృష్ణ ఖమ్మం జిల్లా గుండాల మండలం మణుగూరు గుప్పరాయి అడవుల్లో అసువులు బాసిన అమరులు శంకర్,, భూపతి, పద్మక్క, పూలక్క, కామ్రేడ్ కర్మన సురేష్, మోజెప్‌ల ఆశయసాధన కోస ం వారు ఇచ్చిన చైతన్యస్ఫూర్తితో పోరును కొనసాగిస్తామని సంతోష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ఇల్లందులో జరిగే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతిసభకు వందలాదిమంది తరలిరావాలని సంతోష్‌నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం కేంద్రకమిటీ కార్యదర్శి షేక్‌షావళి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజ్వామిక అమానుష కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ప్రజలు సంఘటితంగా ఏకమై ఉద్యమించాలని వారు ప్రజలకు పిలుపు నిచ్చారు. సిపిఐ (ఎంఎల్)ప్రతిఘన ఆధ్వర్యంలో నవంబరు 1నుండి 30వరకు గ్రామగ్రామాన స్థానిక అమరుల సంస్మరణ సభలు, సమావేశాను నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తూ పోరుబాటకు నడిపించాలని వారు పిలుపునిచ్చారు. కామ్రేడ్ అమరుడు చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో మూడు లక్షల ఎకరాల అటవీభూములు భూస్వా ములకు సంబంధించిన భూములను ఆక్రమించుకుని పంచిన చరిత్ర ప్రతిఘటన పార్టీకి ఉందని గుర్తు చేశారు.

## నవంబరు 4 నుంచి వరంగల్‌లో

# పిడిఎస్‌యు రాష్ట్ర 3వ మహాసభలు



వాల్‌పోస్టర్‌ను పిఒడబ్ల్యు జాతీయ కన్వీనర్ ఆవిష్కరిస్తున్న వి.సంధ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర 3వ మహాసభలు నవంబరు 4, 5, 6 తేదీలలో వరంగల్ నగరంలో జరుగుతాయని సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పిఒడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి.సంధ్య ఈ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను అవిష్కరించి మాట్లాడారు. 48 సంవత్సరాలు చరిత్ర కలిగిన పిడిఎస్‌యు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 19 మహాసభలు పూర్తి చేసుకుని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3వ మహాసభలను నిర్వహించుకోవడం అభినందనీ యమ న్నారు. ఈ సభలు విజయవంతం కావాలని కాంక్షిస్తూ విద్యార్థుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగానికి తగినన్ని నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని, ఈ తీరును ఎండగంటేందుకు ఈ మహాసభలలో విద్యార్థుల ఉద్యమ కార్యాచరణ ఉండాలని పిలుపునిచ్చారు. అందరికి సమానమైన విద్య విధానం అమలు కోసం జార్జి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీవారి పోరాట స్ఫూర్తితో సమరశీల పోరాటాలను నిర్వహించాలని. విద్య కాషాయికరణ, మనువాద భావజాలాన్ని పెంచి పోషించే నూతన విద్యావిధానాన్ని 2020 వ్యతిరేకించాలని ఆమె విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. డా.కొండా నాగేశ్వర్‌రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సమున్నత మాట్లాడుతూ ఈ దేశ సంపద సృష్టిలో ప్రధాన మైన శ్రామిక వర్గాలకు ఆదివాసీలకు, మూల వాసులకు దోపిడీకి గురవుతున్న అట్టడుగు వర్గాలకు విద్యను అందకుండా చేయడం ద్వారా బ్రాహ్మణీయ జ్ఞానతంలో కూడిన దేశంగా తయారుచేయడమే లక్ష్యంగా పెట్టుకుని నూతన విద్యావిధానం పేరుతో నేడు కే ంద్ర ప్రభుత్వం ముందుకు వస్తున్నదని ఆరోపించారు. దేశంలో లౌకిక ప్రజాతంత్ర విద్య కావాలని పిడిఎస్‌యు గత 48 సంవత్సరాలుగా పోరాడుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రియాజ్, కె.గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిఎం కిసాన్ పెట్టుబడి సాయం విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం సొమ్మును సోమవారం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. దేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళనల్ 2022 సదస్సును సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. ఈ వేదికగా ప్రధాన మంత్రి మోదీ 12వ విడత కిసాన్ సమ్మాన్ నిధులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. ఈ పథకం కింద రైతాంగానికి ఏడాదికి 6 వేల రూపాయల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. ఇందుకు గాను విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా 6 వేల రూపాయలను విడుదల చేస్తోంది. ఇప్పటి వరకూ పిఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద 11 విడతలుగా నిధులు విడుదల చేసింది.

## రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని ఖమ్మం, జమ్మికుంట, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పత్తి కొనుగోలు జరుగుతున్నాయి. ఆయా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో క్వింటాలుకు 8,200 రూపాయల నుండి 8,500 రూపాయల వరకూ ధర పలుకుతున్నాయి. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు 6,300 రూపాయలుగా ఉంది. కానీ ఈ ఏడాది బహిరంగ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు ఉన్నాయి. దీంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోళ్లు అవసరం లేకుండా పోయింది. వ్యాపారులే పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలు క్రమంగా మరింత పెరగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి రెండు, మూడు సంవత్సరాలుగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధర పెరుగుతో తోంది. దానికి తోడు ఈ ఏడాది భారీ వర్షాలు, తెగుళ్ల కారణంగా దిగుబడి చాలా మేరకు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో పత్తి ధరలో పెరుగుదల చోటు చేసుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోపక్క పత్తిలో తేమ 8 శతం పెరిగే కోత విధిస్తామని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. ఇటీవల కాలం వరుసగా వర్షాలు కురియడంతో పత్తితో తేమ శాతం 20 వరకూ ఉంటుందని రైతులు అంటున్నారు. సహజంగా వచ్చే తేమను తగ్గించాలంటే పత్తిని ఆరబెట్టాల్సి ఉంటుంది. అసలు ఆరబెట్టేందుకు వీలు లేకుండా తరచూ వర్షాలు కురుస్తూనే ఉంటున్నాయి. దీంతో రైతాంగంలో మద్దతు ధరల విషయంలో ఆందోళన వ్యక్తమవుతోంది.



శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో మూట్‌కోర్టు పోటీల్లో విజేతలుగా రాణించిన వారికి బహుమతిని అందజేసిన హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ పి.మాధవిదేవి, చిత్రంలో నల్సార్ రిజిస్ట్రార్, ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ పి.బాలకిష్టారెడ్డి తదితరులు

## నల్సార్‌లో జరిగిన మూట్ కోర్టు పోటీలు

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.మాధవిదేవి

**శామీర్‌పేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:** శామీర్‌పేటలోని నల్సార్‌లో 15వ నల్సార్ జస్టిస్ బోధ్ రాజ్ సావని మెమోరియల్ మూట్ కోర్టు పోటీలు మూడు రోజుల పాటు జరిగాయి. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఈ మూట్ కోర్టు పోటీల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ నెల 14నుంచి 16వ తేదీ వరకు నల్సార్ లా యూనివర్సిటీలో మూట్‌కోర్టు పోటీలు జరిగాయి. ఈ మూట్ కోర్టు పోటీల ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.మాదవిదేవి ముఖ్య అథితిగా పాల్గొని విజేతలకు బహుమతులను షీల్డ్‌లను అందజేశారు. న్యాయవిద్యను అభ్యసిస్తూ మూట్‌కోర్టు పోటీల్లో పాల్గొన్న న్యాయ విద్యార్థులను ఆమె అభినందించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.మాదవిదేవి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో, న్యాయరంగంలో విద్యార్థులు రాణించాలని, సమాజాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. నల్సార్ లా యూనివర్సిటీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. న్యాయవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆమె ప్రోత్సహించారు. నల్సార్ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ పి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ మూట్‌కోర్టు పోటీలలో పాల్గొన్న టీమ్‌ల విద్యార్థులను అభినందించారు. నల్సార్‌లో మూడు రోజుల పాటు జరిగిన జస్టిస్ బిఆర్ సావని మెమోరియల్ మూట్ కోర్టు పోటీలు విద్యార్థులు ఉత్సాహంగ జరుపుకోవటం జరిగిందని నిర్వహించిన కమిటీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నల్సార్ ప్రొఫెసర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ బోణీ

## యుఎఇ జట్టుపై మూడు వికెట్ల తేడాతో విక్టరీ

**గీలాంగ్(ఆస్ట్రేలియా):** టి20 ప్రపంచకప్‌లో నెదర్లాండ్స్ జట్టు బోణీ కొట్టింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్‌ప్రతిభ చూపించిన నెదర్లాండ్స్ 3 వికెట్ల తేడాతో విజయం అందుకుంది. దాంతో గ్రూప్ ఎలో రెండు పాయింట్లతో రెండోస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌కంటే ముందుగ్రూప్ ఎలో జరిగినమ్యాచ్‌లో శ్రీలంకపై 55 పరుగుల తేడాతోగెలిచిన నమీబియా పట్టికలో టాప్‌లో ఉంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన యుఎఇ టీమ్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 111 పరుగులుచేసింది. టీమ్‌లో ఓపెనర్ మహ్మద్ వసీమ్ 41 పరుగులుచేసాడు. 47 బంతుల్లో ఒకఫోరు, రెండుసిక్సులు సాధించాడు. కెప్టెన్ రిజ్వాన్ ఒకే పరుగుతో నిరాసపరిచాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో బాడ్‌డీలీడే మూడు వికెట్లు తీయగా పరీద్‌రెండు, టిమ్, వాన్‌డెర్ చెరోవికెట్‌తీసారు. 112 పరుగుల లక్ష్యఛేదనలో నెదర్లాండ్స్ వరుసగా వికెట్లు నష్టపోకుండా జాగ్రత్తపడింది. ఏ బ్యాటర్‌కూడా మెరుగైన స్కోరుమాత్రం చేయలేకోయారు. ఓపెనర్ మాక్స్ డౌడ్ 23 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు.

కెప్టెన్ ఎడ్వర్డ్ 16 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. చివరివరకూ క్రీజులో నిలిచి తెలివిగా మ్యాచ్‌ని ఒక బంతి మిగిలి ఉండగానే 112/7తో ముగించాడు. మ్యాచ్‌లో నెదర్లాండ్స్ విజయానికి చివరి ఆరు బంతుల్లో ఆరుపరుగులు అవసరం అయ్యాయి. ఈదశలో చివరి ఓవర్‌వేసిన పరీద్ తొలిమూడు బంతుల్లో మూడు పరుగులే ఇచ్చాడు. దాంతో మ్యాచ్ ఆసక్తిగా మారింది. కానీ నాలుగోబంతికి డుబల్‌తీసిన ఎడ్వర్డ్ స్కోరుని సమంచేసి ఐదోబంతికి మ్యాచ్‌ని సింగిల్‌తోముగించాడు.

## ఐసిసి గుడ్‌న్యూస్... కరోనా పాజిటివ్‌రోగులు కూడా ఆడొచ్చు!

**పెర్త్:** టి20 ప్రపంచకప్ 2022 టోర్నీలో ఆట నిబంధనలను ఐసిసి మార్చింది. మరో నిబంధనను కూడా సవరించింది. టోర్నీ ఆడే సమయంలో ప్లేయర్‌కి కరోనాసోకినా ఆతడిని తుదిజట్టులో ఆడించవచ్చని వెల్లడించింది. ఇప్పటివరకూ కరోనా పాజిటివ్ ప్లేయర్లను మ్యాచ్‌ల్లో ఆడించడంలేదు. పాజిటివ్ ఉన్న ప్లేయర్‌ణి ఐసొలేషన్‌లో ఉంచడంతోపాటు ఆతనితో పూర్తిపరిచయంలో ఉన్న వారినికూడా క్వారంటైన్‌లో ఉంచేలా కఠినమైన నిబంధనలను అమలుచేసింది. కానీ ఈ నిబంధన కారణంగా కొన్ని జట్లు ఇబ్బందులుపడ్డాయి. మరి కొన్ని టీమ్‌ప్రధాన ఆటగాళ్లలేకుండానే మ్యాచ్‌లు ఆడాల్సిన పరిస్థితి తలెత్తింది.అయితే టి20 ప్రపంచకప్ 2022లోమాత్రం కరోనా పాజిటివ్‌గా తేలిన ప్లేయర్‌కూడా మ్యాచ్‌లో ఆడవచ్చని ఐసిసి ప్రకటించింది. కరోనాసోకిన ప్లేయర్‌ణు టీమ్ డాక్టర్ అనుమతిస్తే మ్యాచ్‌లో ఆడించవచ్చని ఐసిసి స్పష్టంచేసింది. అయితే ప్లేయర్ ఐసొలేషన్‌లో ఉంటానని అడగకుండా ఉండాలని షరతులుపెట్టింది. ప్లేయర్ నీరసంగా ఉండి మ్యాచ్‌లో ఆడటం సురక్షితం కాదని టీమ్ డాక్టర్ భావిస్తే రిజర్వ్ ప్లేయర్‌నుంచి ఆతనిస్థానంలోమరోప్లేయర్‌ని టీమ్ ఆడించుకోవచ్చునికూడాఐసిసి స్పష్టంచేసింది. అయితే కరోనా సోకిన ప్లేయర్ మ్యాచ్‌లో ఆడితేమ ఆత్రం ఆటగాళ్లసామాజిక దూరం పాటించడం తప్పనిసరి అని షరతులు పెట్టింది.

# శ్రీలంకపై నమీబియా విజయం

## 55 పరుగుల తేడాతో లంకజట్టు ఓటమి



**గీలాంగ్(ఆస్ట్రేలియా'):** టి20 ప్రపంచకప్ క్వాలిఫయర్‌రౌండ్ తొలిమ్యాచ్‌లోనే సంచలన ఫలితం వచ్చింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పసికూన నమీబియా 55 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచిన ఎలంక బౌలింగ్ ఎంచుకోగా నమీబియా 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 163 పరుగులుచేసింది. నమీబియా బ్యాటర్లలో జెఎన్ ఫ్రైలింక్ 28 బంతుల్లో 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

చివరిలో జెజెస్మిత్ 16 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆరంభంలోనే వికెట్లు కోల్పోయింది.పవర్‌ప్లేలో 21 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన శ్రీలంక కోలుకోలేకపోయింది. రాజపక్స 20, కెప్టెన్ ఎండి షనక 29 ఆదుకునే యత్నాలుచేసారు. వారిద్దరూ ఔట్ అయ్యాక మిగిలిన బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. దీనితో ఎలంక 19 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది.శ్రీలంక బ్యాటర్లలో రాజపక్స, షనకతోపాటు 11 నంబరు బ్యాట్స్‌మాన్ తీక్షణ 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. వీరుమాత్రమే రెండంకెల స్కోరుచేసారు. నమీబియా బౌలర్లలో వైజ్, స్కాల్ట్జ్, షికోంగో, ఫ్రైలింగ్ తలో రెండు వికెట్లు తీసారు. స్మిత్ ఒక వికెట్ తీసాడు. ఆసియాకప్‌లో విజేతగా నిలిచిన ఎలంక వరల్డ్‌కప్ క్వాలిఫయర్‌రౌండ్‌లోపసికూన జట్టుపై ఓటమి ఆశ్చర్యం కలిగించింది. అద్భుత ప్రదర్శనతో శ్రీలంకను ఓడించిన నమీబియా ఆటగాళ్లను క్రికెట్ రంగం ప్రశంసిస్తోంది.



## టి20 వ్యాఖ్యాతల్లో ముగ్గురుభారతీయులు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్ సిరీస్‌కు క్రికెట్ వ్యాఖ్యాతల జాబితాను ఐసిసి వెల్లడించింది. ఆజాబితాలోముగ్గురుభారతీయులకు చోటు దక్కింది. టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి,మాజీ సారథి సునీల్ గవాస్కర్, హార్షాభోగ్లేను వ్యాఖ్యాతలుగా ఐసిసి ఎంపిక చేసింది. అయితే వివాదాస్పద వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్‌కు చోటురాలేదు. మొత్తంగా వివిధ దేశాలనుంచి 29 మందికిచోటు లభించింది. ఈసారి ముగ్గురు మహిళా వ్యాఖ్యాతలను ఎంపికచేసింది. ఇంగ్లండ్‌కు చెందిన ఇషాగుహ, మెల్‌జోన్స్, నథాలి జర్మానోస్ ప్రపంచకప్‌లో వమిళా వ్యాఖ్యాతలుగా ఉంటారు. ప్రపంచకప్ వ్యాఖ్యాతలప్యానెల్‌లో భారత్ ప్రతినిధులతోపాటున్యూజిలాండ్‌కు చెందిన డానీ మారిసన్, సైమన్‌డౌల్, వెస్టిండీస్‌కు చెందిన ఇయాన్‌బిషప్, ఇంగ్లండ్‌కు చెందిన నాసిర్ హుస్సేన్‌లు వ్యాఖ్యానం సెంటర్‌ఆఫ్‌ది అట్రాక్షన్ అవుతుందని అంచనా. మొత్తం ఎంపికయిన ప్రతినిదులనుచూస్తే ఆసీస్‌నుంచి ఆడమ్‌గిల్‌క్రిస్ట్, బంగ్లదేశ్‌నుంచి అథర్ ఆలీఖాన్, పాక్‌నుంచి బాజిద్‌ఖాన్, నమీబియానుంచి బ్రియాన్‌ముర్గత్రయోడ్, వెస్టిండీస్‌నుంచి కార్లోత్‌బ్రాత్‌వైట్, సౌతాఫ్రికానుంచి డేల్‌స్టెయిన్, కివీస్‌నుంచి డానీ మారిసన్, ఆసీస్‌నుంచే డిర్క్ నానెస్, ఇంగ్లండ్ నుంచి ఇయాన్‌మోర్గాన్, వెస్టిండీస్‌నుంచి ఇయాన్‌బిషఫ్, కివీస్ ఇయాన్‌స్మిత్, ఇంగ్లండ్‌ణుంచి ఇషాగుహా, ఆసీస్ మాజీ మార్క్ హోవర్డ్, మెల్‌జోన్స్, ఇంగ్లండ్‌నుంచి మైఖేల్ అథర్టన్, ఆసీస్ నుంచి మైకేల్ క్లార్క్, ఇంగ్లండ్ నాసిర్ హుస్సేన్, గ్రీస్‌నుంచి నథాలి జర్మానోస్, ఇంగ్లండ్‌నుంచి నీల్‌ఓబ్రెయిన్, జింబాబ్వేనుంచి పోమి ఎంబాంగ్వా, స్కాట్లాండ్‌నుంచి ప్రెస్టన్ మోమ్సేన్, శ్రీలంకనుంచి రసెల్ ఆర్నాల్డ్, వెస్టిండీస్‌నుంచి సామ్యూల్‌బద్రి, ఆసీస్ షేన్ వాట్సన్, దక్షిణాఫ్రికానుంచి షాన్ పొలాక్, న్యూజిలాండ్‌నుంచి సైమన్‌డౌల్, ఇండియానుంచి ćసునీల్ గవాస్కర్‌లు ఎంపికయ్యారు.

## క్యాబ్ అధ్యక్షపదవి ఎన్నికల్లోకి గంగూలీ



**కోల్‌కత్తా:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి తప్పుకుంటున్న సౌరభ్‌గంగూలీ కొత్తపదవిలోకి వస్తున్నాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్(క్యాబ్)అధ్యక్ష బాద్యతలు చేపట్టబోతున్నాడు. 2015:19 సంవత్సరాల్లో నాలుగేళ్లపాటు క్యాబ్ అధ్యక్షుడిగా పనిచేసిన దాదా తిరిగి తన పాతబాధ్యతలను అందుకోనున్నాడు. తాను క్యాబ్ ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు గంగూలీ స్వయంగా వెల్లడించాడు. ఈనెల 22న నామినేషన్ దాఖలుచేయాలని భావిస్తున్నట్లు తెలిపాడు. తాను ఐదేళ్లుగా క్యాబ్‌లో ఉన్నానని లోధా నిబంధనల ప్రకారం మరోనాలుగేళ్లపాటుకొనసాగే వీలుందని గంగూలీ తెలిపాడు. క్యాబ్ అధ్యక్షపదవికోసం అభిషేక్ దాల్మియా స్థానంలో గంగూలీ అన్నయ్య స్నేహాశీష్ పోటీచేస్తాడనుకున్నారు. ఇపుడునేరుగా దాదాయే బరిలోకి దిగుతుండటంతో సమీకరణలు మారతున్నాయి. ఈనెల 20న తన ప్యానెల్‌ను ఖరారుచేస్తానని గంగూలీ చెప్పాడు. 2019లో బ్రిజేష్ పటేల్ బిసిసిఐ అధ్యక్షుడు అవుతాడని భావించగా చివరినిమిషంలో గంగూలీని ఆ పదవి వరించింది. ఈనెల 20న ఐసిసి ఛైర్మన్‌పదవికి నామినేషన్ దాఖలుచేయాల్సి ఉంది. కానీ బిసిసిఐకి రెండోసారి కావాలని దాదా భావించినా బోర్డు సభ్యులు దాదా పనితీరుపై అసంతృప్తిప్రకటించడంతో చేజారిపోయింది. ఐసిసి ఛైర్మన్‌పదవికి గంగూలీ పోటీ అనేది చెప్పలేమనిబోర్డు సభ్యులే చెపుతున్నారు. క్యాబ్‌ప్రతినిధిగా బోర్డు సమావేశాల్లో దాదాపాల్గొనే ఛాన్స్ ఉంది. అక్టోబరు 18న ముంబైలో బిసిసిఐ ఎజిఎం సమావేశం తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. బోర్డుసభ్యులనుంచే అభిప్రాయసేకరణ ఉంటున్నందున ముందు క్యాబ్‌లో నెగ్గితే బిసిసిఐ బోర్డులో సభ్యత్వం వస్తుంది. మళ్లీ చక్రం తిప్పేందుకు ఛాన్స్ ఉంటుందన్న భావనతోనే గంగూలీ క్యాబ్ అధ్యక్షపదవికి పోటీచేస్తున్నట్లు సమాచారం.

## డిసెంబరు 16న ఐపిఎల్‌మినీ వేలం

**బెంగళూరు:** ఐపిఎల్ 2023 మినీ వేలానికిముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. గతసీజన్ వేలం జరిగిన బెంగళూరులోనే ఈసారి కూడా వేలాన్ని నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌ను మార్చి చివరివారంలోప్రారంభించేందుకు భావిస్తు న్న బిసిసిఐ డిసెంబరు16న మినివేలం నిర్వహించాలనినిర్ణయించింది. వార్షిక సర్వప్రతిని ధిసభలో మినీ వేలం తేదీని ఖరారుచేయడంతోపాటుఫ్రాంచైజీల పర్సు వాల్యూనికూడా సవరించినట్లు సమాచారం. పర్స్ వాల్యూని 90 నుంచి 95 కోట్లకు పెంచింది. 18న జరిగే వార్షిక సమావేశంలో అధికారికంగా ప్రకటిస్తారు.

వచ్చే ఐపిఎల్‌సీజన్‌ను హోం అండ్ అవే పద్దతిలో ఇంటా బయటా నిర్వహిస్తామని బిసిసిఐ చీఫ్ సౌరవ్‌గంగూలీ స్వయంగాప్రకటించాడు. అయితే ఇపుడుగంగూలీ దిగిపోతుండటంతో మ్యాచ్‌లు ఎప్పుడు ఎక్కడ ఎలా నిర్వహిస్తారన్నది మళ్లీ తేలాల్సి ఉంది. సిఎస్కేనుంచి రవీంద్రజడేజా, గుజరాత్‌నుంచి వుభ్‌మన్‌గిల్ బయటకు వస్తారన్న ప్రచారంజోరుగా ఉంది. అలాగే వచ్చే ఏడాది ఐపిఎల్‌కు పలువురు కొత్త విదేశీ స్టార్లుకూడా వస్తారని అంచనా. మినీ వేలం టి20 ప్రపంచకప్‌లోప్రదర్శన ఆధారంగా జరుగుతుందని ఫ్యాన్స్ అంచనాలుజోరందుకున్నాయి.



## రికార్డుస్థాయిలో మొబైల్ ఫోన్ల ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 16: గత నెలలో భారత్ నెలవారీ మొబైల్‌ఫోన్‌ల ఎగుమతులు తొలిసారిగా ఒక బిలియన్ డాలర్ల మార్కును దాటాయని ఓ నివేదిక వెల్లడించింది. ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం మద్దతుతో భారత్ నుంచి మొబైల్ ఫోన్ల ఎగుమతులు ఊపందుకున్నాయి. పిఎల్ఐ పథకం ద్వారా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత తయారీ మెరుగుపరిచేందుకు ఆపిల్, శాంసంగ్ వంటి ప్రధా న సంస్థలకు ప్రోత్సాహం లభించిందని ఆ నివేదిక తెలిపింది. తాజా గణాంకాల ప్రకారం, ఏప్రిల్-సెప్టెంబరు మధ్య మొబైల్ ఫోన్ షిప్‌మెంట్‌లు రెండింతలు పెరిగి 34.57 వేల కోట్ల రూపాయలకు పెరిగాయి. గతేడాది ఇదే కాలంలో ఇది 14వేల కోట్ల రూపాయలుగా నమోదైంది. సెప్టెంబర్ కంటే ముందు 2021, డిసెంబర్‌లో అత్యధికంగా 6,340 కోట్ల రూపాయలు విలువైన స్మార్ట్‌ఫోన్‌ల ఎగుమతులు జరిగాయి. గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ మధ్య కాలం లో మొబైల్‌ఫోన్ ఎగుమతులు 200 శాతం కంటే ఎక్కువగా పెరిగాయని ఇండియా సెల్యూలార్ అండ్ ఎల్రక్టానిక్స్ అసోసి యేషన్ (ఐసిఇఎ) ఛైర్మన్ అన్నారు. 2016-17లో మొత్తం మొబైల్ ఫోన్‌ల ఉత్పత్తిలో కేవలం ఒకశాతం మాత్రమే ఎగుమతి చేయ బడింది. 2021-22లో ఇది దాదాపు 16 శాతానికి పెరిగింది. ఐసిఇఎ అంచనాల ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 22 శాతం దాటుతుందని వెల్లడించింది.

# వాణిజ్యం

## మ్యూచువల్ ఫండ్స్ ఎంచుకున్న స్టాక్స్ ఇవే !

**ముంబై, అక్టోబరు 16:** మ్యూచువల్ ఫండ్స్ అంటే పెట్టుబడిదారుల వద్ద డబ్బును తీసుకుని ఫండ్ మేనేజర్లు పలు స్టాకుల్లో పెట్టుబడి పెడతారు. అయితే ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోని దాదాపు 35శాతం డబ్బును 10 స్టాకుల్లో పెట్టుబడి పెట్టారు. రూ.4.75 లక్షల కోట్లను ఈ స్టాకుల్లో ఇన్వెస్ట్ చేశారు. అత్యధి కంగా ఐసిఐసిఐ బ్యాంకులో పెట్టుబడి పెట్టారు. ఇందులో 6.7 శాతం అంటే దాదాపు రూ.1.4 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టారు. ఐసిఐసిఐ తర్వాత మరో ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో పెట్టుబడి పెట్టారు. ఈ స్టాక్‌లో 2.64 శాతం అంటే రూ.1.16 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. ఇన్ఫోసిస్‌లో 90,577 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. అయితే 10 షేర్లలో ఐటి స్టాక్ ఇన్ఫోసిస్ ఒక్కటే. వీటి తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, ఐటిసి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాయి. ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇన్ఫోసిస్, ఆర్ఐఎల్, భారతీ ఎయిర్ టెల్ గత 27 నెలల్లో నిలకడగా టాప్ 10 హోల్డింగ్స్‌లో ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ ఎక్కువగా ప్రైవేట్ బ్యాంకులకు వేయిటేజ్ ఇచ్చాయి. సెప్టెంబర్‌లో ప్రైవేట్ బ్యాంకులకు 18.2 శాతం అలోకేషన్ ఇచ్చాయి. వీటి తర్వాత టెక్నాలజీ 9.8శాతం, ఆటో 7.8శాతం, ఎన్‌బిఎఫ్‌సి 7.7శాతం, కన్స్యూమర్ 7.1శాతంగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ పోర్ట్‌ఫోలియోల్లో హెల్త్‌కేర్ స్టాక్‌ల అలోకేషన్ పెరిగాయి. వీటిలో పెట్టుబడి 6.6శాతానికి చేరింది. మ్యూచువల్ ఫండ్స్ చమురు, గ్యాస్ స్టాక్‌లపై బేరిష్‌గా ఉన్నాయి.




## ఫ్రెషర్స్‌ను నియమించుకుంటున్న క్యాప్‌జెమిని



**ముంబై, అక్టోబరు 16:** భారత దేశంలో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి దిగ్గజం క్యాప్‌జెమిని వివిధ విభాగా ల్లో కొత్త ఉద్యోగులను నియమించు కోవాలని చూస్తోంది. కేవలం ఐటి రంగంలో మాత్రమే కాకుండా, ఫైనాన్షియల్ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చ రింగ్, స్ట్రాటజీ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ ఇంజినీరింగ్, కన్స్యూమర్ గూడ్స్, రిటైల్ వంటి అనేక రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవడానికి కంపెనీ రిక్రూట్‌మెంట్ ప్రారంభించింది. ఇందులో టెలికం రంగానికి చెందిన ఉద్యోగాలు కూడా ఉన్నాయి. కంపెనీ హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, పుణె, నోయిడా, ముంబై, కోల్‌కతాలోని క్యాప్‌జెమినీ కార్యాలయాల్లో ఉద్యోగులను నియమించుకుం టున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం వివిధ అర్హతలను కలిగి ఉండాలని వెల్లడించింది. పైగా ఇవి శాశ్వత ఉద్యోగాలు కావడం విశేషం. ఇందు కోసం కంపెనీ యేడాది నుంచి 15 సంవత్సరాలు అనుభవం ఉన్న అభ్యర్థులను నియమించుకుం టోంది. దీనికి తోడు ఫ్రెషర్లను కూడా రిక్రూట్ చేసుకుంటోంది. కంపెనీ నియామకాల గురించి పూర్తి వివరాలను తెలుసుకోవటానికి అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ క్యాప్‌జెమిని డాట్‌కాం లో సందర్శించవచ్చు. లేదా కంపెనీకి చెందిన లింక్డ్‌ఇన్ పేజీని తనిఖీ చేయవచ్చు. వెబ్‌సైట్‌లో వివిధ ఉద్యోగ అవకాశాలు, అందుకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాల ఆధారంగా వారికి ఉద్యోగం అవసరమైన నగరం లేదా ప్రాంతాన్ని ఎంచుకుని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీ 3.4 లక్షల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను కలిగి ఉంది. క్యాప్‌జెమినీ ప్రపంచవ్యాప్తంగా 50 కంటే ఎక్కువ దేశాల్లో తన వ్యాపారాలను నిర్వహిస్తోంది. ఫోర్బ్స్ గ్లోబల్ రెండువేల జాబితాలోని 200 అతిపెద్ద పబ్లిక్ కంపెనీల్లో 85శాతం కంపెనీలు తనకు క్లయింట్స్‌గా ఉన్నట్లు క్యాప్‌జెమిని వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.